Vol. VII

Book-3

28th March, 1984.
(Wednesday)
8 Chaitra, 1906 S. E.

# THE ANDHRA PRADESH
# Legislature Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS


| | Pages |
|---|---|
| Oral Answers to Questions | .... 273 |
| Short Notice Questions and Answers | .... 249 |
| Announcement<br>Re : Formation of Marxist (Communist) Party | .... 262 |
| Business of the House | .... 262 |
| Matters Under Rule 329-<br>Re : Collection of Land Revenue in Drought Affected Areas in Srikakulam District<br>Re : Statewide Strike By Physical Education Teachers | .... 268 |
| Calling Attention Matters -<br>Re : Demand to takeover of the Arts & Science College at Kamareddy by the Government<br>Re : Misappropriation of lakhs of rupees in Chennasamudram Society of Venkatagiri Taluk, Nellore District. | .... 278 |
| Papers Laid On The Table | .... 282 |
| Annual Financial Statement (Budget) for 1984-85<br>Demands for Grants.<br>Administration of Religious Endowments<br>Commercial Taxes Administration<br>Political and Other Pensions | .... 282 |


(Contd. on 3rd Cover)

Printed by The Director of Printing, Government of Andhra Pradesh, Hyderabad at Sri Venkateswara Press, Nellore on behalf of M/s. The Nellore Printer's Association, Nellore.

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker | : | Sri T. Satyanarayana |
| Deputy Speaker | : | Sri A. Bheem Reddy. |
| Penel of Chairman | : | 1. Sri D. Narayana Swamy.<br>2. Sri E. Vasudeva Rao.<br>3. Sri M. M. J. Thomas Chowdary<br>4. Kumari K. Prasuna<br>5. Sri Mandali Venkata Krishna Rao<br>6. Sri P. Ramachandra Reddy |
| Secretary | : | Sri E. Sadasiva Reddy |
| Deputy Speaker | : | Sri M. Viswanadham<br>Sri C. Venkatesan |
| Assistant Secretary | : | 1. Sri N. Pattabhi Rama Rao<br>2. Sri P. Satyanarayana Sastry<br>3. Sri P.V.K.L.N.V. Raghava Sarma<br>4. Sri K. V. N. Appa Rao<br>5. Sri V. V. Subrahmanyam<br>6. Sri V. V. Bhaskara Rao |
| Chief Reporter | : | Smt. M. V. S. Jayalakshmi |

CONTENTS (Contd.)

Pages

Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions
District Administration
Land Revenue Department
Stamps and Registration
Relief on Account of Natural Calamities
Relief and Rehabilitation.
Excise Administration.

Annual Financial Statement (Budget) For 1984-85 Demands For Grants. .... 295

Public Works
Minor Port Development
Road Development
Transport Development

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

Twenty Seventh Day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday the 28th March, 1984

The House met at Half-past Eight of the Clock

(Mr. SPEAKER IN THE CHAIR)

## ORAL ANSWERS TO QUESTIONS.

### Misappropriation and Black Marketing in Co-operative Society, Thandur.

261—

*2602-(C)-Q.— Sarvasri A. Narendra (Hymath nagar), M. Venkaiah Naidu (Udyagiri), Indrasena Reddy (Malakpet), and S. Jaipal Reddy (Kaluva Kurthy) :— Will the Minister for Agriculture and Co-operation be pleased to State .

(a) whether it is a fact that large scale misappropriation, blank marketing and fraud due to shortage in stocks was detected in the Co-operative Society, Thandur;

(b) whether the Government received any complaint in this regard:

(c) Whether it is also a fact that section 51 enquiry wos ordered in the affairs of this society; and

(d) if so, the findings of the enquiry?

వ్యవసాయ సహకారమంత్రి (శ్రీ కె. జానారెడ్డి ):— ఎ) వికారాబాదు డివిజనలు సహకార అధికారి తాండూరులోని సహకార మార్కెటింగు సంఘాన్ని 4-8 83న సందర్శించారు. అక్కడ లెవీ సిమెంటు కొరకగా వున్నట్లు ఆయన కనుగొన్నారు. ఆ సంఘంలోని అన్ని వస్తువుల నిల్వలను తనిఖీ చేయవలసిందిగా ఆయన తాలూకా సహకార అధికారిని కోరారు. ఒక రూ 86 వేల 292 రూపాయల 20పైసలు విలువచేసే నిత్యావసర వస్తువులు తక్కువగా వున్నట్లు ఆ తనిఖీలో వెల్లడైంది.

---

*asterick before the name indicates confirmation by the Membrer

(బి) అవునండి. ఈ విషయంలో తాండూరు తెలుగుదేశంపార్టీ కార్యదర్శి శ్రీ హనుమప్ప 5-8-83న తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యదర్శి శ్రీ పి. ఉపేంద్ర 03-8-83న విజ్ఞప్తి చేశారు.

(సి) ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద విచారించారు. డివిజనల్ సహకార అధికారి విచారణకు ఉత్తర్వు చేశారు.

(డి) చట్టంలోని 51వ విభాగం క్రింద తాలూకా సహకార అధికారి విచారణ జరిపి, తాండూరులోని సహకార మార్కెటింగు సంఘానికి చెందిన ప్రస్తుత మేనేజింగు అవకతవకలను చేసింవని, దానివలన సంఘానికి పెద్దమొత్తంలో నష్టం కలిగించని తెలియజేశారు.

శ్రీ కె. జానారెడ్డి :— ఇపుడు తాండూరు జిల్లా సహకార సంఘం మీద విచారణ వుంది. అది పూర్తికాగానే తెలియజేస్తాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— విచారణ మంత్రిగారు ఏ టెము లోపల పూర్తిచేస్తారు? 51వ ఎంక్వయిరీలు 4,5 ఏళ్ళు అయినా పూర్తికావడంలేదు. ఈ సహకార సంఘం అధ్యక్షులు ఎవరు? కార్యనిర్వాహక వర్గములో ఉన్నవారు ఎవరో మంత్రిగారు తెలియజేస్తారా? ఇపుడు ఆరోపణలు చేయబడినవారిలో సహకారసంఘం మేనేజింగు కమిటీ అధ్యక్షులు ఉన్నారా? లేక యింకా యిందులో అధికారులుకూడా ఉన్నారా? మీ అధికారి సందర్శించి ప్రాథమిక రిపోర్టు ఏమని యిచ్చారు?తాండూరు మునిసిపల్ కౌన్సిలర్స్ నుంచి ఏమయినా విజ్ఞాపన పత్రాలు మంత్రిగారికి అందలేదా?

శ్రీ కె. జానారెడ్డి :— సుమారు 3,4 ఆరోపణ పత్రాలు అందాయి. వారి పేర్లు కొన్ని మాత్రమే గుర్తున్నాయి. ముగ్గురు, నలుగురు, కౌన్సిలర్స్ నుంచి మా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉపేంద్రగారి ద్వారానాకు ఉత్తరాలు వచ్చాయి. దానిపయిన ఎంక్వయిరీ ఆర్డర్సు వేశాము. గౌరవసభ్యులు యీ 51 ఎంక్వయిరీలు ఆలస్యం అవుతున్నాయన్నారు. ఈ నూతన ప్రభుత్వం వచ్చిన తరువాత యీ కేసులు ఆలస్యం చేయకుండా తొందరగా జరగడానికి చర్యలు తీసుకుంటున్నాము. 30-8-1983న మాకు చేరినప్పటినుంచే సుమారు 7 మాసాల్లో యీ ఎంక్వయిరీ పూర్తిచేసి తాత్కాలిక నివేదిక తెప్పించడం జరిగింది. పూర్తి నివేదిక ఒక నెలరోజుల్లో వస్తుంది. అది అందినవెంటనే యాక్షన్ తీసుకుంటాము. తరువాత యీ తాండూరు సహకార్ధ సంఘంలో డైరక్టర్ల పేర్లు కె. క్రిష్ణయ్య, ప్రెసిడెంటు. గోవర్ధనరెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, మల్లారెడ్డి, దాలిరెడ్డి, లింగారెడ్డి, వయోద్దీన్, సాయిరామ్, రామ్‌రెడ్డి, సర్వేశ్వరశర్మ,ఈ అవకతవకల విషయంలో సంబంధం ఉన్న బిచ్చప్ప గోడౌన్ కీపర్, బాలకృష్ణయ్య గోడౌన్ కీపర్, విశ్వనాథం, ఇన్‌చార్జి, ఆయిల్ మిల్స్ అండ్ గ్రౌండునెట్ ఇన్‌చార్జి వీరు ముగ్గుర్ని సస్పెన్షన్‌లో పెట్టి పోలీసులకు

ప్రాసిక్యూషను కొరకు వ్రాయడం జరిగింది. ఇంచుమించు ఒక నెల రోజులలో పూర్తినివేదిక వస్తుంది. మేనేజింగు కమిటీని సూపర్‌సీడ్ చేయడానికి నోటీసు యిచ్చాము. కాని వారు కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్న కారణంగా మేనేజింగు కమిటీ కంటిన్యూ అవుతోంది. ఈ లోపల చాలావరకు తక్కువ సరుకు ఉన్నది రిప్లేస్ చేసి పూడ్చిన సంగతి ఉంది. పూర్తి నివేదిక వచ్చిన తరువాత రెండుమూడు నెలల్లో అన్ని పూర్తి చేస్తాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఈ సహకార సంఘాలలో ఉన్న డైరక్టర్లు చైర్‌మెన్‌లకు కొందరు వ్యక్తులతో సంబంధం ఉన్నదని కొందరు డైరక్టర్లు, సర్వే శ్వరశర్మ గారు మాకు ప్రభుత్వానికి కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. మరల కొరతలు ఏదో రిప్లేస్ చేస్తున్నారని మంత్రిగారు అంటున్నారు. ఎంక్వయిరీ వేసిన తరువాత యీ షార్టేజస్‌ను భర్తీచేయడానికి ఎట్లాగు వీలు ఉంటుంది?

శ్రీ కె. జానారెడ్డి :— చాలావరకు ప్రభుత్వం సొమ్ము దక్కించడానికే చూస్తున్నామని తెలియజేయడానికి ఆ విషయం చెప్పాము. మొదట ఆఫీసరు ఇన్ స్పెక్షన్‌కు పోయినాడు వారు సుమారు 1 లక్ష 82వేలు రూపాయలు షార్టేజి అని కను గొని వెంటనే వచ్చి ఎంక్వైరీకి వేసి 3,4 రోజులు తరువాత వెళ్ళినపుడు మరలకొన్ని బస్తాలను అక్కడ డిపాజిటుచేసి ఉంచారు. దానికొరకు వారికి వీరికి తేడావచ్చింది, దీనిమీద క్రిమినల్ ప్రాసిక్యూషన్ జరుగుతుంది. రికవరీలు యీ మధ్యలో జరిగా యని చెబుతున్నాను. ఇంకా ఎవరెవరు డైరక్టర్లు యిందులో బాధ్యులుగా ఉన్నారు, ప్రెసిడెంటు బాధ్యులుగా వున్నారు. అనేది తెలుసుకొని వారివద్దనుంచి డబ్బువసూలు చేయడం జరుగుతుంది.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :— ఎంక్వయిరీ చేసిన తరువాత 7 నెలలకు ప్రయిమరీ రిపోర్టు వచ్చింది. ఫయినల్ రిపోర్టు నెలరోజులలో తెప్పిస్తామని మంత్రిగారు అంటున్నారు. ఈ మేనేజింగు కమిటీని సూపర్‌సీడ్ చేద్దామంటేకోర్టు స్టే యిచ్చిందంటున్నారు. ఇట్లా కోర్టు స్టేలు అడ్డం పెట్టుకొని డబ్బు దుర్వినియోగం చేస్తూ ఉంటే ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నది? ఇపుడు ఆ కమిటీ ప్రెసి డెంటుకు, సెక్రటరీకి చెక్ డ్రాయింగు పవర్ తీసివేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? ప్రభుత్వం ముగ్గురిని సస్పెండు చేసామన్నారు. సస్పెండుఎప్పుడు చేసారు? వారిమీద క్రిమినల్ ప్రోసీజరు క్రింద కేసుపెడతారా?

శ్రీ కె. జానారెడ్డి :— కోర్టులో స్టే వుంటే ఏమి చేయగలమో యిక్కడ అందరికీ తెలుసు. ఆ కోర్టు స్టే ఎవికెట్ చేయించడం కోసం వెంటనే చర్యలు తీసు కోమని మన ఎడ్వకేటుకు వ్రాసాము. ఇపుడు దుర్వినియోగం జరగకుండా చూడ డానికి ఫ్రీక్వెంటుగా ఇన్‌స్పెక్షను చేస్తూ నిఘావుంచి గట్టి ఏర్పాట్లు చేసినా[illegible]

ఇక పోలీసులకు ప్రాసిక్యూషన్ చేయడానికి వ్రాసారా అని గౌరవ సభ్యులడిగారు ప్రాసిక్యూషన్‌కొరకు కలక్టరుకు వ్రాయడం జరిగింది. ఆ పనివారు నెరవేరుస్తారు. ఉద్యోగులను ఏనాడు సస్పెండు చేసారు అనేదానికి నా వద్ద ఇన్‌ఫర్మేషన్ లేదు. గౌరవసభ్యులు కావాలంటే తరువాత వారికి తెలియజేస్తాను.

## Changing of Rajam Hospital into P.H C.

264—

*2610 (J)-Q— Sri K. Kala Venkata Rae (Vururur):— Will the Minister for Health and Medical be pleasced to state :

(a) the member of buildings belongiug to Rajam Hospital which have been collapsed 10 days ago;

(b) the immediate arrangements made at present;

(c) the reasons for the delay in harding over them to the management by the Govt; and

(d) if so, by what time this hospital will be changed into P.H.C.?

పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు) :— (ఎ)ఎనిమిది భవనాలలో రెండు భవనాలు పడిపోయాయి. మిగిలిన ఆరు భవనాలకు మరమ్మత్తులు చేయవలసివుంది.

(బి) సాధారణ నిధుల కొరత మూలంగా పడిపోయిన భవనాలకు మరమ్మత్తులు చేసేందుకుగాను తక్షణ చర్య తీసుకోవడానికి వీలుకాలేదు. అయితే, ఆ ఆరు భవనాల భద్రతకు సంబంధించి తక్షణం చేయాల్సిన మరమ్మత్తులకోసం పంచాయితీ సమితి 20 వేల రూపాయలు మంజూరు చేసింది.

(సి) రాజాం పంచాయితీ సమితి **19-8-1983** తేదీ నెం **41/83-84** తీర్మానంలో రాజాంలోని ఆసుపత్రిని ప్రభుత్వానికి తక్షణం అప్పగించాలని తీర్మానించడం జరిగింది. ఆ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి.

(డి) రాజాం ఆసుపత్రిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మార్చే విషయం ప్రస్తుతం ఉత్పన్నంకాదు. దానిని ప్రభుత్వ డిస్పెన్సరీగా కొంత కాలంపాటు కొనసాగుతుంది.

శ్రీ కె. అప్పారెడ్డి (వేమెళ్ళ) :— ఈ ప్రాథమిక హెల్త్ సెంటర్స్ ఎవరి పరిధిలో ఉన్నాయి. ఆ బిల్డింగులు రిపైర్ లేకుండా శిథిలావస్థలో ఉన్నాయి. వాటిని బాగు చేయించే బాధ్యత ఎవరు తీసుకుంటారు?

శ్రీ కరణం రామచంద్రరావు :— ప్రస్తుతం అది లోకల్ ఫండు డిస్పెన్సరీ. 15 బెడ్ హాస్పిటల్ పంచాయతీ సమితి ఆధీనంలో వుంది. నిధులకొరత మూలంగా పంచాయతీ సమితివారు బాగుచేయించలేరు.

శ్రీ కె. లక్ష్మారెడ్డి :— నేను అడిగినది జనరల్‌గా రాష్ట్రంలో ఉన్న ప్రయివేటు హెల్త్ సెంటర్స్ గురించి అడిగాను కాని యీ రాజాం ఆసుపత్రి ఒక్క విషయంలోనే అడగలేదు.

జవాబు లేదు.

## Misapropriation of Funds in Primary Agricultural Co-cperative Society, Pedda Abbipuram, Nellore Dist.

262—

*2567-Q— Sarvasri M. Omkar (Narsampet), N. Raghava Reddy (Nakrıral), and Smt. M. Swarajyam (Tungathurty) : — Will the Minister for Agriculture and Co-operation he pleased to state

(a) whether it is a fact that about Rs. 2,00,000 (Two lakhs rupees) were misappropriated in the Primary Agricultural Co-oprative Society, Pedda Abbipuram in Atmakoor tq. Nellore Dist; and

(b) if so, the action taken thereon?

వ్యవసాయ సహకార శాఖామంత్రి :— (ఎ) అప్పునుండి 1లక్ష, 47వేలా 373 రూపాయల 43 పైసల మొత్తం దుర్వినియోగం అయిందని, రూ. 2.52 లక్షలమేరకు ఆర్థిక పరమైన అవకతవకలు జరిగాయని ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద జరిపిన విచారణలో తెలిపింది. నెల్లూరులోని జిల్లా సహకార కేంద్రబ్యాంకులో పనిచేసే బ్యాంకు ఇన్‌స్పెక్టరు శ్రీ డి. వెంకటేశ్వర్లు, బ్యాంకు మేనేజరు శ్రీ ఎస్. వీరభద్రయ్య ఆడబ్బు దుర్వినియోగానికి ఆ సంఘం మాజీ అధ్యక్షుణ్ణి ప్రేరేపించి, ఆయనతో చేతులు కలిపారు.

(బి) 1. ఆ విషయాన్ని దర్యాప్తు జరపడం కోసం అందుకు సంబంధించిన రికార్డులను క్రయింబ్రాంచి సి.ఐ.డి.కి అప్పగించడం జరిగింది. ఆ కేసు యింకా దర్యాప్తులో ఉంది. 11 సివిల్ చర్యకు సంబంధించి రూ. 3 లక్షలు 99వేలా 373 రూపాయల 43 పైసల మొత్తం రాబట్టడం కోసం ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 60వ విభాగం క్రింద సర్‌చార్జి నోటీసులు జారీ చేయడం జరిగింది. నెల్లూరులోని సహకార కేంద్రబ్యాంకు ఉద్యోగులపై క్రమశిక్షణా చర్య కూడా ప్రారంభించడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఈ దుర్వినియోగం ఎప్పుడు జరిగింది, మంత్రిగారు తీసుకునే చర్యలను గురించి చెప్పారు. అవి పూర్తిగా అమలుకావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, ఎన్నోసార్లు ఈ విషయం చర్చకువచ్చింది సర్‌చార్జినోటీసు 15-4-82న ఇష్యూ చేయబడింది. దుర్వినియోగం ఎప్పుడు జరి

గిందనేది కాదు. 29.10-81న. ఎంక్వయిరీకి ఆర్డర్ వేయడం జరిగింది. ఇంతకు ముందు దుర్వినియోగం జరిగింది. ఎంక్వయిరీ 3-2-82న పూర్తిఅయింది. పోలీసు కంప్లయింటు 31-8-82న ఇవ్వడం జరిగింది. దానిలో రు. 3 లక్షల 99 వేలు, ఒక లక్ష, 47 వేలకుపైన మిస్ అప్రాప్రియేషన్, రు. 2 లక్షల 52 వేలకు పైగా ఇర్రెగ్యులారిటీస్ ఉన్నట్లుగా తెలిసింది. 15-4-82న సర్‌చార్జి నోటీసు ఇవ్వడము జరిగింది. రికవరీ మాత్రం ఇప్పటివరకూ ఏమీకాలేదు. సి. బి. సి. ఐ. డి. దర్యాప్తు జరుగుతోంది. డిపార్టుమెంటల్ ఎంక్వయిరీలో అందరికీ కలిపి కేవలం రు. 21 వేలు మాత్రమే ఆస్తి వున్నట్లు తేలింది. సి.బి.సి.ఐద్వారా వారికి ఇంకా ఏ ఆస్తులు వున్నాయో కనుక్కోడానిని ఏర్పాట్లు చేస్తున్నాము.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా. ఎప్పుడు దుర్వినియోగం జరిగింది? అదేదీ చెప్పలేదు. ఎన్నోసార్లు ఈ విషయం చర్చకు వచ్చిందని మంత్రిగారు అన్నారు. ఇన్నిసార్లు చర్చ జరిగినా, ఫలితం మాత్రంలేదు. ఎంతో కుంభకోణం ఉంది. సత్వరంగా చర్య తీసుకోవడానికి ఏ ఏర్పాటు చేస్తారు?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, 81 సంవత్సరానికి ముందు రోజులలో ఈ దుర్వినియోగం జరిగింది. 29-10-81 ఎంక్వయిరీ ఆర్డర్ వేయడమైంది. ఎన్నోసార్లు చర్యకు వచ్చిందనేది ఎందుకు అన్నానంటే ఇది క్రొత్త విషయం కాదని చెప్పడానికి మాత్రమే కానీ మరో ఉద్దేశంతో కాదు. ఎంక్వయిరీ పూర్తికావడం, సర్‌చార్జి నోటీసులు ఇవ్వడం, రికవరీకి ప్రయత్నాలు చేయడం, ఆస్తి ఏమీ లేదని తేలడం జరిగింది. అందుకే సి.బి.సి.ఐ.డిద్వారా వారికి సంబంధించిన ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలుసుకోవడం జరుగుతుంది. గత నెలలో ఈ ప్రశ్న వేసిన సందర్భంలో ఇద్దరు ఉద్యోగులను అయిదు నెలల సస్పెన్షను తరువాత రీఇన్ స్టేటు చేశారనే విషయం ప్రస్తావనకు వచ్చింది. ఆ తరువాత ఉన్న హక్కులను ఉపయోగించి తిరిగి క్రమశిక్షణా చర్య తీసుకుంటామని ఇచ్చిన హామీ మేరకు,వారిద్దరిని 1-3-84న వెంటనే తిరిగి సస్పెన్షన్‌లో ఉంచడానికి ఆర్డర్ వేయడం జరిగింది. ఇప్పుడు ఆ ఇద్దరు ఉద్యోగులయిన వెంకటేశ్వర్లు, వీరభద్రయ్యలు తిరిగి హైకోర్టు నుండి స్టే తెచ్చుకునే ప్రయత్నంలో ఉన్నట్లుగా సమాచారం వచ్చింది.

శ్రీ ఎం. రామకృష్ణారావు (ఖమ్మం) :— అధ్యక్షా, ఈ కేసు చాలాసార్లు వచ్చిందన్నారు. ఇన్ని లక్షల రూపాయలు ఎప్పుడో 81లో దుర్వినియోగం జరిగితే ఇంతవరకు ఏమీ జరగలేదు వారి ఆస్తులెక్కడున్నాయో తెలుసుకోవడానికి సి.బి. సి.ఐ.డి ఎంక్వయిరీ జరిపిస్తామని అన్నారు. మూడు సంవత్సరాల క్రితం దుర్వినియోగం జరిగితే ఇంకా ఆస్తి వివరాలు తెలుసుకోవడం జరుగుతుందనే సమాధానం చెప్పడం ఏమిటి? ఎన్ని రోజులలో చర్య తీసుకుంటారు?

శ్రీ కె. జానారెడ్డి :— సాధ్యమైనంత త్వరలో పూర్తిచేస్తాము. ఈప్రశ్న వచ్చినపుడు ప్రత్యేకంగా శ్రద్ధవహించి నా పరంగా, ప్రభుత్వ పరంగా తీవ్రచర్యలు తీసుకోవడం జరిగింది. ఇప్పుడు తీసుకున్న చర్య గురించి సభ్యులు హర్షించడమే కాక ప్రోత్సహించాలి. రీఇన్‌స్టేటు చేసిన ఎంప్లాయిస్‌ను తిరిగి సస్పెండు చేయడం సి.బి.సి.ఐ.డి.ద్వారా వారి ఆస్తుల వివరాలను రాబట్టడం మొదలైన చర్యలు తీసు కున్నందుకు సభ్యులు ప్రోత్సహిస్తే, ఇంకా ముందుకు నడవడానికి వీలుంటుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, ప్రోత్సాహం కావాలంటున్నారు బాగుంది. ఇంతకుముందు కౌన్సిల్లో చర్చకు వచ్చినప్పుడు కూడా ఆస్తులు రాబట్ట డానికి చర్యలు తీసుకుంటున్నట్లు, జవాబు చెప్పారు. ఏ ఆఫీసరునైతే అక్కడ వేసారో ఆయన అక్కడున్నవారితో చేతులు కలిపినట్లు, వారు ఇన్‌ఫ్లుయెన్స్ ఉన్న వారు కనుక వారినుండి డబ్బు రాబట్టలేకపోవడం జరిగింది. కనుక పై అధికారిని వేయాలనే విజ్ఞాపనలు ఏమైనా ప్రభుత్వానికి వచ్చాయా?ఏమిచర్య తీసుకుంటున్నారు? ఎక్స్ ప్రెసిడెంటు, వీరభద్రంగారు ఇంతకుముందు కూడా ఇటువంటి అవకతవకలు చేసిన విషయం ఏమైనా ప్రభుత్వదృష్టికి వచ్చిందా? వస్తే తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, వేరేఆఫీసరు రావడంవల్లరికవరీ కాగలదనే విషయం నా దృష్టికి రాలేదు. అదే వాస్తవమైతే, వెంటనే ఆఫీసరును మారుస్తాము. ఇంతకుముందు ఏమి చేశారనేది నా దృష్టికి రాలేదు. ఇప్పుడు తీసుకున్న చర్యను తెలియచేస్తున్నాను.

శ్రీ కె. రాజిరెడ్డి (హుజూరాబాదు) :— అధ్యక్షా, సహకార సంఘాలు 80 శాతం వరకు స్వాహా చేసేవిగానే ఉంటున్నాయి. ఇకనేకాదు. ఇంతకుముందు మిస్‌అప్రాప్రియేషన్ జరిగిన కేసులలో శిక్షలు పడినాయా? ఎన్ని ఎంక్వయిరీచేశారు? ఎంతమందిని పదవిలో నుండి తొలగించగలిగారు? వాటా ధనం బ్యాంకులలో ఉంటుంది. వాటా ధనాన్ని కమిటీ మెంబర్లు కాజేసే అవకాశం వుంది. అట్లా చేయ కుండా చట్టరీత్యా ఏమైనా చర్య తీసుకుంటారా? బ్యాంకులకు ఏమైనా ఆదేశాలు ఇస్తారా? చట్టంలో మార్పు తెస్తారా?

మిస్టర్ స్పీకర్ :— వారు అడిగిన దానికి సమాధానం లేదా?

శ్రీ కె. జానారెడ్డి :— అన్నీ కలిపి ఒకేసారి సమాధానం చెబుతాను.

శ్రీ ఎమ్. కిషన్‌రావు (సికింద్రాబాదు) :— అసలు ఈ సహకారసంఘాలలో ఇంత మొత్తము దుర్వినియోగం అవుతోంది అనే వాస్తవాన్ని మంత్రిగారు అంగీక రించారు. లీగల్‌గా రూల్స్ ప్రకారం కొన్ని డిఫికల్టీస్ ఉన్నాయని వారియొక్క జవాబుతో నాకు అర్థం అయింది. దీనిని లిబరలైజ్ చేసి డబ్బును తొందరగా రాబట్టడానికి, తొందరగా శిక్షవేయడానికి రూల్సును సడలించడానికి ఈ ప్రభుత్వం

ఏమయినా కృషిచేస్తుందా? దానికి కావలసిన లెజిస్లేషను మారుస్తుందా? అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, చట్టంలో మార్పులు తీసుకురావడుతున్నాయి బహుశః ఈ సెషను లోపల చేయవచ్చు. 3వ తేదీన జరిగబోయే క్యాబినెట్ మీటింగులో అప్రూవల్ అయితే మార్పులు వస్తాయని తెలియచేస్తున్నాను.

## Establishment of Cancer Unit in Guntur General Hospital

263—

*1784-Q— Sri M. Peda Rathayya (Parathipadu) :— Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether there is any proposal with the Government for the establishment of Cancer unit in Guntur General Hospital;

(b) if so, when it will be implemented; and

(c) the estimated expenditure therefor ?

ఆరోగ్య, వైద్య శాఖామంత్రి (శ్రీ ఎస్. రామమునిరెడ్డి) :— (ఎ) (బి) అవునండి. గుంటూరు ఆసుపత్రిలో భవన నిర్మాణానికి సంబంధించిన ప్లాను ఎస్టిమేట్లు ఇదివరకే తయారుచేయడం జరిగింది. ఆ భవన నిర్మాణం 1984-85లో చేపట్టాలని సంకల్పించడం జరిగింది. భవన నిర్మాణం పూర్తిఅయిన తర్వాత ఆ యూనిట్ కు అవసరమైన యంత్రాలను పరికరాలను కొనుగోలు చేసేందుకు కావలసిన మొత్తాన్ని కేంద్రసహాయం క్రింద మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది.

| | | |
|---|---|---|
| (సి) | అనావృత్త వ్యయం | — రూ. 21.00 లక్షలు |
| | ఆవృత్త వ్యయం | — రూ. 3.00 లక్షలు (సంవత్సరానికి) |
| | కోబాల్టు స్టోర్సుకు | — రూ. 4.00 లక్షలు |

(ప్రతి నాలుగు సంవత్సరాలకు నవీకరించాలి.)

శ్రీ ఎమ్. పెద రత్తయ్య :— గుంటూరు జనరల్ హాస్పిటల్లో గత 10 సంవత్సరాలుగా పోస్టు గ్రాడ్యుయేట్ టీచింగు కోర్సు అమలులో వున్నవి. రొటీన్ కాన్సర్ కు రొటీన్‌గా ఇచ్చే ట్రీట్‌మెంటుకు ఇంతవరకూ ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేయలేదు. దీనికి మన ప్రభుత్వంవారు అన్ని రకాల క్యాన్సర్‌లకు ప్రొవిజన్స్ కలుగజేస్తామని తగిన హామీఇస్తారా? ఆ తరువాత మనకు ఉన్న ప్రతికాలేజీలో సూపర్ స్పెషలైజేషను స్థాపించడం జరిగింది. కానీ ఒక్కదానిలో కూడా [illegible]

డేట్ గా అమలు చేయడానికి, డెవలప్ చేయడం జరగలేదు. ప్రతి కాలేజీకు ఒక సూపర్ స్పెషలైజేషను అప్-టు-డేట్‌గా డెవలప్ చేయాలనే వుద్దేశం ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ఈ క్యాన్సర్ యూనిట్ ఈ సంవత్సరంలోనే 1984-85లో పూర్తి అయ్యేటట్లు చూస్తామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. సూపర్ స్పెషలైజేషను గురించి పరిశీలిస్తాము.

శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం (గుంటూరు-2) :— 20లక్షల రూపాయలు రికరింగు ఎక్స్‌పెండిచరు, కోబాల్టు స్టోర్సుకు 4 లక్షల రూపాయలు మొత్తం 24 లక్షల రూపాయలకు దీనిని ఎస్టిమేటు చేసామన్నారు. ఈ మధ్య మినిష్టరుగారు గుంటూరు వచ్చినపుడు తుంగూరు రంగనాయకులుగారిని ఒక దాత 15 లక్షల రూపాయలు విరాళంగా క్యాన్సర్‌యూనిట్‌కు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు సెంట్రల్ గవర్నమెంటుకుకూడా దీనికి సహాయంగురించి వ్రాసామని చెప్పారు. దాత ఇచ్చిన 15 లక్షల రూపాయలు కాకుండా స్టేట్ గవర్నమెంటు ఎంత ఇవ్వడానికి సిద్ధవడు తోంది? సెంట్రల్ గవర్నమెంటునుంచి మనీ వచ్చేలోపల భవన నిర్మాణానికి తక్కిన ఏర్పాట్లుకు ఎప్పుడు ప్రారంభం చేస్తారు?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— దాత ఇచ్చినది 7లక్షల రూపాయలు. గుంటూరు క్యాన్సర్ సొసైటీవారు 2 లక్షల రూపాయలు డొనేషను ఇచ్చారు. ఈ 9 లక్షల రూపాయలు భవన నిర్మాణానికి ఇవ్వడం జరిగింది. ఆ భవన నిర్మాణానికి శంకు స్థాపన చేయడం జరిగింది. బాబా ఆటమిక్ రీసెర్చి క్యాన్సర్ అసోసియేట్స్‌వారి స్పెసిఫికేషన్సు ప్రకారం ఆ భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ఆ భవనం పూర్తి అయిన తరువాత వాళ్ళు సర్టిఫికేట్ ఇచ్చినతరువాత సెంట్రల్‌గవర్నమెంటుకు మిషనరీ కొరకు డబ్బు అడగడం జరుగుతుంది. వారు ఇచ్చేది కూడా ఇస్తారు.

శ్రీ నిశ్శంకరరావు వెంటరత్నం :— నేను అడిగిన ప్రశ్న, 7లక్షలరూపాయలు ఒకాయన ఇచ్చారు. 2 లక్షల రూపాయలు క్యాన్సర్ సొసైటీనుంచి వచ్చింది మొత్తం 9 లక్షల రూపాయలు. సెంట్రల్ గవర్నమెంటుకు ఎంత సహాయంకావాలని వ్రాసారు? మన ప్రభుత్వం ఇచ్చే వాటా ఎంత? క్యాన్సర్ యూనిట్‌కు ఎంత సహాయం చేస్తున్నాము? మొన్న శంకుస్థాపన చేసారు. ఎప్పుడు పనిచేస్తారు? శంకు స్థాపన చేయగానే బిల్డింగు పూర్తయినట్లుకాదు. ఎప్పటిలోగా పూర్తిచేద్దాం అను కున్నారు?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ఇంతకుముందే చెప్పడం జరిగింది. బిల్డింగు మార్చిలోపల పూర్తిఅవుతుంది. కోబాల్టు మిషనరీ కొరకు 15 లక్షలరూపాయలు ఖర్చుఅవుతుంది. అవి మాత్రం సెంట్రల్ అసిస్టెన్సుతో వస్తుంది. ఈ కోభుల్టు

స్టోర్సుకు మిగతా చిన్నచిన్న వాటికి ఎక్స్పెండిచరు అంతాకూడా రాష్ట్రప్రభుత్వం నుంచి ఖర్చుపెట్టడం జరుగుతుంది.

శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం :— చిన్నచిన్నవాటికి అంటే ఎంత మన షేర్ ఎంత? స్పెసిఫిక్‌గా ఉన్నప్పుడు చెప్పడానికి ఏమిటి?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— దీనిలో ప్రస్తుతానికి మన షేర్ ఏమీలేదు. కోబాల్టు స్టోర్సు, 4 లక్షల రూపాయలు మిగతా రికరింగు ఎక్స్పెన్‌డీచరు మన స్టేట్ నుంచి ఖర్చుపెట్టడం జరుగుతుంది.

శ్రీ ఎమ్. కాశీరెడ్డి (కనిగిరి) :— గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో క్యాన్సర్ ట్రీట్‌మెంటుకు రేడియం ట్రీట్‌మెంటు ఇచ్చే మెషిన్ దాదాపు 15నెలలుగా చెడిపోయిందనేది మీ దృష్టికి వచ్చిందా? ఆ మాట వాస్తవమేనా? 100కి 80 మంది మద్రాసు క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆంధ్రులు ట్రీట్‌మెంటు పొందుతున్నారు. మరి ఈ విషయంలో ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నది? ఈ మెషిన్ ఇప్పటికయినా రిపేర్ అయినదా లేదా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— అసలు మెషినేలేదు అధ్యక్షా.

శ్రీ ఎమ్. కాశీరెడ్డి :— ఇంతకుముందు వుంది. చెడిపోయింది అన్నారు. సమాచారం మీ దగ్గర లేదా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— మెషినేలేదు. ట్రీట్‌మెంటు ఎక్కడ నుండి వస్తుంది?

శ్రీ జె. జనార్ధనరెడ్డి (మహబూబాబాద్) :— క్యాన్సర్ విభాగానికి గుంటూరులో చేస్తున్నాము. అన్నారు. అయితే ఈ క్యాన్సర్ విభాగం చేసేదానికి ఏదన్నా ప్రతిపాదన తీసుకున్నారా? జిల్లాలవారీగానా, లేక రాష్ట్రంలో అక్కడ వుండేజబ్బుల పరిస్థితి పైననా? ఏ బేసిస్‌మీద ఒక్కొక్క విభాగాన్ని తీసుకుంటున్నారు?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— రాష్ట్రంమొత్తంమీద దశల వారీగా ఇటువంటి యూనిట్లు చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. రీజియ వైజ్‌గాన్ ముందు టీచింగు హాస్పిటల్స్ నెలకొల్పడం జరిగింది. ఏ ప్రాంతంలో ఈ రోగనిర్ణయం ఎక్కువ కనపడుతుందో అక్కడ ఆ ప్రాంతంలో మిగతా కేంద్రాలు నెలకొల్పడం జరుగుతుంది.

### Giving Exemptions from Urban Ceiling to certain individuals fot Selling theiı lands

265—

*2597-(H) Q.— Sarvasri K. Venkateswara Rao (Kol[illegible]) and S. Santosh Reddy (Armwoor) :— Will the Minister for Re[illegible] be pleased to state :

(a) whether it is a fact that the Govt. had issued G.O. M.S. No. 51 Revenue (U.E.II) Dept. dt. 9-3-83 in favour of one Sri Y. N. Reddy to sell his land exempting from urban ceiling; and

(b) if so, the reasons therefor ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 501 జారీచేయబడిన మాట వాస్తవమే.

(బి) సినీ పరిశ్రమలను ప్రోత్సహించడానికిగానూ, అభివృద్ధి పరచుటకుగాను ఔట్ డోర్ సినిమా షూటింగులను జరుపుటకు పట్టణ భూగరిష్టపరిమితి చట్టంను అనుసరించి ప్రజా శ్రేయస్సు దృష్ట్యా మినహాయింపు ఇవ్వడం జరిగింది. ఔట్ డోర్ సినిమా షూటింగులు జరపడంకోసం రమణీయమైన ఉద్యానవనంగా అభివృద్ధి పరిచే నిమిత్తం, మినహాయింపు ఇవ్వడం జరిగింది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— మినిష్టరుగారు ఫిలిమ్ పరిశ్రమ అభివృద్ధి నిమిత్తం ఎక్జెంషను ఇచ్చామన్నారు. ఫిలిమ్ పరిశ్రమ నెలకొల్పే ప్రదేశం ఎక్కడ? ఎన్ని ఎకరాలు భూమి వున్నది? మీరు ఇచ్చిన సర్వేనెంబరులో ఇంకా ఎవరికయినా ఎక్జెంప్షను ఇచ్చారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇది నాచారంలో ఉంది.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— ఎన్ని ఎకరాల భూమికి మినహాయింపు ఇవ్వబడినది?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఈ జి.ఓ ద్వారా 4 ఎకరాలు రెండు కుంటల మేరకు మినహాయింపు ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— నాలుగు ఎకరాల రెండు కుంటల ల్యాండ్ ఒక్క వ్యక్తికి ఏదో ఒక సాకుతో మినహాయింపు ఇచ్చే పద్ధతిని ఈ ప్రభుత్వం కూడా విధాన పూర్వకంగా ఫాలో చేస్తుందా? ఫిలిమ్ డెవలప్‌మెంటు అనేది ఒక ఇండస్ట్రియా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా: ఒక వ్యక్తి అనికాదు. ఇది ఈ ప్రభుత్వ కాలంలో జరిగిందికాదు. ఇంతకుముందు ప్రభుత్వ కాలంలో జరిగింది. అప్పుడు వున్న స్పెషల్ ఆఫీసరు, కమీషనరు, అప్పుడున్న వారందరు రెకమెండ్ చేశారు. ఒక్క జి.ఓ. మాత్రం ఈ ప్రభుత్వ కాలంలో జారీ చేయబడింది. 9-00 a.m.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— ఆ ప్రభుత్వ కాలం అంటే ఏమిటి? ప్రభుత్వం అంటే ఎవరు? కమీషనరు కాదు, సెక్రటరీ కాదు. ప్రభుత్వం అంటే మంత్రి, లేక ముఖ్యమంత్రి, లేక జి.ఓ. తీసిన ప్రభుత్వం కాబట్టి ఆ కమీషనర్ ఒప్పుకున్నారు. కనుక ఆ ప్రభుత్వం అనే పద్ధతి ఈ అసెంబ్లీలో కొనసాగదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, నేను మనవిచేసింది, ఇక్కడవ్యక్తి కాదు. ఇది ఒక ఫిల్మ్ ఇండస్ట్రీ. ఇది పబ్లిక్ ఇంట్రెస్టులో వస్తుందని మన లీగల్ ఎక్స్‌పర్ట్సు చెప్పారు గనుక ఇది.........

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ఇప్పుడు ఫిల్మ్ పరిశ్రమలకుసంబంధించిన భూమిని ఎవరన్నా కొంటే, దానిని అర్బన్ లాండ్ సీలింగులో నుండి దానికి ఎగ్జంప్షన్ ఇవ్వవచ్చని ప్రభుత్వం విధాన పూర్వకంగా నిర్ణయించిందా? అలాంటి విధాన పూర్వకమైన నిర్ణయాలు లేక మునుపు ప్రత్యేకంగా ఈ వ్యక్తికి మినహాయింపు యివ్వడానికి గల కారణాలు ఏమిటి? వారు చెప్పినది ఫిల్మ్ పరిశ్రమ డెవలప్ చేయడంకోసం కారణం చెప్పారు. అయితే ఆ కారణం వన్ ఆఫ్ ది కండిషన్స్ టు బి ఎగ్జంప్టెడ్ ఫ్రమ్ అర్బన్ లాండ్ సీలింగ్ అనే విషయం విధాన నిర్ణయంలో వుందా? ఆ విధాన నిర్ణయం ఎప్పుడు తీసుకున్నారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, జి.ఓ. నం. 136 ఇంతకు పూర్వం అమలులోవుంది. ఆ జి.ఓ. ప్రకారం ఎలా, ఏమి చేయాలనే పద్ధతి అమలులో వుంది. ఆ పద్ధతి ప్రకారం అప్పుడున్న మంత్రి, స్పెషల్ ఆఫీసరు, ఇది ఫిల్మ్ పరిశ్రమ క్రిందకు వస్తుందని చెప్పారు. ఉద్యానవనాన్ని పెంచడం కానీ, పిటీని రమణీయంగా తీర్చిదిద్దడం కానీ, పబ్లిక్ ఇంట్రెస్టులోకి వచ్చే విషయం కనుక అనుమతి ఇవ్వడం న్యాయమే అని వారంతా చెప్పారు. ప్రభుత్వం అంతటితోనే ఆధారపడకుండా అడ్వకేట్ జనరల్‌కి కూడా ఇండస్ట్రీ క్రిందకు వస్తుందా, రాదాఅని అడగడం జరిగింది. వారుకూడా అధికారులు యిచ్చిన అభిప్రాయాన్ని సమర్థిస్తూ ఇది ఇండస్ట్రీ క్రిందకు వస్తుంది. పర్మిషన్ ఇవ్వడం సమంజసం అని వారి అభిప్రాయం వ్యక్తపరచిన తరువాతనే ఈ ఎగ్జంప్షన్ ఇవ్వడం జరిగింది.

శ్రీ బి. సమ్మయ్య (పరకాల) :— అధ్యక్షా, 1983లో ఈ జి.ఓ. తీయబడింది. అయితే ఈ జి.ఓ. తీసే రోజుకు పబ్లిక్ ఇంట్రెస్టు అనేపేరుతో ఎన్ని దరఖాస్తులు ప్రభుత్వానికి చేరినవి. కేవలం ఈ దరఖాస్తునుమ మాత్రమే ప్రభుత్వం అంత ఔదార్యంగా కన్సిడర్ చేయడానికి గలకారణాలు ఏమిటి? ఇది పబ్లిక్ ఇంట్రెస్టు, మరేదో ఫిల్మం ఇండస్ట్రీ అంటున్నారు. ఫిల్మ్ పరిశ్రమ అంటే అక్కడ ఏమైనా థియేటరా, లేకపోతే లాబరేటరీనా, లేకస్టూడియోనా? ఏది కట్టడానికి ఇది నిర్ణయించబడిందో మంత్రిగారు సెలవిస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను జవాబులోనే మనవిచేశానండి. వివిమా అవుటుడోర్ షూటింగ్ కొరకు ఒక హార్టికల్చర్ గార్డెన్‌ను డెవలప్ చేస్తామన్నారు. అందుకు ఇది ఇవ్వబడింది.

శ్రీ బి. సమ్మయ్య :— నేను అడిగింది.........

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :— అడిగారు గదండీ. ఎన్నిసార్లుఅ డుగుతారు?

శ్రీ బి. సమ్మయ్య :— నేను అడిగిన ఇంకొక ప్రశ్నకు జవాబు రాలేదు. రెండు ప్రశ్నలు వేశాను. ఈ ఒక్క అప్లికేషను మాత్రం మీరు కన్సిడర్ చేయ డానికి గల కారణాలు ఏమిటి? ప్రభుత్వం దగ్గరవున్న అప్లికేషన్స్ సంఖ్య ఎంత? దీనికి కారణాలు మంత్రిగారు సెలవిస్తారా?

శ్రీ పి. మహేంద్రనాధ్ :— అధ్యక్షా, ఇది ఒక్కటే కాదు, చాలాఇవ్వడం జరిగింది. పద్మాలయ ఇండస్ట్రీకి, ఇంకా ఇతర పరిశ్రమలకు అనుమతి ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వ కాలంలో ఇవ్వడం జరిగింది. ఇంతకుముందు ప్రభుత్వ కాలంలో కూడా ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రాసేనారెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు 136జి ఓ. ప్రకారం పబ్లిక్ ఇంట్రస్టుతో ఇండస్ట్రీస్ కానీ, ఇంకా వేరే పబ్లిక్ ఇంట్రస్టుతో ఎగ్జంప్షన్ యివ్వ వచ్చు కాబట్టి, యిచ్చినామన్నారు. ఈ 136 జి.ఓ. ప్రకారం ఎగ్జంప్షన్ యివ్వ మని చెప్పి ఇంక ఎన్ని పరిశ్రమలు ధరఖాస్తులు పెట్టుకొన్నాయి? వాటిని ఎందుకు రిజక్టు చేశారు? వీటికి మాత్రం ఎందుకు చేశారు? 136 జి. ఓ. ప్రకారం హైద్రా బాదు నగరంలో ఇండ్లులేనివాళ్ళు, మేము ఈ సొసైటీ ద్వారా ఇండ్లు కట్టుకుంటాము ఎగ్జంప్షన్ యివ్వమని ప్రభుత్వానికి విన్నవించుకున్న విషయం వాస్తవమేనా? వాస్త వమే అయితే ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, 136 కో-ఆపరేటివ్ సొసైటీకి సంబంధించిన అప్లికేషన్స్ వచ్చాయి. అంటే సొసైటీలు వేరు, ఇండివిడ్యుయల్స్ వేరు. నేను సొసైటీ విషయం అడగలేదు. ఇప్పుడు ఇండస్ట్రీస్ విషయం, వ్యక్తుల విషయం మాత్రమే మాట్లాడినాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఇండస్ట్రీస్ విషయంలో ఎగ్జంప్షన్ యివ్వ మని ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి? వాటి విషయంలో ఏమి యాక్షన్ తీసుకున్నారు?

శ్రీ పి మహేంద్రనాధ్ :— మొత్తం రాష్ట్రంలో అప్లికేషన్స్ ఆఫ్ ఎక్సెస్ లాండ్ హోల్డర్స్ ఫార్ గ్రాంట్ ఆఫ్ ఎగ్జంప్షన్స్ ఆన్ ది గ్రౌండ్స్ ఆఫ్ ఇన్‌డి విడ్యుయల్స్ హార్డ్‌షిప్ 2,516.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— హైద్రాబాదు నగరంలో అడిగాము.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— హైద్రాబాద్, విశాఖపట్టణం, విజయవాడ, వరంగల్, గుంటూరు అన్నీ కలిపి 5 ఎగ్జంప్షన్స్ వున్నాయి. అలాగే Application of excess land-holders for grant of exemption for alination of excess land in favour of the Co-operation housing Societies 816.

Applications of excess land holders for grant of exemption

for retention of land for agricultural purpose 921.

Application for grant of exemption for industrial purpose.s

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఈ 912లో ఎన్ని డిస్పోజ్ చేసారండి?ఇది ముఖ్యమైన ప్రశ్న.

మిస్టర్ స్పీకర్ :— ఒక సప్లమెంటరీ ఇస్తే పది వేస్తారు. షెరి సారి. కూర్చోండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— నేను ఒకటే ప్రశ్న వేశాను నా ప్రశ్నకు జవాబు రావాలి. జవాబు యిప్పించండి.

మిస్టర్ స్పీకర్ :— చాలామంది లేస్తున్నారు. అవకాశం యివ్వాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, ఎన్ని అప్లికేషన్స్ వున్నాయి?ఎన్ని ఎగ్జంప్షన్ యిచ్చినారు? రీజన్ అడిగాను. నా ప్రశ్నకు జవాబు వచ్చిందా? మీరు చెప్పండి. ఇవ్వకపోతే రీజన్ చెప్పమనండి.

శ్రీ పి. మహేంద్రనాధ్ :— ఇప్పుడు అడిగిన ప్రశ్న వేరు. జి.ఓ. ఎం. ఎస్. నం. 501 జారీ చేసారు. రిలవెంట్‌గా సమాధానం ఇచ్చాము. కనుక వేరే ప్రశ్న అడిగినట్లయితే.........

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ఈ జి.ఓ. 136 అనేది పూర్వపుప్రభుత్వంలో వచ్చిన జి ఓ ఈ ఇండివిడ్యుయల్స్ హార్డ్ షిప్ క్రింద కానీ, దేవిక్రింద కానీఏదో అప్లికేషన్ పెట్టారు. తంటాలు పడి తెచ్చుకున్నారు. పూర్వపు ప్రభుత్వం పోయింది ఆ 136 జి. ఓ. కంటిన్యూ అవుతున్నది. చిన్నచిన్న వుద్యోగస్థులు ఇండ్లు కట్టుకుంటామని కో-ఆపరేటివ్ సొసైటీగా ఫారమ్ అయి అవర్షప్ ఇప్పించవలసిందని చెప్పి దాదాపుగా ఇన్ని నెంబర్లనిచెప్పి దరఖాస్తులు పెట్టారు. ఇప్పుడు చిన్న చిన్న వుద్యోగస్థులు ఇండ్లు కట్టుకోవడం అది పబ్లిక్ పర్‌పసా? లేకపోతే వుద్యాన వనాలు నిర్మించడం పబ్లిక్ పర్‌పసా? మరి ఎందుకు కన్సిడర్ చేయడం లేదు? అయితే ఒక్క డిఫికల్టు ఇప్పుడు మనం ఆ జి.ఓ. 136 అప్లయి చేయకపోవడం వల్ల వాళ్ళంతా హైకోర్టుకు వెళ్ళారు. ఇప్పుడు ఇండ్లు కట్టుకోవడం ముఖ్యమైన విషయం దానికి కూడా పబ్లిక్ పర్‌పస్‌క్రింద ఎగ్జంప్షన్ ఇవ్వడానికి ఏమన్నా ప్రయత్నం చేశారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఈ గైడ్‌లైన్స్ వలన చాలా దుర్వినియోగం జరిగింది. ఈ భూమి కొందరి చేతుల్లలో కేంద్రీకృతమై స్పెక్యులేషన్‌కుఅవకాశం యిచ్చింది, ధరలు పెరిగాయి. సామాన్యుడు [illegible] స్థలాలు కొనలేని పరిస్థితి వచ్చాడు. , అందుకొరకు ఈ గైడ్‌లైన్స్ మార్చవలసినవని కోరడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వేరే గైడ్‌లైన్స్ జారీ చేయడం జరిగింది.

శ్రీ ఎం నాగభూషణం (కూచినపూడి) :— నేను ఇదే విషయంపైన రూల్ 4 క్రింద ఒక నోటీసు యిచ్చాను. అది మీరు అడ్మిట్ చేయలేదు. అడ్మిట్ చేయకపోగా 5 రోజులలో సమాధానం యివ్వమని అడిగినారు. ఇలాంటి ఇబ్బందులు ఒకచోట కాదు. ప్రతి డిస్ట్రిక్‌లో వస్తున్నాయి. మేము చివరకు గత్యంతరం లేక హైకోర్టుకు పోయి రిపోర్టు తెచ్చుకున్నాము. ఆ డి.డి. పబ్లికేషన్ యివ్వవలసిందని, తరువాత నేను ప్రిన్సిపల్ సెక్రటరీ, రెవిన్యూ సెక్రటరీ గారితో కూడా మాట్లాడాను. వారుకూడా క్లియర్‌గా 15 రోజులలో దీని విషయం చర్చిస్తామని చెప్పారు. కనీసం ఈ విషయంలో ఎం.ఎల్.ఏలను ఇన్‌వాల్వ్ చేస్తూ ఏదన్నా త్వరగా ఈ కో-ఆపరేటివ్ సొసైటీలకు లాండ్ రిలీజ్ చేసే అవకాశం ఏమైనా ఏర్పాటు చేయిస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— పరిశీలిస్తాము.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, పరిశీలిస్తాను.

శ్రీ ఎ.జి. కృష్ణ (ఇబ్రహీం పట్నం) :— ఫిల్మ్ ఇండస్ట్రీకి, హార్టీకల్చర్‌కు సంబంధం ఏమిటి? నేనుకూడా ఫిల్మ్ ఇండస్ట్రీకి ల్యాండు నాబారంలో కావాలని పెడితే, ఇస్తారా?

మిస్టర్ స్పీకర్ :— పెట్టుకోండి. చూస్తారు.

శ్రీ ఎ. జి. కృష్ణ :— రంగారెడ్డిజిల్లా కలెక్టరు వద్ద అప్లికేషన్ పెండింగులో వుంది.

(జవాబు లేదు)

శ్రీ కె.పి. రెడ్డెయ్య (పుయ్యూరు) :— అధ్యక్షా, ఫిలిం ఇండస్ట్రీకి ఎగ్జంషన్ ఇచ్చారు. కన్‌స్ట్రక్షన్ ఏ స్టేజిలో వుంది? టైము లిమిట్ వుందా? టైము లిమిట్‌లో పూర్తి కాకపోతే కాన్సిల్ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, మినహాయిస్తూ, జి.ఓ. ఇవ్వగానే, ఎక్స్. ఎం.ఎల్.ఏ శ్రీ ఎ. కాసాని నారాయణ, ఎం.ఎల్.సి. రామబ్రహ్మం, టి.కె. శర్మ అనేవారు ఇది సరైనది కాదని హైకోర్టులో రిట్ వేశారు. అది అడ్మిషన్ స్టేజిలోనే నిష్పారమైంది. జస్టిస్ అమరేశ్వరిగారు అడ్మిషన్ స్టేజిలోనే కొట్టేశారు. తిరిగి డివిజన్ బెంచీకి అప్పీలు చేశారు. ఇంకా పరిష్కారం కాలేదు.

## Selling of Land at Picket Contonment to A.P.S.R.T.C. for Bus Depot

266—

*2905 Q.— Dr. N.A. Krishna (Secunderabad contonment):— Will the Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that the land at picket contonment is sold to A.P.S.R.T.C. for bus depot and foundation stone was laid by Hon. Chief Minister;

(b) whether it is also a fact about 300 (Three Hundred) hut dwellers are staying there since 30 years; and

(c) if so, whether hut-dwellers interest would be safeguarded?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— (ఎ) అవునండీ.

(బి) అవునండి.

(సి) అవునండి.

### Construction of Bus Depot Complex at Azamabad, Hyderabad Destroying 300 Houses

267—

*2581-(T)-Q.— Sri B. Sammaiah :— Will the Minister for Transport be pleased to State :

(a) Whether it is a fact that a decision has been taken by the Road Transport Corporation to construct a Bus Depot complex by destroying the 300 houses which were constructed for the Industrial labourers in 1952 at Azamabad in Hyderabad City;

(b) if so, the reasons therefor : and

(c) whether the Government will reconsider to drop the proposal of destroying the houses?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— (ఎ) లేదండీ.

(బి), (సి) ముషీరాబాదు డిపోలో ఏటేటా బస్సుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా వాటి నిర్వహణకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి వీలుగా ఆ డిపోను ఆనుకొని వుండే ఆజామాబాదు సిబ్బంది క్వార్టర్లలో ఎనిమిదింటిని మాత్రం పడగొట్టాలనే విషయాన్ని రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ ఆలోచిస్తున్నది.

శ్రీ బి. సమ్మయ్య :—అధ్యక్షా, ఇది ఆర్.టి.సి. ఉద్యోగులకు సంబంధించిన సమస్య. కేంద్ర సబ్సిడీతో 1952లో గృహనిర్మాణం జరిగింది. 1954లో రాష్ట్ర ప్రభుత్వం రు. 11 లక్షలు ఖర్చుచేసి, తీసుకోవడం జరిగింది. అయితే అక్కడున్న నివాసులను ఖాళీచేయమని నోటీసులు ఇచ్చారు. వారిప్పటికే రు. 1కోటివరకూ చెల్లించారు. అద్దె చెల్లింపుక్రింద ఆ ఇళ్ళను కేటాయించే పథకం అని ఈనాడు నోటీసులు ఇచ్చి, కూలగొట్టే ప్రయత్నం ఆర్.టి.సి. చేస్తున్నది ఈ విషయంలో ఎన్నోసార్లు విజ్ఞాపనలు కూడా చేయడం జరిగింది. ఆల్టర్‌నేటివ్ అరేంజిమెంట్స్

చేస్తామన్నారు. కానీ చేయలేదు. డిపో ఎక్స్‌పెండ్ చేయాలనే ఉద్దేశంతో, ఈ రకంగా ఇళ్ళు కూలగొట్టడం న్యాయంకాదు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— అధ్యక్షా, సబ్సిడీ స్కీముక్రింద ఉన్నమాట వాస్తవమే. 1952లో ఇవి కట్టిన తరువాత, నివాసయోగ్యంగా లేదన్నందున ఆర్.టి.పి.కి అప్పచెప్పారు. ఆ స్కీము పరిధిలోకి రాకుండా చేశారు. వీరు వర్కర్లకు ఇస్తున్నారు. ట్రాన్స్‌ఫర్ అయినా, రిటైర్ అయినా వెంటనే ఖాళీ చేయాలనే అగ్రిమెంటుతో ఇస్తున్నారు. ఎవరో వాళ్ళకు చెబుతున్నారు. వారు ఆశపడుతున్నారు. ఎనిమిది ఇండ్లలో ఒకటి ఖాళీగా ఉంది. మూడు అన్ ఆథరైజెడ్ ఆక్యుపేషన్. ముగ్గురివి వేరే క్వార్టర్లకు వెళ్ళుతున్నారు. డిపో ఎక్స్‌పాండు చేయాలనే ఉద్దేశం మాత్రమే కానీ మరొకటికాదు. 72లో కోర్టుకి వెళ్ళారు. హక్కులేదని తీర్పు వచ్చింది.

"It is just clear that the A.P.S.R.T.C. are the owners of 300 two room tenaments situated in Azamabad - that these said tenaments were only purchased for the purpose of allotment to the staff of A P.S.R.T.C. According to the terms of the allotment, the allottees are liable to vacate on the date of retirement. The Petitioners have absolutely no legal right for the sale of the quarters on hire purchase basis. They are also not the quarters constructed under the subsidised Housing Scheme. **In any case, as** stated in the letter of the Government of India, **dated 8th December** 1954, the sale of the quarters at the cost price to the Road Trans: port Departme t, took them outside the purview of the Industrial Housing Scheme. Thercfore the petitioners have absolutely no legal right which can be enforced under Article 226 of the Constitution of India."

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్) :— మానవతా దృష్టితోనైనా ఆలోచించాలి. మునిసిపల్ కార్పొరేషన్‌వారు క్వార్టర్స్ కట్టి హైయర్ పర్చేజ్‌లో అమ్ముతున్నారు. ఇక్కడ కాకపోతే ఇంకోచోట అయినా కట్టించి ఇవ్వటానికి ప్రయత్నిస్తారా?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— ఇంకొకచోట అంటే అది పరిశీలించవచ్చు. అందుకోసం ఇతర స్కీములు వున్నాయి.

Embezzlemert of Funds by Pr gramme Officar in Sramika Vidyapeetam Guntur.

268—

*3264-Q— Sarvasri Y S. Rajasekhara Reddy, **M. Narayana** Rao (Sompeta). K. Nagarjuna Reddy (Kambum), S. Santosh Reddy :— Will the Minister for Education be pleased to state :

(a) whether it has come to tke notice of the Government that Smt. N. Vidyakanna, the programme Offtcer in Sramika Vidya Peetam; Guntur has resorted to misuse of power and embzzlement of funds;

(b) Whether it has come to the notice of the Government that she has drawn the T.A. and D.A. against the rules; and

(c) if so, the action taken by the Government?

Minister for Education (Sri P. Ananda Gagapathi Raju) :—(a Yes, Sir. But there is no embezzlement of funds.

(b) Yes. Sir.

(c) The Director, Shramik Vidya Peeth, Guntur has been asked to take disciplinary action against the officer.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— దీనికి డి.ఇ.ఒ. డైరెక్టరుగా వుండటానికి వీలు లేదు. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? డి.ఇ.ఓ. కారును, సర్వెంట్సును తన ఇంటి పనులకు స్వంత పనులకు వాడుకుంటున్నారు. నేను స్వయంగా వ్రాసి మంత్రిగారికి అందజేశాను. డైరెక్టరుపై విచారణ జరపవలసిందని కోరాను. విచారణ చేయించారా?

Sri P. Ananda Gagapathi Raju :— Sir, an enquiry was conducted against the Pull Additional Director of Shramika Vidya Peetham. It was found out that theɹe were certain irregulgrities in drawing of pay, in claiming T. A. and H R.A. and certain things- but presently the matter ıs subjudice. Because while the Ministry of Education, New Delhi asked her to repay the t tal amount in Ten instalments, she went to the First Additıonal Munsiff Court, Guntur on 30-6-83 and got Stay Order.

Sri Nissankararao Venkataratnam :— Sir, Iam sorry-that is not my question. My question is directed against the Director i.e., the D.E.O. The Hon'ble Minister has misconceived the very question and giving the answer which is not wanted. My question is directed against the D.E.O. that is the Dırector of Shramıka Vidya Peetham, who is not entitled to continue as a Director as per the Constitution. Not only that, he has been illegally usirg the vehicle, as well as the servants of that Snarmika Vidyapeetam, on which there are several representations sent By so many people indcluding me. Whether any enquıry was conducted against the D.E.O., i.e the Direct r.

Sri P. Ananda Gajapathi Raju :— Sir, if he puts a separate question in this regard about the D.E,O., then I will answer him. He asked about the Director of Sharmika Vidyapeetham and so let him a separate question.

Sri Nissankara Rao Venkataratnam :— Sir, these are allied questions. It cannot be escaped like that. These are about the activities of Sharmika Vidhyapeetham and its Director. She was not the Director· She was put incharge Director for some time. the question is directed against the Director. The specific question is - so many allegations were made against the Ditector - - The D. E. O.

Mr. Speaker :- It is silent in the Director........

Sri P. Anada Gajapathi Raju :— Sir, you please refer to Question - (a). This is about the Programme Officer. So I got prepared on the basis of the Programme Officer and now that he is asking about the D.E.O., I have no information and I will answer, when it is put separately.

Sri Nissankararao Venkataratnam ;— Sir, I have put a separate question regarding the same. But this was admitted prior to the previous questions. The mam behind .the question is the D.E.O., incharge Director. How is that the supplementaries are not being answered?

Sri P. Ananda Gajapathi Raju :— Sir, he is talking about the D.E.O. and now it is completely a different question and matter. If he puts another question I will answer it.

Sri S. Jaipal Reddy :— Sir, I would like to know from the Minister as to whether it was the Programme Officer or the Director - who went to the court. Secondly, answering to question "a" the Minister said - "Yes". If so. what exactly are the allegations regarding the misuse of power and embezzlement of funds? What are the specific issues?

Sri P. Ananda Gagapathi Raju :— Sir. the allegation has been made against the Programme Officer in this particular question and not against the D.E.O., That will clarify about this. Regarding the Programme Officer, there are couple of charges which have been mentioned that she drew her salary for which she was not entitled to - that she collected additional D.A. and H.R.A., for which also she was not entitled to - and that she suspended one Officer, and after he was reinstated, put him in troubles etc., These are the charges against her. These charges are now sub-judice in the Court because she has appealed to the Court and the matter is still pending in the Court.

### Filling up the Vacant Posts of Teachers in Govt. Polytechnic Vizianagaram

*2599-(U)-Q.— Sri P. Ashok Gajapathi Raju(Vijayanagaram :— Will the Minister for Education be pleased to state :

(a) The number of teaching posts vacant in the Government Polytechnic, Vijayanagaram and the details of these posts?

(b) whether this has effected the instruction to students of the Polytechnic and if so, the steps taken to fill up the posts by qualified Instructors; and

c) if not, the reasons therefor ?

Sri P. Ananda Gajapathi Raju ;— (a) There are 10 teaching posts vacant in Goveroment Polytechnic. Vijayanagaram. They are as follows :—

| | | | |
|---|---|---|---|
| 1. | Head of Section in Civil Engineering | — | 1 post |
| 2. | Head of Section in Mechanical Engineering | — | 1 Post |
| 3. | Head of Section in Metallurgy | — | 1 Post |
| 4. | Head of General Section (Maths) | — | 1 Post |
| 5. | Lecturer in Mettallurgy | | |
| 6. | Assistant Lecturer in Metallurgy | — | 1 Post |
| 7. | Assistant Lecturer in Physics | — | 1 Post |
| 8. | Assistant Lecturer in Chemistry | — | 1 Post |
| 9. | Demonstrator in Physics | — | 1 Post |
| 10. | Demonstrator in Chemistry | — | 1 Post |

b) & c) The Andhra Pradesh Public Service Commission have been addressed for drawing up panels for filling up the posts of Heads of Section as these posts are under its purview, For other posts the Director of Higher Education has been addressed. All steps are being taken to fill up the posts as quickly as possible Instructional work has not been affected as Part-time appointments have been made by the Principal by drafting suitable, and qualified teachers from other colleges and institutions.

Sri P. Ashok Gajapathi Raju :— Mr. Speaker Sir, ten posts are vacant now since the inception of this Polytechnic. There are

these vacancies i.e., since three years. How is the Instruction going on there - is beyond mv imagination. This Institution is in my Constituency and I know and I am sure that the neighbouring institutes do not have qualified persons to be deputed to this Institution. These Institutions, inspite of receiving attention from the Government, right from the beginning, have been pushed to the background by the Government. The same thing featured in the previous Assembly also and Mr. Hyagreevachari also as a Minister then, told that - there the instruction is not being affected. Since it is one year I put the question, will the Hon'ble Minister atleast during these four long years that are going to come ahead - and during this tenure of ours as Legislators, see atleast that these people are posted and the instruction goes on in a properway?

Sri P. Ananda Gaajpathi Raju :— Sir, out of ten posts four posts have to be filled in by the Public Service Commission. Various letters have been addressed to the Service Commission in May 1983 and we have given subsequently reminders also and action has been taken by the Service Commission. Secondly, the items 5 and 6, i.e. Lecturer in Mettalurgy and Assistant Lecturer in Mettalurgy. one of them has been already posted. Regarding items 7 to 10, posts - these posts have to be appointed by the Director of Higher Education. Now, when these posts have to be filled up, certain procedures have to be followed - namely, the advertisement -and the candidates have to appear before the Service Commission and all that. So, in order to see that the instruction does not suffer, we have appointed part - time lecturers and Industrial Experts to carry on the classes. Nevertheless, to-day I discussed with the Officers about making adhoc appointments. Pending these appointments, this matter is under the active consideration of the Government.

Sri P. Ashok Gajapathi Raju :— Sir, by what time these posts will be filled up?

Sri P. Ananda Gajapathi Raju :— Sir I cannot give any specific time. It will be done expeditiously.

శ్రీ జె. సత్యనారాయణ రాజు (గజపతినగరం) :— విజయనగరంలో పాలిటెక్నిక్ కాలేజికి 3 లక్షలు డొనేషన్ కట్టారు కాని ఇంతవరకూ భవనాలులేవు. ఈ సంవత్సరం నుండి రెండవ సంవత్సరం పాస్ అయినవారిని విశాఖపట్టణం, మొదటి సంవత్సరం పాస్ అయినవారిని శ్రీకాకుళం పాలిటెక్నిక్స్‌కు పంపుతారని ప్రజలు అనుకుంటున్నారు. అటువంటి ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో వున్నదా?

Sri P. Anada Gajapathi Raju :— Sir, the administrative sanction for the Building was already given and the building construction will start very shortly.

9-30 a.m. Sri S. Jaipal Reddy :— I would like to congratulate the Minister for being impartial and vague including to his own brother.

Sri P. Ananda Gajapathi Raju :— I have to safeguard the interests of the Government since I am the custodian of the Government. So, I have to be like that.

Sri P, Ramachandra Reddy (Sangareddy) :- Your brother is safeguarding the interests of the public and you are safeguarding the interests of the Government.

(Laughter)

శ్రీమతి గ్రంథి మాధవి (విశాఖపట్టణం):— అసలు యీ పదవులు ఎన్నాళ్ళ నుండి భర్తీచేయకుండా వున్నవి? టేకింగుకు యింతకాలం పట్టిన తరువాత దానివల్ల యిబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. ఎన్నాళ్ళలోగా భర్తీ చేస్తారు?

Sri P. Ananda Gajapathi Raju :— It will be looked into.

### Conducting of Diploma Courses in The Institutions Like Bharatiya Vidya Bhavan

270—

*3074-Q.— Sri Nissankara Rao Venkata Ratnam :— Will the Minister for Education be pleased to state :

a) whether it is a fact that a number of institutions like Bharatiya Vidya Bhavan are conducting diploma Courses in Personnel Management, Journalism, Industrial relations etc;

b) whether the courses are recongnised by our State Govt;

c) if not, the reasons therefor?

Sri P. Ananda Gajapathi Raju :— a) Government are not aware that a number of institutions other than Bharatiya Vidya Bhavan are conducting diploma courses in Personnel Management, Journalism, Industrial Relations etc. The Bharatiya Vidya Bhavan's College of Communication & Management affiliated to the Rajendra Prasad Institute of Communication and Management, Bombay is conducting the five Post-Graduate Diploma Courses on the following subjects for those who are already employed in the State/Central Government, Defence Services, Public and Private undertakings etc.

1. Journalism;
2. Public Relations;
3. Marketing & Sales Management;

4. Business Management; and
5. Industrial Relations and Personnel Management.

b) & c) Out of the Post-Graduate Diploma Courses conducted by the Bharatiya Vidya Bhavans' College of Communication and Management, the Diploma in Journalism awarded by the Bharatiya Vidya Bhavan, Rajendra Prased Institute of Communication Studies, Bombay, is recognised by this Government for the purpose of recruitment by transfer to the posts of District Public Relations Officers and Assistant Directors in the Andhra Pradesh information service. The recognition of other courses conducted by Bhavan's College of Commun.cation and Management is under examination.

Sri N. Venkataratnam :— The diploma courses conducted by the Bharatiya Vidya Bhavan including the one conducted by the Institution at Guntur were recognised by other States including Haryana. While other States have recognised, our State has not. the result being the candidates from our State are not able to get jobs anywhere in the State. In order to avoid this anamoly, I request the Minister to recognise the diploma courses conducted by the centres in Andhra Pradesh.

Sri P. Ananda Gajapathi Raju :— This matter has come to our notice and three universities were addressed in the matter to give their opinion whether these courses should be accepted or recognised The information has not come from Andhra and Sri Venkateswara Universities. The Osmania University has replied. I will just read the reply. "It is not possible to offer opinion regarding the suitablity or eligibility of P.G. Diploma Courses Examination and also indicate the jobs suitable for these courses. It has for the Institute offering the courses to indicate the jobs for which the courses are suitable." They said the institute must indicate and we will get it examined after the institute indicates and see what can be done.

Sri N. Venkataratnam :— There is no necessity for the Education Department to write to the Universities because this deals with employment. The Uuiversitites want to conduct the courses by themselves and they are against the other institutions conducting the same. It is very clear. Therefore, there is no necessity for the Government to write to the Universities for their opinion. I request the Minister to recognise the courses offered by these institutions since it is connected with employment.

I request the Government not to depend on the opinion of he Universities. Even though the instructions are given here by

these institutions, it is the Bharathiya Vidya Bhavan at Bombay which conducts the examinations and so there is no question of the standards being high or low. It is a common examination. I request the Hon. Minister to consider this issue once again and recognise these diploma courses and help the people in our State in getting jobs.

Sri P. Ananda Gajapathi Raju :— In academic matters we will have definitely to seek the opinion of the Universities-not their approval or concurrence. The ball is already rolling. One University has given its opinion and the other two Universities have yet to offer their opinion. We will examine those things and take independent decision in this matter.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### Teacher-Student Ratio in the Schools of Hyderabad City

270—A

S.N.Q. No. 4334-N :— Sarvasri N. Indrasena Reddy, M. Venkaiah Naidu, A. Narendra, C. Janga Reddy (Shyampet) :—Will the Minister for Education be pleased to state :

a) whether the teacher - Student ratio in the Government Schools in Hyderabad City is ranging from 1:5(One teacherand five students) to 1:15;

b) whether tt is a fact that the student ratio is very less than the Government prescribed ratio;

c) whether it is a fact that the number of teachers in the adjacent Ranga Reddy districts is very less;

d) If so, whether the Government will consider to transfer the teachers from the city to districts and

e) If not, the reasons therefor?

**Sri P. Ananda Gajapathi Raju :— a), b), c) No, Sir.**

**d) and e) Does not arise.**

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, షార్టునోటీస్ క్వశ్చన్ అని షార్ట్‌గా చెప్పారు. రంగారెడ్డి జిల్లాలో 1:80 రేషియోలో వున్నారు, అంటే ఒకటీచరువుంటే 80మంది విద్యార్థులు వున్నారు. హైదరాబాదు సిటీలో పదియవ తరగతి వున్న స్కూల్స్‌లో ఒక టీచరుకు పదిమంది విద్యార్థులు కూడా లేనటువంటివి వున్నవి. మంత్రిగారు యిది సత్యదూరమైనటువంటి విషయం అంటున్నారు. మంత్రిగారిని తీసుకువెళ్ళి ఆ స్కూల్సు చూపిస్తాను. వందమంది విద్యార్థులున్నటువంటి

స్కూల్సులో 20 మంది టీచర్సు వున్నారు. కొన్నిక్లాసెస్ కంబైండుగా నడుస్తున్నవి. వారు కాదంటారా? ఏ రేషియోలో వున్నారో చెబుతారా?

Sri P. Ananda Gajapathi Raju :— I suppose the Hon. Member is referring to Ranga Reddy district where he says the teacher people ratio is very high whereas in Hyderabad city it is low, in Ranga Reddy district. This is due to constraints by the Presidential Order of 1974 and transfer of teachers en masse is not possible. That is why there might be some anamolies. We will have to find some way rather than transferring them from Hyderabad City.

శ్రీ యం. ఓంకార్ :—విద్యార్థుల టీచరు నిష్పత్తిఏమిటో తెలియపరుస్తారా? మొత్తం స్టేటులో టీచరు విద్యార్థుల రేషియో ప్రకారము భర్తీచేయడానికిఎంతమంది టీచర్సు అవసరం అవుతారు, ఎప్పటిలోగా భర్తీచేస్తారు?

Sri P. Ananda Gajapathi Raju :— Regarding the total information, the Hon. Member might put a separate question about it and I will pass it on.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— సెపరేట్ క్వశ్చన్ ఎట్లా అవుతుంది? విద్యార్థుల టీచరు రేషియో గురించి అడిగినప్రశ్న. హైదరాబాదు నగరములో టీచర్సు ఎక్కువగా వున్నారు. ప్రక్కనవున్న రంగారెడ్డి జిల్లాలలో టీచర్సు చాలా తక్కువగా వున్నారు. విద్యార్థులు అక్కడ ఎక్కువగా వున్నారు. ట్రాన్సఫరు చేస్తారా అంటే వేరే ఆర్డరు ఏదో చెప్పారు. సిటిలో ఎక్కువ వున్నారు గాబట్టి రంగారెడ్డి జిల్లాకు ట్రాన్స్‌ఫర్ చేయడానికి ఏమిచర్య తీసుకుంటారు?

Sri P Ananda Gajapathi Raju :— I just mentioned sometime back that what the Member says is correct that the teacher, student ratio is high in the City. Definitely there are more teachers in the city and I do agree with the contention of the Member. Nevertheless, according to Presidential Order of 1974, we cannot transfer them en masse from one zone to another zone.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— సమస్య సాల్వ్‌కాలేదు. హైదరాబాదు సిటీలో టీచర్సు ఎక్కువ వున్నప్పటికీ ప్రెసిడెన్షియల్ ఆర్డరు ప్రకారముగా ట్రాన్సఫరు చేయడానికి లేదు అంటున్నారు. హైదరాబాదు సిటిలో యిప్పుడు కొత్తగా పోస్టు్సు క్రియేట్ చేస్తున్నారు. కొత్త పోస్ట్సును సిటీలో యివ్వకుండా రిటైర్ అయినవారి పోస్టులను ఫిలప్ చేయకుండా యీ పోస్టులన్నింటిని రంగారెడ్డి జిల్లాకు కేటాయిస్తారా?

Sri P. Ananda GajapathiRaju :—I said that it is not possible according to the Presidential Order. Nevertheless, there are 182 surplus posts of S.G.B.T. in Hyderabad City which we converted into Language Pandits. If there is any other solution, the Hon. Members suggests, we will definitely consider.

### Permission to Deccan Chronicle Press to Construct Another Unit

270-B

S N.Q.— No. 4337-E :— Sarvasri Vasanta Nageswara Rao (Nandigama), P. Chandrasekhar (Mahabocbnagar), T. Seetharam Amadalavalasa), M. Narasimhulu (Addur), D. Satyanarayana (Nizamabad) ;— Will the Minister for Law & Municipalities be (pleased to state :

(a) whether the Government have permitted to extend the area of the Decan Chronicle and Andhra Bhoomi Press atSecundera-bad and to construct another unit there;

(b) if so, whether it has come to the notice of the Govern-ment that there is a danger for the health of the public who reside in the surroundings due to the release of chemicals and air eminating from it; and

(c) if so,the action proposed to be taken by the Government to prevent this pollution?

మునిసిపల్ పరిపాలన శాఖామంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :— (ఎ) లేదండి.

(బి) (సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ డి. సత్యనారాయణ :— అధ్యక్షా, దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి ఉన్న ప్రాంతం, యిండస్ట్రియల్ యేరియానా? లేకపోతే రెసిడెన్షియల్ యేరియానా? అక్కడ ఒక బిల్డింగు నిర్మాణం జరుగుతోంది. దానికి మునిసిపల్ అధికారులు పర్మిషన్ యిచ్చినారా? మంత్రిగారు చెప్పాలి.

శ్రీ వై. రామకృష్ణుడు :— ఇప్పుడు దీనికి పర్మిషన్ యివ్వలేదు. 1971 లోనే పర్మిషన్ యివ్వడం జరిగింది. అది యే ఏరియా మార్కు అయినదో నా దగ్గర యిన్ఫర్మేషను లేదు. తర్వాత గౌరవసభ్యులకు చెబుతాను.

Announcement........

re : Formation of Marxist (Communist) Party.

Mr. Speaker :—Sri M. Omkar informs me that he has started Marxist Communist Party. He wants to be called representing Marxist Communist Party, "I have no objection to be called as Member of the Marxist Communist Party."

## BUSINESS OF THE HOUSE

కుమారి టి. వెంకటరత్నం (చీపురుపల్లి) :— ఒక ముఖ్యమైన విషయాన్ని యీ సమయంలో తమ దృష్టికి తీసుకురావలచుకున్నాను. రేపు అంటే 29వ [illegible]

ఖున రాజ్యసభకు యెన్నికలు జరగనున్నాయి. తెలుగుదేశం పార్టీ తరఫున ఐదుగురు అభ్యర్థులను ఎన్నిక చేయడం జరిగింది. ఎన్నిక చేయబడిన అభ్యర్థులందరూ అతి సామాన్యులు. ఒకపూట టిఫిన్ కాని, భోజనంకానీ పెట్టడానికి స్థోమతు లేని వారు. మా సిద్ధాంతాలు అనుసరించి యీ పార్టీ వీరిని ఎన్నికచేయడం జరిగింది. ఆ విధంగా చూసుకుంటే కాంగ్రెసు-ఐ అభ్యర్థులు చాలా కోటీశ్వరులు. చంద్రశేఖరరెడ్డిగారు, కాని బాలారెడ్డిగారు కాని........

(ఇంటరప్షన్స్)

Sri J. Prasada Rao (Sattupalli) :— It Should not be allowed like that. What is this?

(Interruptions)

Sri D. Munuswami (Kodumur) :— We do not allow you. That is not the way.

(Interruptions)

Sri D. Munuswami ;— Sir, no. no. You should not allow this.

(Interruptions)

Sri M. Venkaiah Naidu :— Sir, what is happening sir?

(Members from both sides rose up from their seats)

Sri A. G. Krishna :— No, we do not allow. Ask her to sit down. What does she say?

కుమారి టి. వెంకటరత్నం :— ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో డబ్బు సంచులు పట్టుకొని ఎం.ఎల్.ఏలను ప్రలోభపెట్టడానికి కాంగ్రెసు-ఐ. పార్టీ ప్రయత్నిస్తున్నది. మేము తమ ప్రొటక్షను కోరుతున్నాము.

(యింటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— ఇప్పుడు మీరు నోటీసు యిచ్చినారు..........

(యింటరప్షన్స్)

కుమారి టి. వెంకటరత్నం :— డబ్బు సంచులు పుచ్చుకొని ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో మా తెలుగుదేశం పార్టీకి చెందిన........

(యింటరప్షన్స్)

కుమారి టి. వెంకటరత్నం :— నేను పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవదీస్తున్నాను. ప్రతిపక్షాల వారు మాకు ఓట్లు కేటాయిస్తే వారికి 12 ఓట్లు మిగిలివుంటే రెండవ అభ్యర్థిని ఎట్లా పెట్టినారని అడుగుతున్నాము?

(యింటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— కూర్చోండి అందులో నేను చేయగలిగినది ఏమి ఉంటుంది? There is nothing that I can do.

(యింటరప్షన్స్)

కుమారి టి. వెంకటరత్నం :— నన్ను చెప్పనివ్వండి.

You are trying with the money.

(Interruptions)

మేము పట్టుకోవడం కూడా జరిగింది.........

Mr. Speaker :— What can I do.

(యింటరప్షన్స్)

కుమారి టి. వెంకటరత్నం :— ఒక అభ్యర్థికి కేటాయించిన తరువాత 12 ఓట్లు మిగిలివుంటే రెండవ అభ్యర్థిని యెట్లా రంగంలో దింపినారు? ఆయన దబ్బుతో ఓట్లు కొనుక్కోవడానికి రంగంలోకి దింపినారు. ఎం.ఎల్.ఏ క్వార్టర్స్‌లో ఓట్లు కొనడానికి తిరుగుతున్నారు.........

(యింటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— వెంకటరత్నంగారూ. యెవరో దబ్బుయిచ్చి కొంటున్నారు, ప్రొటెక్షను కావాలని అంటే దబ్బు యిచ్చినపుడు ప్రొటెక్షను యెందుకు? మీ దబ్బు తీసుకుంటే ప్రొటెక్షను కాని దబ్బు యిచ్చినపుడు ప్రొటెక్షను ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :— వెంకయ్యనాయుడుగారూ మాట్లాడండి.

కుమారి టి. వెంకటరత్నం :— నన్ను చెప్పనివ్వండి. We gave notice

Sri M. Venkaiah Naidu :— Any matter which is of urgent public importance .... I am submitting on a matter of procedure.

కుమారి టి. వెంకటరత్నం :— నేను మేటరు చెప్పకుండా ప్రొసీజరు ఏమి చెబుతారు? నన్ను మేటరు చెప్పనివ్వండి. ప్రొసీజరు తర్వాత చెబుతాను.

(యింటరప్షన్స్)

Mr. Speaker :— Let her make her point.

అదేమిటో చేయనివ్వండి. వినండి. ఆ రెయిజ్ చేసింది అడ్మిజబిల్టీ అవునో కాదో తర్వాత చూద్దాము.

(యింటరప్షన్స్)

కుమారి టి. వెంకటరత్నం :— నేను పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవదీస్తున్నాను మా సభ్యులయిన సత్యనారాయణ యిక్కడ వున్నారు. సత్యనారాయణకి దబ్బు

తీసుకోమని వచ్చినారు. అట్లాగే మా సభ్యులు ప్రభాకరరావుగారి దగ్గరకు, శ్యామ రావుగారి దగ్గరకు వచ్చినారు. సిగ్గు,సిగ్గు. ఇంతమంది దగ్గరకు డబ్బు పుచ్చు కొని యెందుకు వచ్చినారు? ఓట్లు కొనడానికే వచ్చినారు. తమ ప్రొటెక్షను అడుగుతున్నాను. ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో గూండాలు తిరుగుతున్నారు. అది లేకుండా తమరు కాపాడగల్గుతారా? డబ్బు సంచులు పుచ్చుకొని మా ఎం.ఎల్.ఏల దగ్గరకు తిరుగుతున్నారు. కేవలం డబ్బుతో కొనుక్కోవాలని ప్రయత్నం చేస్తు న్నారు. ఈనాడు ఎం.ఎల్.ఏ క్వార్టర్స్‌లో ఎం.ఎల్.ఏల దగ్గరకు డబ్బు సంచులు పుచ్చుకొని వస్తున్నారు. తమరు దీనిని ప్రివెంట్ చేస్తారా? డబ్బు పెట్టుకొని రాత్రిం బవళ్ళు తిరుగుతున్నారు. Is it not an offence?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ : — ఇప్పుడు మీరు నోటీసు యిచ్చినారు. Under what provision of the rules?

(Interruptions)

(Shouts of 'We won't allow her to speak from the Congress Benches)

Sri S. Vijayarama Raju (Naguru) :— Sir, will you allow me to speak or not?

Mr. Speaker :— If you want to speak, you have to seek my permission and then I will allow.

(Interruptions)

మిస్టర్ స్పీకర్ :— (ఇంటరప్షన్స్)....కూర్చోండి. (బెల్) కూర్చోండి.

(యింటరప్షన్స్)

శ్రీ ఎస్. విజయరామరాజు :— (ఇంటరప్షన్స్).... నన్ను మాట్లానివ్వండి' నన్ను మాట్లాడనివ్వాలి.... (ఇంటరప్షన్స్) లేకపోతే అధికార పక్ష సభ్యులను మాట్లాడనివ్వము. (బల్లను గట్టిగా శబ్దము చేయసాగిరి)

శ్రీ ఎ.జి. కృష్ణ :— (బల్లను బిగ్గరగా శబ్దముచేస్తూ) మాకు మాట్లాడుటకు అవకాశమివ్వాలి. మమ్ములను మాట్లాడనివ్వాలి.

(యింటరప్షన్స్)

శ్రీ ఎస్. విజయరామరాజు :— నన్ను మాట్లాడనివ్వండి, నన్ను మాట్లాడ నివ్వండి.... (అని అంటూ స్పీకర్‌గారి డయాస్ దగ్గరకు వెళ్ళిరి) "నన్ను మాట్లాడ నివ్వాలని పదేపదే స్పీకరుగారి ఎదుట అంటూ నిలుచున్నారు.

(యింటరప్షన్స్)

శ్రీ ఎ. జి. కృష్ణ :— శ్రీ గోవర్ధనరెడ్డిగారలు మమ్మలను మాట్లాడనివ్వాలి, మమ్మలను మాట్లాడనివ్వాలి లేకపోతే అధికార పక్ష సభ్యులను మాట్లాడనివ్వమని అని అంటూ స్పీకర్‌గారి డయాస్ దగ్గరకు వెళ్ళి, అదేమాటలు రిపీట్ చేస్తూ విల చున్నారు.

(యింటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— ఇదేమిటి. మీ ఇష్టము వచ్చినట్లు మాట్లాడడం సభ్యత కాదు. వెళ్ళి కూర్చోండి....(డయాస్ దగ్గరకు వచ్చిన శ్రీ కృష్ణగారిని, శ్రీ గోవర్ధన రెడ్డిగారిని, శ్రీ విజయరామరాజుగారిని ఉద్దేశించి....

(యింటరప్షన్స్)

సర్వశ్రీ కె. వెంకటేశ్వరరావు, బి. సమ్మయ్య గారలు స్పీకర్‌గారి డయాస్ దగ్గరకు వెళ్ళి, శ్రీ గోవర్ధనరెడ్డి, శ్రీ ఎ.జి. కృష్ణ, శ్రీ విజయరామరాజుగార్లను వారి వారి సీట్లవద్దకు తీసికొని వచ్చిరి.

(యింటరప్షన్స్)

అధికార సభ్యులు :— షేమ్.... షేమ్.... షేమ్

ప్రతిపక్ష కాంగ్రెసు సభ్యులు :— షేమ్.... షేమ్.... షేమ్

(యింటరప్షన్స్)

(Thumping of the Benches from the Opposition benches)

Mr. Speaker :— I am adjourning the House for 10 minutes.

(The House, then, was adjourned f r Ten Minutes)

The House re-assembled at 10-03 a m.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ మహమ్మద్ రజబాలి (సుజాత నగర్) :— ఉమెదూ ఎకాడమీ విషయంలో స్టేటుమెంటు కాపీలు యిక్కడ పెడతామని మంత్రిగారు వాగ్దానం చేసారు. కాని యింతవరకూ ఏమీ జరగలేదు.

ایک دوسری چیز عرض کرنا ہوں اردو اکیڈمی کے تعلق سے جو بلڈنگ
بند کی گئی ہے یہاں پر رکھنے کیلئے مطالبہ کیا تھا ۔ ایک
ہفتہ کیلئے رکھنے کا وعدہ کیا گیا تھا لیکن آج تک اسکی تعمیل

శ్రీ ఆనంద గజపతిరాజు :— నేను ఆ విషయం కనుక్కుంటాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోండ) :— ఈ 329 తీసుకునే ముందు నేను ఒక ఇంపార్టెంటు మేటరు మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ శాఖామంత్రిగారి దృష్టికితీసుకు వస్తున్నాను. అది ఏమిటంటే కొత్తగూడెంలో యీనాడు పేపర్లలో చూసినప్రకారం ఒక ప్రయివేటు వ్యక్తి ఐ.టి.ఐ. పెట్టి అందులో లెక్చరర్సును అప్పాయింటుమెంటు చేస్తూ వారికి 200 రూపాయలు జీతాలు యిస్తున్నారు. కాని పిల్లలవద్దనుంచి విప రీతంగా డొనేషన్స్ రూపంలో కలక్టు చేస్తున్నారు. పిల్లలుమాత్రం ప్రయివేటుగా ఫేసుగా చదువుకొని ఎగ్జామినేషన్స్‌కు అప్పియర్ అవుతున్నారు. అక్కడ అభ్యు దయ యువసంఘంవారు యీ విషయంపై ఆందోళన చేస్తే జాయింటు కలెక్టరుగారు దానిపైన ఎంక్వయిరీ చేసి ఒక రిపోర్టు సబ్‌మిట్ చేసారు. దానిపైన గవర్న మెంటు యింతవరకూ యాక్షన్ తీసుకోలేదు. దానిపైన యువకులు అక్కడ 5,6 రోజులనుంచి నిరాహారదీక్ష చేస్తున్నారు. వారు 5,6 పౌనులు బరువు దిగిపోయారు అక్కడ లా అండ్ ఆర్డర్ పరిస్థితి వచ్చింది. మంత్రిగారు దీనిమీద యాక్షన్ తీసు కుంటే యీ సభద్వారా అయినా లాభం జరుగుతుంది. దీనికి సంబంధించిన పేపరును తమద్వారా మంత్రిగారికి పంపుతున్నాను.

ఒక పేపరును సభ్యులు మంత్రిగారికి అందించడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ :— "ఈ చదువులు మాకొద్దు" అనే సినిమా యిప్పుడు రాష్ట్రంలో ప్రదర్శించబడుతోంది. అది ప్రధానంగా హరిజనులకు కేటాయించ బడిన రిజర్వేషన్స్‌ను అవహేళన చేసే విధంగానూ, వివిధ కులాల మధ్య ద్వేషము అసంతృప్తి రేపే విధంగానూ ఉండి సంఘ వ్యతిరేకంగా తయారైనదని అనేకమంది హరిజనులు మా దగ్గరకు వచ్చి చెప్పారు. అట్లాగే ఆ చిత్రము ప్రదర్శనలు కొన సాగితే రాష్ట్ర వ్యాప్తంగా హరిజనులలో అసంతృప్తి పెరిగే అవకాశం వుంది. కాబట్టి ప్రతిపక్షాల వారందరమూ దీనిమీద 329 నోటీసు యిచ్చాము. ప్రభుత్వం దానిని వెంటనే పరిశీలించి ఆ చిత్ర ప్రదర్శనను ఆపివేయడం మంచిది. దానిని తిరిగి సెన్సార్ చేయించి అవసరమైన మార్పులు, చేర్పులు చేయించిన తరువాత ప్రదర్శనకు అనుమతించవచ్చును.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— దానిని 3వ తేది ఏప్రిల్‌కు పోస్టు చేయడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ :— 3వ తేదీ అంటే యింకా చాలా దూరంవుంది. అంత వరకూ పరిస్థితి విషమిస్తుంది కాబట్టి వెంటనే పోస్టు చేయించాలి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మంత్రిగారు యీ నోటీసుకు సమాధానం ప్రిపేర్ కావలసిన అవసరం లేదు. కాబట్టి రేపే మంత్రిగారు యీ చిత్రము ప్రద ర్శన విషయంలో ఏమి చేయదలచుకున్నారో చెబితే బాగుంటుంది.

Matter Under Rule 329.
re : Collection of Land Revenue in Drought Affected Areas in Srıkgkulam District.
re : Statewide Srike bA Physical Education Teachers.

Sri S. Jaipal Reddy :— I bring to your kind notice, Sir. in order to regulate business in the House, we have replaced the Zero Hour by rule 329. We are slowly but surely re I introuducing the Zeor Hour by raising several issues after theQuestion Hour You have to kindly take notice of this. Otherwise, each and every Member will raise their issues and will be behind the schedule If a Member has got any urgent matter of public importance, he can go and meet the Speaker in his Chamber and convince about raising of that particular issue in the H use.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— ఇట్లా అత్యవసరమైన విషయాలను సభాదృష్టికి తీసుకురావడం అనేది పార్లమెంటులో కూడా అలౌ చేస్తున్నారు. అత్యవసరమైన విషయాలనే మేము రైజ్ చేస్తున్నాము. ఇప్పుడు యీ విషయం మేము చెబుతున్నప్పుడు ఒక నిమిషం కూడా పట్టదేమ.

శ్రీమతి కె. ప్రభావతమ్మ (రాజంపేట) :— 15వ తేదీనాడు రాజంపేటలో ఒక వ్యక్తిమీద బాంబులతో దాడిజరిగింది. ఇప్పటికీ నేను నోటీసు యిచ్చినా చర్చకు రాలేదు. పెద్దలు అయితే మేము ఏమైన చెబితే రూల్సు చెబుతారు కాని వారుఏమైనా ఇంపార్టెంటు విషయాలు చెప్పినప్పుడు రూల్సు చూడకుండా వెనకకు పోతారు. దయచేసి రాజంపేటలో బాంబుల దాడి విషయం వెంటనే వచ్చేట్లు చేయండి.

Sri S. Jaipal Reddy :— Sir, as Mr. P. Goverdhan Reddy, a senior Member, even when he was a Minister. this rule was being observed. Sir, we also had Zero Hour. But the Zero Hour, we have had, was serving no purpose. Therefore we introduced ihis Rule 329 and therefore, if the matter is of urgent nature and the Member is excited and worked upon that he should take care to submit his notice half an hour before the sitting of the House ie., at 8.'0' clock. If you cannot get up early enough for that issue, what right does he has to raise the matter before the House?

MATTERS UNDER RULE 329
re : Collection of Land Revenue in Drought Affectd. Areas in Srikakulam District.
re : Siatcwide Strike By Physical Education Teacher

శ్రీ వి. మహేంద్రనాథ్ :— టెక్కలి తాలూకాకు చెందిన తిలారు, నర్సన్నపేట కన్నపల్లి ప్రాంతంలో అట్టి అనావృష్టి పరిస్థితులు ఏర్పడలేదు. అయినా ప్రక్కన

3 ఫిర్కాలలో కరువు కాలంలో వరి తదితర పంటలు పండకపోవడం కాని, దెబ్బ తినడం కానీ జరగలేదు. రైతులు చెల్లించవలసి ఉన్న భూమి శిస్తు బకాయీలను రుణాలను చెల్లించవలసినదని రెవెన్యూ సహకార భూమితనఖా అధికారులు రైతులను కోరుతున్నారు. కాని బలవంతంగా శిస్తులు, రుణాలు వసూలు చేయడంలేదని శ్రీ కాకుళం జిల్లా కలక్టరుగారు తెలియజేసారు.

శ్రీ కె. ఎర్రంనాయుడు (హరిశ్చంద్రాపురం) :— గౌరవనీయులైన మంత్రిగారు యిచ్చిన స్టేటుమెంటు చాలా ఆశ్చర్యంగా వుంది. స్థానికంగా ఉన్న శాసనసభ్యులు ప్రభాకరరావుగారు నర్సంపేట నియోజకవర్గం శాసనసభ్యులకు కూడా ఆ విషయం తెలుసు. 1983 సంవత్సరంలో సకాలంలో వర్షాలు పడకపోవడంవల్ల అక్టోబరు, సెప్టెంబరు నెలల్లో వచ్చిన అధిక వర్షాలవలన పూర్తిగా పంటలు దెబ్బ తిన్నాయి. అది వాస్తవం. కాని కలక్టరుగారు దీనికి విరుద్ధంగా వారి రిపోర్టు పంపిచారు. మేము చైతన్య యాత్ర సందర్భంగా పోయినపుడు అన్నీ చూసాము. టెక్కలి ప్రాంతంలో పనులులేక ప్రక్క రాష్ట్రానికి ప్రజలు తరలిపోతున్నారు. రెవిన్యూ అధికారులు అక్కడరోజుకు 15 రూపాయలైనా కలక్షన్స్ చేయాలని జిల్లా కలక్టరు చెప్పినందువల్ల బలవంతంగా కలక్షన్స్ చేస్తున్నారు. అయినా భూమిశిస్తు కలక్షన్స్ ఏమి చేయడంలేదని మంత్రిగారు చెబుతున్నారు.

అది ఎంతవరకూ వాస్తవమో మంత్రిగారు గుర్తించాలి. పాతపట్నం తాలూకాలో నీటివనరులు లేనందువల్ల పూర్తిగా పంటలు పోయాయి. మంత్రిగారు మొన్న డిమాండు మీద మాట్లాడుతూ 75శాతం పంట నష్టమైతే హాఫ్ రెమిషన్ ఇస్తామని చెప్పారు. కాని మా ప్రాంతంలో 100కు 100 పాళ్ళు పంటదెబ్బతింది. కాని బలవంతంగా శిస్తు వసూలు చేస్తున్నారు. కాబట్టి వెంటనే మంత్రిగారు కలక్టరుగారికి ఆదేశాలు పంపి ఎంక్వయిరీ జరిపించి శిస్తు వసూలు ఆపుచేయించాలని కోరుతున్నాము. అంతేకాకుండా తప్పుడు సమాచారం అందించిన అధికారులపైన కూడా తగు చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ టి. సీతారామ్ :—శ్రీకాకుళంజిల్లా టెక్కలిలో ఉన్న వివిధ ఫిర్కాలలో పంటలు పోయినందువలన అవి డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌గా గుర్తించాలని జిల్లా కలక్టరుగారు చెప్పాము. మేము చైతన్య యాత్ర జరిపినపుడు కూడా ప్రజలు చెప్పిన విషయాలమీద రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. దానిమీద ఏమి యాక్షన్ తీసుకున్నారో మాకు తెలియదు. మా జిల్లాలో మాత్రం తహశీల్‌దారులకు,

ఆర్.డి.ఓ.గారికి, కలెక్టరుగారికి మేము చైతన్యయాత్రలో చూసిన విషయాలు చెప్పడము జరిగింది. మా జిల్లాలో నీటివసతులు సరిగా లేకపోవడంవల్ల నూటికి నూరుపాళ్ళు పంటలు పండని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాలు యిచ్చిన తరువాత గవర్నమెంటు యిక్కడ నుంచి ఏమైనా ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చిందో లేదో తెలియదు. మంత్రిగారు వాస్తవదృష్టితో విషయాలు పరిశీలించి ఆ ప్రాంతంలో మొత్తం ల్యాండు రెవిన్యూ గాని మిగిలిన శిస్తులు, ఋణాలు అన్నింటిని క్యాన్సిల్ చేయించేలా చూడాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఏదైనా ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించడానికి కొన్ని నియమాలు, పద్ధతులు ఉన్నాయి. ఇప్పుడు కలెక్టరుగారు పంపిన రిపోర్టు ప్రకారం అక్కడ ఉన్న పరిస్థితులు క్రాప్ కండిషన్స్ నియమాలుగా ప్రకటించడానికి వీలున్న పరిస్థితులకు సరిపోవడంలేదని తెలియవచ్చింది. అయినా గౌరవ సభ్యులు అది కరువు ప్రాంతంగా ఉండి వర్షాలులేక బాధపడుతున్నారని చెబుతున్నారు. కాబట్టి అక్కడ వాస్తవ పరిస్థితులను గమనించి రైతుకు కరువు నిధుల నుంచి ఏమైనా సహాయం అందజేయవలసిందిగా కలెక్టరుకు తెలియజేస్తాము.

శ్రీ టి. సీతారామ్ :— మంత్రిగారు కరువు ప్రాంతంగా ప్రకటించడానికి రూల్సు ఏమి ఉన్నాయో తెలియజేస్తారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— 329 నోటీసుకింద మంత్రిగారి స్టేటుమెంటు తరువాత క్లారిఫికేషన్స్ అడగడానికి తావులేదు. * ఏమైనా ఒకటి రెండు విషయాలు మాత్రం అడగవచ్చును.

2 re : Statewide Strike by Physical Education Teachers –

Sri M. Omkar :— Sir, since 5th of March 1983, the P.E.T., candidates have been observing relay hunger strike near the Secretariat. Their main demands are :— they must be provided with employment secondly there should not be any discrimination either at regional level or at some district level. In my view, according to them the need of the P.E.T. candidates in our Educational Institutions is very much needed but due to paucity of funds, authorities are not prepared to take them but how long this state of affairs should continue? They are qualified and the need is more. Then, the main stress of the candidates is that they should be provided with employment. In this connection, I would

like to point out one more thing - that many representations have been made to the Minister, negotiations are said to have been held but no amicable soultion has been found. That is why the agitation is still going on and if this is not solved, naturally, the situation will become worse and it may produce some undesirable consequences. Hence I request the Hon'ble Minister to take immediate steps in provinding employment to them.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— వారి పార్టీ తరపున, గ్రూప్ తరపున రెండు పేర్లు ఉన్నాయి. మొదట ఉన్నవారు మాట్లాడకపోతే వారి లీడర్‌కు అవకాశం వస్తుంది. కనుక ఆవిధంగా చేయండి

శ్రీ కె. మృత్యుంజయం (కరీంనగర్) :— ఆర్డర్ ఫాలో చేయండి సార్. బిజినెస్ ఎడ్వైజరీ కమిటీలో ఒక ఫార్ములా తయారుచేసారు. దానిలో ఒక పార్టీలో 10 మంది పేర్లు ఇస్తారు 100 పేర్లు ఇస్తారు ఏ పార్టీ సభ్యుడయినా వారి పార్టీ తరపున మాట్లాడవచ్చు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— తరువాత మాట్లాడుదురుగానీ, ఆర్డర్‌లో మీ పేరు ఉంటే మీకు ఇచ్చేవాడిని.

శ్రీ కె. ఎర్రంనాయుడు :— అధ్యక్షా, వ్యాయామ శిక్షణ పొందిన నిరుద్యోగులు మన రాష్ట్రంలో చాలామంది చాలాకాలం నుంచి ఉన్నారు. ఎన్నో రిప్రజెంటేషన్సు మన ప్రభుత్వానికి చాలా సంవత్సరాలనుంచీ ఉన్నాయి. కానీ వారికి ఎటువంటి రక్షణలేదు. చాలాకాలం నుంచి సమ్మెలు కూడా చేస్తున్నారు. వాళ్ళ యూనియన్ లీడర్స్ కూడా వచ్చి ప్రభుత్వానికి రిప్రజెంటేషన్సు ఇవ్వడం జరిగింది మనం ఈ రోజు క్రీడలకు చాలా ప్రాధాన్యం ఇస్తున్నాము. రాష్ట్రంలో అప్పర్ ప్రైమరీస్కూల్సు చాలా ఉన్నాయి. క్రీడలు అభివృద్ధి చేయాలి అంటే చిన్న పిల్లలప్పటినుండి వారికి నేర్పితే,వాళ్ళు మంచి క్రీడాకారులుగా తయారవుతారు కాబట్టి మన రాష్ట్రంలో ఉండే ఎస్.ఇ.టి. స్కూల్సులో, కాలేజీలలో కూడా ఖాళీగా వున్న పి.ఇ టీస్ పోస్టులను ఫిలప్ చేసినట్లయితే నిరుద్యోగ సమస్య కూడా తీరుతుంది. 16,900 స్పెషల్ గ్రేడ్ టీచర్సును వేసాము. కానీ పి.ఇ.టీసను వేయడం జరగ లేదు. కొంతమంది 35 సంవత్సరముల వయస్సు వచ్చి, 17 సంవత్సరముల నుండి కూడా నిరుద్యోగులుగా ఉన్నారు. కాబట్టి స్పెషల్‌గ్రేడ్ టీచర్సు వలె పి.ఇ.టీస్ గురించి ఈ ప్రభుత్వం వెంటనే చర్యతీసుకొని ప్రతి ఎస్.ఇ.టీ స్కూల్సులలో, ఒక్కొక్క పి.ఇ.టీని నియమించినట్లయితే వారికి నిరుద్యోగ సమస్య తీరుతుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని నేను కోరుతున్నాను.

re : Collection of Land Revenue in Drought Affected Areas in Srikakulam District.

re : Statewide Strike by Physical Education Teachers.

శ్రీ కె. మృత్యుంజయం :— అధ్యక్షా, ఈ సమస్య గురించి మార్చి 5వ తేదీనాడు రాష్ట్ర వ్యాప్తంగా నిరాహార దీక్ష శిబిరాన్ని పి.ఇ.టీలు సెక్రటేరియట్ వద్ద వేసినప్పటినుంచే ప్రారంభం కాలేదు. దాదాపు ఒక సంవత్సరం నుంచి నిరుద్యోగులైన పి.ఇ.టీలు వాళ్ళ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తూనే వున్నారు. దానికి నాందిగా కరీంనగర్ జిల్లాలో ఒక పోస్టుకు 300 మందిని పిలిచి ఇంటర్వ్యూ చేసారు. ఇది చాలా అక్రమమైన విషయంగా భావించి పి.ఇ టీలు డి.ఎస్.సి. సెలక్షనులో ఆ ఉద్యోగాలకు పోకుండా బాయ్‌కాట్ చేయడం జరిగింది. గత సంవత్సరం జూన్‌లో నిరాహారదీక్ష శిబిరాన్ని కరీంనగర్‌లో పెడితే ముఖ్యమంత్రిగారు పర్యటన సందర్భంగా అక్కడికి వచ్చినప్పుడు వారు స్వయంగా నిరాహార దీక్ష శిబిరానికి వెళ్ళి వారికి హామీ ఇచ్చి మీరు ఆందోళన విరమించాలని విన్నవించారు. వారు విరమించారు. ఆ తరువాత పి.ఇ.టీలు చేస్తున్న ఆందోళన గురించి ముఖ్యమంత్రిగారికి నేను స్వయంగా ఒక ఉత్తరం వ్రాసాను. మీరు యిచ్చిన హామి మాసాలు దాటినా నెరవేరలేకపోతోంది. కాబట్టి ఈ సమస్యను వెంటనే పరిష్కరించవలసినదిగా ఆ ఉత్తరంలో వ్రాయడం జరిగింది. దానికి జూన్ 1983 లో సమాధానం వ్రాసారు. నేను ఈ విషయం వెంటనే పరిష్కరించవలసినదిగా ఎడ్యుకేషను సెక్రటరీగారికి చెప్పాను. చూడమని నేను వారిని ఆదేశించాను అని నాకు ఉత్తరం వ్రాయడం జరిగింది. దురదృష్టవశాత్తు ముఖ్యమంత్రిగారి ఛాంబర్‌లో ఎడ్యుకేషను అఫిషియల్స్‌తో జరిగిన మీటింగులో ఈ ఉత్తరం ట్రేస్ చేయలేకపోయారు. ఇదిచాలా విచారకరమైన విషయం. ముఖ్యమంత్రిగారు నాకు వ్రాసిన సమాధానం గానీ నేను ఇచ్చినటువంటి విజ్ఞాపన పత్రంగానీ, ఎడ్యుకేషను డిపార్టుమెంటులోనే కాదు ఏ డిపార్టుమెంటులో, ఏ అఫిషియల్ దగ్గరకూడా ఇది ట్రేస్ కాలేదు. అంటే చాలా శిక్షారించదగినది. ఆ విధంగా వారు ఒక సంవత్సరంపాటుగా చేస్తున్న ఆందోళన ఫలవంతం కాకపోయేసరికి మార్చి 5వ తేదీన మాస్ హంగర్ స్ట్రయిక్ చేయడం జరిగింది. 19వ తేదీనాడు రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులైన పి.ఇ.టీలు సెక్రటేరియట్ ముందు ధర్నా జరిపి పికెటింగ్ చేసిన సందర్భంలో నేను వారికి మద్దతుగా [illegible]ప్పుడు నన్ను కూడా పోలీసులు అరెస్టు చేయడం జరిగింది ఆ తరువాత [illegible]3 [illegible] వేశాలు ఎడ్యుకేషను మినిష్టరుగారి ఛాంబర్‌లో పెట్టారు. దానిపైన ఎటువంటి [illegible]కున్నారు అనేది అసంపూర్ణంగా మిగిలి పోయింది. వాళ్ళు [illegible] పెట్టలేదు. ఈ ప్రభుత్వ జి.ఓ. ప్రకారం ఇంక్రిమెంటు [illegible]యమని [illegible]తున్నారు. ఎడ్యుకేషను రూల్ [illegible]4లో 6-ఏ నిబంధన ప్రకారంగా

750 మంది అంతకంటే ఎక్కువ ఉన్న విద్యాశాఖలో ఒక పి.డి.ని నియమించాలని ఉంది. అదేవిధంగా 6-సి నిబంధన ప్రకారం 400 అంతకంటే ఎక్కువ ఉన్న ఉన్నత పాఠశాలలో ఒక పి.ఇ.టీను, 600 నుంచి 750 వరకూ ఉన్నప్పుడు 3పి.ఇ. టీలను నియమించాలని ఎడ్యుకేషను రూల్స్‌లో ఉన్నది కాబట్టి ఆ ప్రకారంగా నియామకాలు చేయాలని కోరుతున్నారు. ప్రథమిక పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో ఒక పి.ఇ.టీను నియమించాల్సిన అవసరం ఉన్నది. దాదాపు 3000 నిరుద్యోగ పి.ఇ.టీలు రూపొందుతున్నారు. ప్రతి సంవత్సరం 400 మంది నిరుద్యోగ పి.ఇ. టీలు మన రాష్ట్రంలో తయారవుతున్నారు. ఇతర రాష్ట్రాలతో కంపేర్ చేసుకుంటే మన రాష్ట్రంలో పి.ఇ.టీలు కళాశాలలు చాలా తక్కువ ఉన్నాయి. రెండుమాత్రమే ఉన్నాయి. మహారాష్ట్రలో 22 ఉన్నాయి. కర్నాటకలో 20, తమిళనాడులో 8, మన రాష్ట్రంలో 2 ఉన్నాయి. ఈ రెండు కళాశాలల్లో ఉత్తీర్ణులయ్యి శిక్షణ గరిపిన విద్యార్థులు, నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. దీనికి ప్రభుత్వం తన నిర్ణయం ప్రకటించి వెంటనే ఈ జి.ఓ. ప్రకారం ఇప్లిమెంటు చేసినట్లయితే నిరుద్యోలు ఉద్యోగులుగా అయ్యే అవకాశం వుంది. కాబట్టి వెంటనే ఇంప్లిమెంటు చేయవల అవసరం వున్నది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, మార్చి 5వ తేదీ నుండి పి.ఇ.టీ స్టూడెంట్స్, అనెంప్లాయిడ్ పి.ఇటీస్ ట్రైనింగు అయినవాళ్ళు హంగర్ స్ట్రయిక్ చేస్తున్నారని ప్రభుత్వ దృష్టికి మెమోరాండం ఇచ్చుకున్నారు. సంజీవయ్య స్టాట్యూనికి పూలమాల వేయడానికి వెళ్ళినపుడు ముఖ్యమంత్రిగారి మీద ఘెరావో చేశారు. పికెటింగు చేసారు. ఇవన్నీ చేసినప్పుడుకూడా, ఏ మీటింగు దగ్గరకు వెళ్ళినా మీ మీద చాలా సానుభూతి ఉంది అని చెబుతున్నారు. ప్రభుత్వం స్పోర్ట్స్‌ను చాలా ఎంకరేజ్‌మెంటు చేస్తున్నాము. ప్రతి స్కూల్‌లో చేస్తున్నాము అన్నారు. మన ప్రధానమంత్రిగారు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే ఈ స్టూడెంట్స్‌కు స్పోర్ట్సు కొరకు స్పెషల్‌గా ఫండ్సు కేటాయించాము, ప్రత్యేకమైన రెసిడెన్షియల్ స్కూల్సు పెడుతున్నాము. దానిలో ఫ్రీ బోర్డింగు. ఫ్రీ లాడ్జింగు ఈ స్పోర్ట్సుమన్‌కు చేసామని చెబుతూ, ఇంకొకవైపు స్టూడెంట్సుకు ట్రెయినింగు చిన్న తనంలో నుంచే ఇవ్వాలని చెబుతూ, ఈ రకంగా టీచర్సను పోస్టైడ్ చేయకుండా ట్రెయినింగు అయిన వాళ్ళను అనెంప్లాయిడ్‌గా వుంచి. మనం ఇష్యూ చేసిన జీ.ఓ.ను మేనమ పాటించకుండా ఉండడం వల్ల ఈ రోజు 1800 మంది పి.ఇ.టీ టీచర్

పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అది ఒక్కటే కాకుండా కాలేజెస్‌లో ఉస్మానియా యూనివర్శిటీలాంటి యూనివర్శిటీలలో ఎన్నో పోస్టులు ఖాళీగా ఉన్నాము. వీటిని ఫిలప్ చేయకుండా, మేము చూస్తామంటూ సంవత్సరాలు గడుపుతున్నారు కానీ పోస్టులు మాత్రం నింపడంలేదు. వీటిని ఎన్ని రోజులలో మీరు పూర్తిచేస్తారు? మీరు ఇంతకుముందు చెప్పినట్లుగా ఈ యొక్క రూల్ 74 ప్రకారం మీరు వెంటనే ఈ ఎకడమిక్ ఇయర్ స్టార్టింగు లోపలే ఉన్న ఖాళీలను ఫిలప్ చేస్తారా లేదా? అదే రకంగా మన పరిధిలో లేనటువంటి యూనివర్శిటీస్ మిగతా కాలేజెస్‌లో ఉండే ఫిజికల్ ఎడ్యుకేషను పోస్టులను, పి.డి పోస్టులను ఎప్పుడు ఫిలప్ చేస్తారు? దానికొరకు మీరు తీసుకునే యాక్షన్ ఏమిటి?.

10-30a m. శ్రీ సి.హెచ్. సాంబు(చీరాల):—అధ్యక్షా, జూనియర్ కాలేజీలు, సీనియర్ కాలేజీలు, డిగ్రీ కళాశాలలు మన రాష్ట్రంలో ఎన్నో వున్నాయి. ప్రతి సంవత్సరం ఈ కాలేజీల నుంచి వందలకొలది విద్యార్థులు డిగ్రీ తీసుకుని బైటకు వస్తున్నారు. కానీ ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన వారు ప్రతి సంవత్సరం చాలా తక్కువ సంఖ్యలో పాసై బయటకు రావడం జరుగుతున్నది. ఈ ఫిజికల్ ఎడ్యుకేషనుకు సంబంధించిన కాలేజీలు రెండే రెండు మనరాష్ట్రంలో వున్నాయి. అవి ఒకటి హైద్రాబాద్‌లో, రెండవది ఏలూరులో వున్నాయి. ఈ కాలేజీలలో సంవత్సరానికి 100, 150 మందికన్నా ఎక్కువ మంది డిగ్రీలు తీసుకొని రావడంజరగదు. ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న మన రాష్ట్రప్రభుత్వం ఈ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు డైరెక్టర్ల విషయంలో చాలా జాప్యం చేస్తూవుంది. ఈ రోజున వాళ్ళకోర్కెలు కూడా చాలా సామ్యమైనవి. హైస్కూల్స్‌లో ప్రతి 500 మంది విద్యార్థులకు ఒక ఫిజికల్ డైరెక్టర్‌ను, ఫిజికల్ ఎడ్యుకేషను టీచరును వేసినట్లయితే అన్ ఎంప్లాయ్ మెంటు ప్రాబ్లమ్ పూర్తిగా సాల్వ్ అవుతుంది. అంతేకాకుండా రెసిడెన్షియల్ స్కూళ్ళలోవున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఇతర టీచర్ల స్కేల్సుతో పోల్చితే వీళ్ళ స్కేల్సు చాలా తక్కువగా వున్నవి. వాళ్ళు కూడా ఇంటర్మీడియట్ పాసై, ఫిజికల్ ఎడ్యుకేషను డిప్లమా చేసిన వాళ్ళే కనుక వాళ్ళ స్కేల్సుకూడా సమానం చేయమని ప్రార్థిస్తున్నాను తెలంగాణా ప్రాంతంలో ఈ ఫిజికల్ ఎడ్యుకేషనుకు సంబంధించిన విద్యార్థులు చాలామంది నిరుద్యోగులుగా మిగిలిపోయారు. మన ఎలిమెంటరీ స్కూళ్ళలో, జిల్లా పరిషత్ స్కూళ్ళలో, మునిసిపల్ స్కూళ్ళలో ఈ ఫిజికల్ ఎడ్యుకేషను టీచర్సును అపాయింట్ చేయడంలో జాప్యం చేయకుండా వుంటే నిరుద్యోగ సమస్య పూర్తిగా సాల్వ్ అవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి (నెల్లూరు) :— ఫిజికల్ ఎడ్యుకేషను ట్రెయినింగు పాసై వుద్యోగాలు లేనివారంతా స్ట్రయిక్ చేయడం, సెక్రటేరియట్ ముందే నిరాహార దీక్షలు చేస్తూ ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయడం, మార్చి 5వ తేదీ నుంచి జరుగుతున్నది. ప్రభుత్వం వాళ్ళకు కావలసిన వసతులు కలుగజేయడం లేదు. ఈ రోజు 400 మంది విద్యార్థులకు ఒక ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ వుండాలని ప్రభుత్వ రూల్స్‌లో కూడా వున్నది. కానీ ఈ రోజు 1000 మంది విద్యార్థులకు కూడా ఒక టీచర్‌లేని పరిస్థితి వున్నది. మొత్తంమీద మన రాష్ట్రంలో ఈ ఎడ్యుకేషన్ రూల్సు పాటిస్తే ఖచ్చితంగా దాదాపు 1500 నుంచి 1600 వుద్యోగాల వరకు పూర్తిచేయడానికి అవకాశంవున్నది. కానీ ఈ రోజువరకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నట్లు కనపడడం లేదు. ఈ ఫిజికల్ ఎడ్యుకేషను టీచర్లకు 1958 నుంచి 1978 వరకు ఏ విధంగా వాళ్ళ పేస్కేల్స్‌లో డిఫరెన్సు వచ్చిందో ఒకసారి మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. 1958లో గ్రేడ్ "టు" తెలుగు పండిట్లకు గ్రేడ్ "టు" పి.ఇ.టీలకు సమానమైన స్కేల్సు వుండేవి. తరువాత 1978వ సంవత్సరం వచ్చేటప్పటికి గ్రేడ్ "టు" తెలుగు పండిట్లకన్నా పి.ఇ.టిల స్కేలు తగ్గినది. ఈ రీ గ్రూపింగ్ సిస్టమ్‌లో పి.ఇ.టిలకు వాస్తవంగా చాలా అన్యాయం జరిగిందని మాత్రం మనవిచేస్తున్నాను. గ్రేడు "టు"లో వున్న తెలుగు పండిట్లు, గ్రేడ్ "వన్" క్వాలిఫై అయితే వారికి మాత్రం గ్రేడు "వన్" స్కేల్ ఇవ్వమన్నారు. అదే పి.ఇ.టీలకు మాత్రం గ్రేడు "టు"లో పని చేస్తున్నప్పుడు గ్రేడు "వన్"లో వాళ్ళు క్వాలిఫై అయివుంటే మాత్రం వాళ్ళకు ఆ పేస్కేల్సు వర్తించవన్నారు. మన ప్రభుత్వం ఇంతవరకు దానిమీద చర్యతీసుకోలేదు. కర్నాటకలో దాదాపు 14 నుంచి 15 వరకు, పి.యి.టీ ట్రెయినింగు కాలేజీలు వుంటే అక్కడ వాళ్ళకు పెద్దగా అన్ ఎంప్లాయ్‌మెంటు ప్రాబ్లమ్ లేక ప్రతి సంవత్సరం పాసయిన వారికందరికి ఆ ప్రభుత్వం వుద్యోగాలు కల్పిస్తూవున్నది. కానీ మన రాష్ట్రంలో వున్నవి, రెండేరెండు కాలేజీలు. ఈ రెండు కాలేజీలలో పాసయిన విద్యార్థులకే వుద్యోగాలు ప్రొవైడు చేయలేకపోతున్నామంటే చాలా విచారించదగ్గ విషయం ఈ పేస్కేల్సులో, రీ గ్రూపింగులో పి.ఇ.టీలకు ఎలాంటి అన్యాయం జరగకుండా, వాళ్ళకు తప్పకుండా న్యాయం చేకూర్చడానికి ప్రభుత్వం త్వరగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

Sri P. Ananda Gajapathi Raju :— Various points were raised and I will answer those points. First of all, the hunger-Strike of

the P. E. T. people has been since called off because they have been assured that their problems will be looked into. First thing is 16,000 posts have been created this year. Some posts have not been filled up. There is a proposal and it is being worked out. Therefore, they have called off the strike with this assurance. Secondly. vacancies in the Junior Colleges and University Colleges will also be....

Sri M. Omkar : When was the strike called off ?

Sri P. Ananda Gajapathi Raju : Two days back. They came and informed me. I told them that definitely we will fill up the vacancies as expeditiously as possible. Regarding pay scales, let me bring to your notice that they have got advantage by re-grouping and every teacher has gone up at the fixation. Regarding pay scales, I may bring to your notice that we will discuss and try to our level best to see that they are solved.

Sri S. Jaipal Reddy : Our Minister for Education has become a Minister for looking into the problems. On every point, he said, he has agreed to look into the matter. He might have agreed to look into the matter but when he comes to the House, I thought the Minister would come prepared with more specific answer. Looking into the problem, that does not tantamount to an assurance: I want the Minister to be little more specific.

Sri P. Ananda Gajapathi Raju : Sir, we cannot look around the matter to look into the matter and that is why we are not looking around. P. E. T. agitation members were assured that their problems would be looked into and examined. And they have called off the strike.

Sri M. Omkar : May we be assured that their agitation will not be restarted ?

Sri P. Ananda Gajapathi Raju : I hope so.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు : మామూలు టీచర్లు అయితే పరీక్షలు బాయ్‌కాట్ చేస్తామంటే మంత్రిగారు బాధపడి, భయపడి, వెంటనే వాళ్ళతో మాట్లాడ డానికి ప్రయత్నం చేస్తారు. ఇప్పుడు పి.ఇ.టి.లు బాయ్‌కాట్ చేయడానికి ఏమీ లేదు. అందువలన అంత ప్రాధాన్యతగా తీసుకోవడు. వాళ్ళ ఇష్యూస్ రెండు రకాలుగా వున్నాయి. దోక్ హౌ ఆర్ ఇన్ పర్కిన్స్, దోక్ హౌ ఆర్ ఇన్ రిక్రూట్‌మెంట్.

అందువలన ఈ రెండు సెక్షన్స్ వారి ప్రాబ్లమ్స్‌ను సానుభూతితో పరిశీలించి, వీలైనంత త్వరలో మంత్రిగారు వారి సమస్యలను పరిష్కారం చేసి ఆ సంతోష వార్త రభకు తెలియజేస్తారని నమ్ముతున్నాము.

Sri P. Ananda Gajapathi Raju: We will examine.

శ్రీ కె. మృత్యుంజయం ; స్పెషల్ టీచర్స్ పోస్ట్సులో పి. ఇ. టి. లను వేస్తామన్నారు. స్పెషల్ టీచర్స్ పోస్ట్స్ ఎన్ని వున్నాయి ? కొన్ని జిల్లాల్లో ఫిల్ అప్ అయివుండవచ్చు. కొన్ని జిల్లాల్లో ఖాళీలు వుండవచ్చు. మరల ఆందోళనకు పోకుండా నిర్ణయాలు తీసుకోవాలి. వీరు ఆందోళనకు పోయే ప్రమాదముందని గత సంవత్సరం జూన్‌లో ముఖ్యమంత్రిగారికి తెలిపితే 'In the meanwhile, I am sure they will not resort to any kind of agitation'' అని ముఖ్యమంత్రిగారు మాకు వ్రాశారు. ఇంతవరకు ఏమీ కాలేదు. వీటిని ఎప్పటిలోగా ఫిల్ అప్ చేస్తారు ? అసలు ఎన్ని ఖాళీలు వున్నాయి ?

Sri P. Ananda Gajapathi Raju : There are two issues involved in this. One is filling up of vacancies second is creating fresh posts. Regarding filling up of the vacancies as per 74 mentioned by the Hon. Member, we will try our best as per the norms laid down. Regarding creation of new posts, there are some 16,000 posts and some seems to be vacant. We will try our best to adjust.

Sri K Mruthyunjayam : How many posts are vacant and by what time he hopes to fill them up ?

Sri P. Ananda Gajapathi Raju : As soon as possible.

Sri D. Sreepada Rao (Manchali) : What does he mean by saying 'as soon as possible.' Let the Minister specifically fix up a date.

Sri P. Ananda Gajapathi Raju : As soon as possible.

re : Demand to take over of the Arts & Science College at Kamareddy by the Govt.

re : Misappropriation of laks of rupees In Chenna samudram Society of Venkatagiri Taluk, Nellore District.

Sri P. Ananda Gajapathi Raju : A combined representation was made by the teaching and non-teaching staff of the college on 8-8-1983 requesting the take over of the college. Earlier, the staff met the Chief Minister in the month of February, 1983 and August, 1983 and submitted a detailed memorandum to the Government to take over the college. The local M L.A., Sri P. Gangaiah along with all the remaining MLAs., of Nizamabad District, met the Chief Minister and requested him to take over the college. The Special Officer and District Collector was requested in letter dated 24-8-83 to examine the various issues connected with the take-over in consultation with the Regional Joint Director of Higher Education, Warangal and to submit the proposal to the Government as to how best the college can be managed with or without take over and financial implications involved.

The Special Officer of this collage has also reported that this institution has nearly 230 acres of land on the National Highway No. 7 and it owns assets worth Rs. 4.00 crores according to any rough and ready estimates, inclusive of the cost of landed property and she, therefore, requested the Government to take over this institution immediately.

The Director of Higher Education requested the Collector & Special Officer to furnish information relating to the Assets and liabilities position and additional financial committment, if the college is taken over by the Government. A team of two Auditors was sent on 28-2-1984 to the college to ascertain the assets and liabilities position. The report of the Special Offieer, and the Auditors' reports are awaited in this regard. Government would consider the issue of take over of the college on receipt of these reports.

శ్రీ కె. మృత్యుంజయం : ఈ కాలేజీని ప్రభుత్వం వెంటనే తీసుకొంటామనే ప్రకటన ఈ సభాముఖంగా చేస్తారా ?

Sri P. Ananda Gajapathi Raju; As mentioned earlier, the report of the Special Officer and the Auditor's reports regarding the assets and liabilities are still awaited. Once they are received, the Government would consider and a decision will be taken.

There is a feeling that the assets are to the extent of Rs. 4 crores but these are market value assessments. What we are looking for is book value. There is difference between market value and book value. That is why a team of two audits was sent to ascertain the assets and liabilities position. On the basis of that we will take a decision.

శ్రీ కె. మృత్యుంజయం : ఏ ప్రైవేటు కాలేజీకి లేనంత ఆస్తి ఈ కాలేజీకి వుంది. ఫార్మాలిటీస్ అన్నీ పూర్తి అయిన తరువాత ఈ కాలేజీని టేక్ ఓవర్ చేస్తామని ఈ సభాముఖంగా హామీ యిస్తారా ? అక్కడ ప్రజలు ఆందోళన చేస్తు న్నారు. ఇది ఈ సంవత్సరానికి పరిమితమైన విషయం కాదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ : ఇది కాలింగ్ అటెన్షన్. పాయింట్ అనగంకి

శ్రీ ఎం. రామకృష్ణారావు : క్వశ్చన్ వేయాలి. డిబేటు చేయవద్దుఅంటారు మీరు. అలాంటపుడు క్వశ్చన్‌కి సూటిగా ఆన్సర్ చెప్పించాలి. అసెట్స్ అండ్ లయబిలిటీస్ తెలినతరువాత ఈ కాలేజీని టేక్ ఓవర్ చేసే ప్రపోజల్ ప్రభుత్వం దగ్గర వుందా లేదా ?

Sri P. Ananda Gajapathi Raju : There is a proposal to take over this college. Secondly, we are waiting for the auditors' report and the report of the Special Officer. Once these reports are received they will be examined and a decision will be taken. According to the Collectors estimate the assets are to the extent of Rs. 4 crores, which is market value. We want to know the book value of the institution besides the liabilities.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఈ విషయంమీద ప్రతిపక్షనాయకులతో సమావేశము జరిపినపుడు ముఖ్యమంత్రిగారు ఈ కాలేజీని తీసుకొనడానికి సూత్రప్రాయంగా అంగీకరించినట్లు చెప్పినమాట విద్యామంత్రిగారి దృష్టికి వచ్చినదా ? ఈ కాలేజీని తీసుకొనే ప్రాసెస్ వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమయ్యేలోపల పూర్తి చేస్తారా ? ఇంకా టైమువుంది కనుక పూర్తి చేస్తారా ?

Sri P. Ananda Gajapathi Raju ; That is why I said there is a proposal to take over. Secondly, the auditors team went on 28-2-1984. We will get the report, as soon as possible, and we will take a decision very shortly in the matter.

శ్రీ ఎం. ఎం. జె. థామస్‌చౌదరి (ఒబ్బిపల్లి) : ఒకవేళ స్పెషల్ ఆఫీసర్ రిపోర్టు డిఫర్ అయితే ఏవిధంగా నిర్ణయం తీసుకొంటారు ? ఈ కాలేజీని టేక్ ఓవర్ చేస్తామని ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చారు. దానిగురించి ఏమిచెబుతారు ?

Sri P. Ananda Gajapathi Raju : I just mentioned that there is a proposal to take over this college. That I agree. But there is a particular procedure in taking over. You cannot just take over without following the procedure. You have to verify their assets and liabilities. An auditors team was sent and the Speciai Officer was also asked to give his report. Once they come, we will take a decision.

శ్రీ కె. జానారెడ్డి : చన్నసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘ కార్యకలాపాలు గురించి చట్టపరమైన తనిఖీ జరుపవలసినదిగా గూడూరులోని డివిజనలు సహకారశాఖ అధికారి 24-10-1983 తేదీనాటి తన ప్రొసీడింగులద్వారా ఉత్తరువు చేశారు. ఆ తనిఖీ 12-3-84 న పూర్తి అయింది. తనిఖీ అధికారి నివేదికను సమర్పించవలసి ఉంది. అయితే; మాజీ అధ్యక్షుడు రూ. 1.10 లక్షల మొత్తాన్ని దుర్వినియోగం చేసినట్లు తాత్కాలిక నివేదికలో తెలిపారు. ఆయన అధ్యక్షుడుగా ఉన్న మేనేజింగు కమిటీ కాలపరిమితి 5-3-1977 న ముగిసింది. తనిఖీ అధికారి నివేదికను సమర్పించిన తరువాత దుర్వినియోగం చేసిన మొత్తమెంతో తెలుస్తుంది. తనిఖీ నివేదిక అందినమీదట చర్య తీసుకునే విషయం ఉత్పన్నమవుతుంది. ఆ నివేదికను త్వరలోనే సమర్పిస్తారని ఆశించడమయింది.

శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి (వెంకటగిరి): డబ్బు దుర్వినియోగం కాకుండా చూడటానికి ప్రభుత్వం తరఫున పెయిడ్ సెక్రటరి వున్నాడా లేడా ? ప్రతి లార్జ్ స్కేల్ సొసైటీలో పెయిడ్ సెక్రటరి వుంటాడుకదా, అయన వున్నప్పుడు లక్షా 70 వేల రూపాయలు ఎలా దుర్వినియోగం అయింది ? బ్యాంకి ఇన్స్‌పెక్టర్ ఏమి చేస్తున్నారు? బ్యాంకు బ్రాంచి వెంకటగిరిలో వున్నది, బ్యాంకువారు ఏమిచేస్తున్నారు? ఎసంబ్లీలో అడిగేవరకూ మా దృష్టికి రాలేదని మంత్రిగారు చెప్పడం దురదృష్టం ఇప్పుడున్న ప్రెసిడెంటు కుమ్మక్కు అయి రికార్డ్సు దాచిపెట్టినమాట వాస్తవమా ? క్రొత్త ప్రెసిడెంటు ఎందుకు రిపోర్టు చేయలేదు ? ఆయనకు పాత ప్రెసిడెంటుకు సంబంధం వున్నదా ? ఒకేవర్గానికి చెందినవారని విషయం దాచిపెట్టారా? ఈ సొసైటీని లిక్విడేట్ చేసి ఆఫీసరుకు అప్పగిస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఇది ఇంతకుముందు 20-3-1978 న విచారణ చేయడం జరిగింది. ఆనాడు విచారణలో కేవలం 16239 రూపాయల 65 పైసలు ఆయన మిస్‌ఎప్రోప్రియేట్ చేసినట్లు తేలింది. 1978 లోనె సర్చార్జి ఇష్యూ చేయబడి 83 వరకూ కూడా వసూలు చేయకుండా వుంది. ఇది నా దృష్టికి వచ్చినవెంటనే 11-11-83 న వసూలు చేయటానికి ఏర్పాటుచేసి రెవెన్యూ రికవరి ప్రొసీజర్ క్రింద కలెక్టరును వసూలు చేయవలసిందని ఆదేశించడం జరిగింది. వసూలుకు వెళ్ళిన సమయం లోనే మెంబర్స్ సంతకాలు ఫోర్జరిచేసి అప్పులు తీసుకున్నట్లుకూడా అనుమానం వచ్చి తిరిగి విచారణ 24-10-83 లో చేయించగా లక్ష పదివేల 471 రూపాయలు 67 పైసలు మించి వున్నట్లు తాత్కాలిక రిపోర్టు ఇవ్వబడింది. ఇప్పుడు ఆ పూర్తి మొత్తం వసూలు చేయడానికి చర్యలు తీసుకుంటాము. ఇది 77లో వున్న కమిటి ఆధ్వర్యం క్రిందనే మిస్‌ఎప్రోప్రియేషన్ జరిగినట్లు తేలింది. ప్రస్తుతంవున్న మేనేజిమెంటుకు సంబంధంవుండి. దాచిపెడితే ఇది బయటికే వచ్చేదికాదు. అయినా ప్రస్తుతంవున్న మేనేజిమెంటు వారినికూడా గమనించి తగినచర్య తీసుకోటానికి, డబ్బు రాబట్టటానికి ప్రయత్నిస్తాము.

శ్రీ ఎమ్. కాశిరెడ్డి : ఇది ఒక వ్యక్తికి చెందిన జేబు సంస్థగా మారింది. కోపరేటివ్ సంస్థలే ప్రజలకు సహాయం చేయకుండా డబ్బు స్వాహా చేసేవిగా వున్నాయి. కనుక వీటిని రద్దుచేసి కొత్త విధానం ఏదైనా ప్రవేశపెట్టటానికి ఆలోచిస్తారా ? ఈ సొసైటిపై విచారణ జరిపి దోషులను ప్రాసిక్యూట్ చేస్తారా ?

శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి : మంత్రిగారు పాత ప్రెసిడెంటు కాలంలో దుర్వినియోగం అయింది, కొత్త ప్రెసిడెంటుకు సంబంధం వుందో లేదో తెలియదని అన్నారు. ప్రతిసంవత్సరం వసూళ్ళు వున్నాయో లేదో తెలుసుకున్నారా ? పాత రసీదులు వెరిఫై చేస్తే తెలుస్తుంది. పాత ప్రెసిడెంటు గుమాస్తాయే కొత్త ప్రెసిడెంటు. అతనికి చదువురాదు. పాత ప్రెసిడెంటుకు ఇతను బినామీ అవుతున్నాడు. దీనిని లిక్విడేట్ చేస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి : లిక్విడేషన్‌వేరు, సూపర్‌సీడ్ చేయడం వేరు. ఆస్థులకంటే అప్పులు ఎక్కువ అయినప్పుడు, ఫంక్షన్ చేయలేని పరిస్థితిలో వున్నప్పుడు లిక్విడేట్ చేయడం జరుగుతుంది. మేనేజిమెంట్ కమిటీలో అవకతవకలు జరిగితే సూపర్‌సీడ్‌చేసి రెస్పాన్సిబిలిటి ఫిక్స్‌చేసి డబ్బు వసూలుచేయడం జరుగుతుంది. ఇప్పుడున్న కమిటీలోకూడా అవకతవకలున్నాయేమో విచారణ జరిపించి చర్య తీసుకుంటాము. ఆలస్యం చేసిన అధికారులమీదకూడా చర్య తీసుకుంటాము.

Papers Laid on the table
re : Amendment to the A. P. Cosoperative Societies Rules. 1964.
re : Annual financial statemen (Budget) for 1984-85 demands for Grants

Sri K. Jana Reddy : Sir, I beg to lay on the Table a copy of the amendment to the Andhra Pradesh Co-operative Societies Rules, 1964 issued in G. O. Ms. No. 32. Food and Agriculture (Coop.IV) Department dated 25-1-1984 and published in Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette dated: 28-1-1984, as required under sub-section (2) of section 130 of the Andhra Pradesh Cooperative Societies Act, 1964.

re : Notification containing the A.P. Municipalities (Appointment of Drivers and Public Health Maistries) Adhoc Rules, 1983.

Sri Y. Ramakrishnudu : Sir, I beg to lay on the Table a copy of the notification containing the Andhra Pradesh Municipalities (Appointment of Drivers and Public Health Maistries) Adhoc Rules 1983 issued in G. O. Ms. No. 822, HMA & UD (MA) Dated: 17-12-1983, as required under sub-section (4) of Section 326 of the Andhra Pradesh Municipalities Act, 1965.

Mr. Dy. Speaker ; Papers laid on the Table.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1984-85 DEMANDS FOR GRANTS

Administration of Religious Endowments
Commercial Taxes Administration
Political and other Pensions
Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions.
District Administration
Land Revenue Department
Stamps and Registration
Relief on Account of Natural Calamities.
Relief and Rehabilitation
Excise Administration

Sri Nallapareddy Srinivasul Reddy : Sir, On behals of the Chief Minister, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 1,39,22,000 under Demand No. XXXII Administration of Religious Endowments."

Mr. Deputy Speaker : Demand moved.

Sri Nallapareddy Srinivasulu Reddy : Sir, On behalf of the Finance Minister, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 11,43,02,000 under Demand No. X-I Commercial Taxes Administration."

"That the Government be granted a sum not exceeding Rs· 3.36,67.000 Under Demand No. XIX Political ond other Pensions."

"That the Government be granted a sum not exceeding Rs. 46,66,95,900 under Demand No. L Compensations and Assignments to Lccal Bodies and Panchayat Raj Institutions."

Mr. Deputy Speaker : The Demands movəd.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు కూడా డిమాండ్స్ మూవ్ చేసేటప్పుడైనా హౌస్‌లో లేకపోతే ఎలా ?

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి : ముఖ్యమంత్రిగారు కౌన్సిల్‌లో వున్నారు. ఆర్థిక మంత్రిగారు స్పీకర్‌గారి పర్మిషన్ తీసుకుని వెళ్ళారు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు : ఎక్స్‌ట్రార్డినరీ పరిస్థితులలో హౌస్‌లో లేనప్పుడు వారితరఫున ప్రభుత్వంయొక్క జాయింటు రెస్పాన్సిబిలిటీ వుందిగాబట్టి యింకొక మంత్రిగారు ఏదైనా విషయం వచ్చినప్పుడు సందర్భాన్నిబట్టి చెప్పడం వేరు. సంవత్సరానికి ఒకసారి డిమాండ్సు మూవ్ చేస్తారు. రోజూ చేయబడదా అది మూవ్ చేసేప్పుడు దానిమీద డిస్కషను జరిగేప్పుడుకూడ సంబంధిత మంత్రిగారు లేకుండా అనుమతి తీసుకొనిపోయారంటే ఎక్కడికి పోయారు ? మంత్రిగారు సభలో లేకపోతే ఏ కారణాలవల్ల ఎందుకు వెళ్ళారో ఆ విషయం స్పీకరుగారు సభకు తెలియజేయవలసిన అవసరం వుందని లాస్ట్ టైము చెప్పడం జరిగింది. What happened to the Financə Minister ? కనీసం తమరు హౌస్ గౌరవాన్ని కాపాడడానికి ప్రయత్నించేయండి.లేకపోతే ఒకమంత్రిగారినేఅన్ని డిమాండ్సు మూవ్ చేయమని చెప్పండి. సరిపోతుంది.

మిస్టరు డిప్యూటీ స్పీకరు : డిస్కషన్ టైములో వారు వుండేట్లు చూస్తాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు : అంతవరకు హామీ యిచ్చారు అది ఎంత వరకు నెరవేరుతుందో తరువాత విషయం అనుకోండి. రెండవది, డిమాండ్సు మూవ్ చేసేప్పుడు కూడ ఒరిజినల్ మూవర్ చేతనే మూవ్ చేయించండి.

Sri P. Mahendranath ; Sir I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 44,22,55,000 under Demand No. VI--District Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 7,47,89,000 under Demand No. VII- - Land Revenue Department."

"That the Government be granted a sum not exceeding Rs. 5,38,75,800 under Demand No. VIII- -Stamps and Registration."

"That the Government be granted a sum not exceeding Rs. 11,58,00,000 under Demand No. XXX - Relief on Account of Natural Calamities."

"That the Government be granted a sum not exceeding Rs. 3,05,76,000 under Demand No. XXXI-Relief and Rehabilitation."

Mr. Dy. Speaker : The Demands moved.

Sri T. Jeevan Reddy : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 13,47,51,000 under Demand No. IX-Excise Administration."

Mr. Dy. Speaker ; The Deurand moved.

Sri N. Raghava Reddy : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 44,22,55,000/- for District Administration by Rs. 100/-

జిల్లాలో ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేయకుండా ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 44,22,55,000/- for District Administration by Rs. 100/-

నల్లగొండ నాగార్జున కాలేజి ఆవరణలోగల ప్రభుత్వ భూమిని ప్రయివేటు వ్యక్తులు విక్రయించి లక్షలు గడిస్తూ నిర్మాణాలు చేస్తున్నా ప్రభుత్వ ఆస్తిని కాపాడలేనిదానికి నిరసనగా

Sri Y. S. Rajasekhar Reddy : Sir, I beg to move

To reduce the allotment of Rs. 44,22,55,000/- for District Administration by Rs. 100/-

For delay tactics of the Dist. Administration particulary R.D.O. Markapur and Tahsildar Bestavaripet of Prakasam Dist. in allotting house site pattas to weaker sections: E. B. Cs of Bogole Afdhaveedu of Bestavaripet taluk and Siddavaram of Podili taluk.

Sri Indra Sena Reddy : Sir, I beg to move

To reduce the allotment of Rs. 44,22,55,000/- for District Administration by Rs. 100/-

అనంతపురం, చిత్తూరు జిల్లాల కలెక్టర్లను రాజకీయ నాయకుల ప్రమేయముద్వారా సంవత్సరము లోపల ట్రాన్స్‌ఫర్ చేయడానికి నిరసనగా

To reduce the allotment of Rs. 44,22,55,000/- for District Administration by Rs. 100/-

హయత్‌నగర్ తాలూకా ఆఫీసుకు శంఖుస్థాపనచేసి పునియాదుల వరకు త్రవ్వి పని ఆపుచేసినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 7,47,89,000/- for Land Revenue Department by Rs. 100/-

స్వాధీనపర్చుకున్న మిగులు భూములను భూమిలేని పేదలకు పంపకం చేయకుండా జాప్యం చేస్తున్నందుకు నిరసనగా

Dr. Y. S. Rajasekhar Reddy : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 7,47,89,000/-

For not taking action to evict unauthorised occupants of Government porombokes in Podili town of Prakasam District even though represented by people.

To reduce the allotment of Rs. 7,47, 89,000/-
for Land Revenue Department by Rs. 100/-

For not taking any interest to construct Tahsil Office at Bestavaripet taluk of Prakasam Dist.

To reduce the allotment of Rs. 7,47,89,000/- for Land Revenue Department by Rs. 100/-

For not attending the meeting of Samithi Social Welfare advi-ary Committee of Kanigiri and Podili even though the notices were served to the members by the Sub-Collector, Kandukur, sPrakasam Dist

To reduce the allotment of Rs. 7, 47,19,000/- for Land Revenue Department by Rs. 100/-

Against the policy of the Government for not taking up of land reforms and for its non implementation of distribution of surplus land to harijans or landless poor.

Sri K Nagarjuna Reddy : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 7,47,89,000/- for Land Revenue Department by Rs. 100/-

రైతులందరికి పట్టాపుస్తకాలు పంపిణీచేసి, వాటి ఆధారంగా ఋణ సౌకర్యాలు కలుగు వట్లు తగిన ఉత్తర్వులు ఇచ్చి అమలుపర్చుటలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 7,47,89,000/- for Land Revenue Department by Rs. 100/-

For giving incorrect statement on the policy of land revenue.

To reduce the allotment of Rs. 7,47,89,000/- for Land Revenue by Rs. 100/-

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా, ప్రతిపక్షంతో సమాలోచన చేయకుండా గ్రామాధి కారుల పదవులు రద్దుచేసిన ప్రభుత్వ అవివేక చర్యలకు నిరసనగా

Sri Mandali Venkata Krishna Rao : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 7,47,89,000/- for Land Revenue Department by Rs. 100/-

1977 ఉప్పెన-తుఫాను మెమోరియల్ నిర్మాణాలు పూర్తి చేయనందులకు

To reduce the allotment of Rs. 7,47,89.000/- for Land Revenue Department by Rs. 100/-

కృష్ణాజిల్లా దివితాలూకా నుండి పెదయాదర, రేవిన్యూ గ్రామాన్ని పరిపాలనా సౌలభ్యం కొరకు విడదీసి బందరు తాలూకాలో చేర్చుమని ప్రజలనుండి విజ్ఞప్తి వచ్చినా తగినచర్య గైకొననందుకు నిరసనగా

Sri Indra Sena Reddy : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 7,47,89,000/-
for Land Revenue Department by Rs. 100/-

తాలూకా, ఆర్. డి. వో. కలెక్టర్ ఆఫీసులలో లంచాలను అరికట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 7,47,89,000/-
for Land Revenue Department by Rs. 100/-

హైదరాబాదులోని ప్రభుత్వ భూములను ఆక్రమించినవారిపై చర్య తీసుకోవడంలో తెలుగుదేశం ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 7,47,89,000/-
for Land Revenue Department by Rs. 100/-

రాష్ట్రంలోని రైతులకు అందరికీ పాసు పుస్తకాలు అందజేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 7,47,89,000/-
for Land Revenue Department by Rs. 100/-

సరియైన వ్యవస్థను ఆలోచించకుండా, ఉన్నటువంటి గ్రామాధికారులను తొలగించినందుకు నిరసనగా

Sri N. Raghava Reddy : Sir I beg to move

To reduce the allotment of Rs. 5,38,75,800/-
for Stamps and Registration by Rs. 100/-

జిల్లా రిజిస్ట్రేషను ఆఫీసులలో జరుగుచున్న విపరీతమైన లంచగొండి విధానాన్ని అరికట్టలేనందుకు

Sri Mandali Venkata Krishna Rao : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 5,38,75,800/-
for Stamps and Registration by Rs. 100/-

కృష్ణాజిల్లాలో కొత్త తాలూకా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పక్కా భవనముల నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా

Sri Indrasena Reddy : Sir, I beg to move

To reduce the allotment of Rs. 5,38,75,800/-
for Stamps and Registration by Rs. 100/-

రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరుగుతున్న బహిరంగ అవినీతిని తెలుగుదేశం ప్రభుత్వం అరికట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 5,38, 75,800/-

for Stamps and Registration by Rs. 100/-

భూములు కొన్న తర్వాత రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్ట్రేషను చేసుకున్న తర్వాత కూడా పాణీ కాగితాలలో 16వ కాలం నుండి ఒకటవ కాలానికి తేవడానికి ఆలస్యము జరుపుతూ లంచాలు తీసుకుంటున్నందుకు నిరసనగా

Sri A. Madam Mohan : Sir, I big to move

To reduce the allotment of Rs. 13,47,61,000/-
for Excise Administration by Rs. 100/-

గీతకార్మికులకు భీమాసౌకర్యం కలిగించి, వారి సంక్షేమానికి తగిన పథకం చేపట్టనందుకు నిరసనగా

Sri Md. Rajab Ali : Sir, I beg to move

To reduce the allotment of Rs. 13,47,61,000/-
for Excise Administration by Rs. 100/-

మునిసిపల్ పట్టణాలకు చుట్టు, 4 కిలోమీటర్లలో వున్న సహకార సంఘాలను రద్దు చేసి ఆ దుకాణాలను కాంట్రాక్టర్లకు కట్టబెట్టిన విధానం కల్లు కంట్రాక్టర్లకే లాభం చేకూరిన పదరు విధానానికి నిరసనగా

To reduce the allotment of Rs. 13,47,61,000/-
for Excise Administration by Rs. 100/-

కల్లు కంట్రాక్టర్ల వారిని తొలగించి గీత కార్మికులకు, గీతవృత్తికి రక్షణ కల్పిస్తానని వాగ్దానం చేసిన తెలుగుదేశం ప్రభుత్వం అమలు జరుపనందుకు నిరసనగా

Sri N. Raghava Reddy : Sir, I beg to move

To reduce the allotment of Rs. 13,47,61,000/-
for Excise Administration by Rs. 100/-

రోజుకు మూడుసార్లు చెట్లు ఎక్కి దిగుతున్న సందర్భంలో గీత కార్మికులు చెట్ల నుండి పడి చనిపోయి, వికలాంగులైన సందర్భంలో చనిపోయిన వారికి 10 వేలు వికలాంగులైన వారికి ఐదువేలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వనిదానికి నిరసనగా

To reduce the allotment of Rs. 13,47,61,000 -
for Exoise and Admistration by Rs. 100/-

త్రివిధ పన్నులు రద్దుచేసి చెట్టుకు ఇంత అని నిర్ణయించి నేరుగా గీసేవానికే చెట్టు ఇవ్వనిదానికి నిరసనగా

To reduce the allotment of Rs. 13,47, 61,000/-
for Excise Administration by Rs. 100/-

టి.సి.ఎస్., టి.ఎఫ్.టి., లకు 5 సంవత్సరాలు ఉన్న లైసెన్సులను సంవత్సరానికి తగ్గించి తిరిగి పెంచుటకు చర్యలు తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 13,47,61,000/-
for Excise Administration by Rs. 100/-

కల్లుగీతనుండి వచ్చే ఆదాయంలో 10 శాతం గీతకార్మికుల సంక్షేమానికి ఖర్చుపెట్టని దానికి నిరసనగా

Dr. Y. S. Rajasekhar Reddy : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 13,47,61,000/-
for Excise Administration by Rs. 100/-

For not providing any infrastructure facility such as accommo dation and vehicles to Excise Officers at Cumbum and Giddalur o Prakasam and hence the excise officials in-convence with excis contractors are harassing common public and allowing contractor to sell illicit arrack.

To reduce the allotment of Rs 13,47,61,000/-
for Excise Administration by Rs. 100/-

For not checking illicit sale of arrack by the contractors c cumbum and giddalur groups and taluks of Prakasam Dist.

To reduce the allotment of Rs. 13,47,61,000/-
for Excise Administration by Rs. 100/-

For not granting F. L. licence in Komorole of Giddalur talul Prakasam Dist. on a simple reason that the surpanch is against th applicants thereby causing loss of revenue to the exchequor.

Sri Indra Sena Reddy : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 13,47,61,000/-
for Excise Administration by Rs. 100/-

హైదరాబాదు నగరం మలక్‌పేట రైసుమిల్లు వెనకాలఉన్న సారాయిదుకాణం యొక్క లైసెన్సును రద్దుచేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 13,47,61,000/-
for Excise Administration by Rs. 100/-

మలక్‌పేటలోని హైద్రాబాదు దొంగసారాయి కల్లు దుకాణములను తీసివేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 13,47,61,000/-
for Excise Administration by Rs. 100/-

ఎక్సైజ్ డిపార్టుమెంటులో ఉన్న లంచగొండితనమును అరికట్టలేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 13,47,61,000/-
for Excise Administration by Rs. 100/-

సారాయి దుకాణములు బార్‌షాప్సుకు లైసెన్సులు ఇవ్వడములో ప్రభుత్వము పదే పదే వారికి అనుకూలముగా జి.వోలు ఇవ్వడానికి నిరసనగా

To reduce the allotment of Rs. 13,47,61,000/-
for Excise Administration by Rs. 100/-

ప్రాణాపాయమైనటువంటి మందులను కలిపి కల్లు సారా అమ్మేవారిని అరికట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 13,47,61,000/-
for Excise Administration by Rs. 100/-

గ్రూప్ వేలం పాటలను తీసివేయనందుకు నిరసనగా

Sri N. Raghava Reddy : Sir, I beg to move

To reduce the allotment of Rs. 11,43,02,000/-
for Commercial Taxes Administration by Rs. 100/-

బీర్ బిజినెస్‌ను అరికట్టి ఆదాయం పెంచుటకు అవసరమైన పూర్తి చర్యలు తీసుకోనందుకు నిరసనగా

Dr. Y. S. Rajasekhar Reddy : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 11,43,02,000/-
for Commercial Taxes Administration by Rs. 100/-

For non-functioning of commercial Department at Giddalur and Bestavaripet taluks of Prakasam District in checking and realising taxes especially cinema halls in those places even though complaints are lodged by the Surpanch of Bestavaripeta in respect of the theatre in that place.

Sri Indrasena Reddy : Sir, I beg to move

To reduce the ailotment of Rs. 11,43,02,000/-
for Commercial Taxes Administration by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వము కమ్మర్షియల్ టాక్సులు ఇదివరలో కలెక్టు చేసినంత శ్రద్ధాభక్తులతో టాక్సు కలెక్షన్ చేయనందుకు తదుపరి ప్రభుత్వానికి ఆదాయము బాగా తగ్గుతున్నందుకు నిరసనగా

Sri N. Raghava Reddy : Sir, I beg to move

To reduce the allotment of Rs. 3,36,67,000/-
for Political and other pensions by Rs. 100/-

వాస్తవంగా స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నవారికి ఎంతోమందికి ఇవ్వకుండా తప్పుడు సర్టిఫికేట్లతో పెన్షను పొందుచున్నదానికి అరికట్టనందుకు నిరసనగా

Sri Y. S. Rajasekhar Reddy : Sir, I beg to move

To reduce the allotment of Rs. 3,36,67,000/-
for Political and other pensions by Rs. 100/-

For not properly making payments to the old age pensioners in the Prakasam Dist. by the District Treasury Officer regularly.

To reduce the allotment of Rs. 3,36,67,000/-
for Political and other pensions by Rs. 100/-

స్వాతంత్ర్య సమరయోధులకు కేంద్రప్రభుత్వం పింఛను పెంచినా రాష్ట్రప్రభుత్వం పెంచనందుకు నిరసనగా

Sri N. Raghava Reddy : Sir, I beg to move

To reduce the allotment of Rs. 11,58,00,000/-
for Relief on Account of Natural Calamities by Rs. 100/-

ప్రతి సంవత్సరం రాష్ట్రం కరువులో తుఫానులో ఏదో ఒక ప్రకృతి వైపరీత్యానికి గురియగుచున్నప్పటికిని వాటిదృష్ట్యా తగినసహాయమందించుదినట్లు కేటాయించనిదానికి

Dr. Y. S. Rajasekhara Reddy ; Sir, I beg to move

To reduce the allotment of Rs. 11,58,00,000/-
for Relief on Account of Natural Calamities by Rs. 100/

వరదన్నపేట తాలూకాలో సంభవించిన అధిక వర్షాలవల్ల తెగిపోయిన రోడ్ వంతెనలు, ఇసుకమేటవేసినా ప్రభుత్వం పర్యటు ప్రారంభించనందుకు నిరసనగా

Sri G. Mukunda Reddy : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 11,58,00,000/-
for Relief on Account of Natural Calamities by Rs. 100/-

ఆగస్టు, అక్టోబరు, 1983లో వరదలవల్ల ఇసుకమేటలు, భూమికోతకు గురియైన రైతులంధరికి ప్రభుత్వ సబ్సిడీ ఇవ్వనందుకు నిరసనగా

Sri M. Jagannadham : Sir, I beg to move

To reduce the allotment of Rs. 11,58,00,000/-
for Relief on Account of Natural Calamities by Rs. 100/-

రాష్ట్రంలో ఆగష్టు, అక్టోబరులో వచ్చిన వరదలవల్ల ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు రోడ్సు వంతెనలు పునరుద్ధరించడానికి బలహీనవర్గాల ఇళ్ళు నష్టపోయిన వారికి కేంద్రప్రభుత్వము మొదట రు. 20 50 కోట్లు రెండవసారి, రు. 76.16 కోట్లు మొత్తం 96.70 కోట్లు ఇవ్వగా రాష్ట్రప్రభుత్వం పూర్తిగా వాడనందుకు నిరసనగా

Sri N. Indrasena Reddy : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 11,58,00,000/-
for Relief on Account of Natural Calamities by Rs. 100/-

వరదబాధితుల సహాయార్థం పేరిట వసూలుచేసిన డబ్బుకు లెక్క తెలుపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 11,58,00,000/-
for Relief on Account of Natural Calamities by Rs. 100/-

1983, ఆగష్టు, అక్టోబరు మాసాలలో వరద నష్టాలకు ఇసుకమేటలకు, నీటికోతకు గురిఅయినటువంటి రోడ్లు పొలాల పనులను ఇంతా చేపట్టనందుకు నిరసనగా

Sri A. Madam Mohan : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1,39,22,000/-
for Administration of Religious Endowments by Rs. 100/-

వక్ఫ్‌బోర్డు ఆస్తులకు రక్షణ కల్పించే ప్రభుత్వం షువనపల్లిలోని అంజుమాన్ మసీదు ఆస్తులను, దుర్వినియోగం చేస్తున్నవారిపై చర్య తీసుకోవడంలో విఫలమైనందుకు నిరసనగా

Sri Md. Rajab Ali : Sir, I beg to move

To reduce the allotment of Rs. 1,39,22,000/-
for Administration of Religious Endowments by Rs. 100/-

దేవాదాయ భూములను కౌలుదారీ చట్టాన్నుంచి మినహాయించి, వేలాదిమంది సాగుదార్లను బేదఖల్ చేయడానికి కావించిన ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా

Sri N. Raghava Reddy : Sir, I beg to move

To reduce the allotment of Rs. 1, 39,22,000/-
for Administration of Religious Endowments by Rs. 100/-

దేవాలయాల భూములను సాగుచేసే పేదలకు కౌలుదారిచట్టం వర్తించకుండా చేసినందుకు నిరసనగా

Dr. Y. S. Rajasekar Reddy : Sir, I beg to move

To reduce the allotment of Rs. 1,39,22,000/-
for Administration of Religious Endowments by Rs. 100/-

వివిధ దేవస్థానాలకు ధర్మకర్తల బోర్డు నియామకాలలో పక్షపాతంతో వ్యవహరించినందుకు నిరసనగా

Sri N. Indrasena Reddy : Sir, I beg to move

To reduce the allotment of Rs. 1,39,22,000/-
for Administration of Religious Endowments by Rs. 100/-

పవిత్ర దేవాలయాల భూములను పరిరక్షించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 1,39,22,000/-
for Administration of Religious Endowments by Rs. 100/-

శిల్పకళాశాలలోని విద్యార్థులకు సక్రమమైన భోజనాన్ని వ్యవస్థను పెట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 1,39,22,000/-
for Administration of Religious Endowments by Rs. 100/-

టెంపుల్ కమిటి వేయడంలో మంత్రుల ప్రమేయానికి నిరసనగా

Sri K. Nagarjuna Reddy : Sir, I beg to move

To reduce the allotment of Rs. 1.39,22,000/-
for Administration of Religious Endowments by Rs. 100/-

For indiscriminate appointments of Trust Boards in the State for various temples.

To reduce the allotment of Rs. 1,39,22,000/-
for Administration of Religious Endowments by Rs 100/-

For not properly maintaining the temple lands and collecting leeses.

Sri Md. Rajab Ali : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 46,66,95,900/-
for Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions by Rs. 100/-

గ్రామీణ నీటిసరఫరాకై ప్రాధాన్యమివ్వని ప్రభుత్వ విధానానికి నిరసనగా

To reduce the allotment of Rs. 46,66,95,900/-

for Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions by Rs. 100/-

జిల్లా పరిషత్తులు పంచాయతీ సమితులు విషయంలో సంకుచిత ప్రయోజనాలకై పాటుబడుతూ, బడుగు ఆర్డినెన్సుల ద్వారా దిగజారి అధికారదాహంలో వీటిని హస్తగతం చేసుకోవాలనే దురాలోచన విధానాలకు వ్యతిరేకంగా

Dr. Y. S. Rajasekhar Reddy ; Sir, I beg to move.

To reduce the allotment Rs. 46,66,95,900/-
for Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Insititutions by Rs. 100/:

మునిసిపాలిటీలకు గత సంవత్సరం గ్రాంట్లు యింతవరకు చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం ఉన్నందుకు నిరసనగా

Sri Mandali Venkatakrishna Rao : Sir, I beg to move

To reduce the allotment of Rs. 46,66,95,900/-
for Compensations and Assignments of Local Bodies and Panchayat Raj Institutions by Rs. 100/-

పంచాయతీరాజ్ సంస్థలకు ప్రభుత్వం గ్రాంట్లు యివ్వడంలో ఆలస్యంచేస్తున్నందుకు

To reduce the allotment of Rs. 46,66,95,900/-
for Compensations and Assignments of Local Bodies and Panchayat Raj Institutions by Rs. 100/-

ప్రభుత్వం తీసుకున్న భూములకు మార్కెటు రేటు ప్రకారం నష్టపరిహారం యివ్వనందుకు

Mr. Dy. Speaaer : The cut moving moved.

శ్రీ జె. ప్రసాదరావు (సత్తుపల్లి) : అధ్యక్షా. ఈరోజు 84-85వ సంవత్సరానికి రవాణాశాఖ మంత్రిగారు డిమాండును ప్రవేశపెట్టారు. రవాణశాఖ అన్నప్పుడు వెహికల్ ఇనస్పెక్టర్స్ ఆర్. టి. ఓ. మొట్టమొదట వస్తారు. కొద్దికాలం క్రింద రవాణశాఖలో టోకెన్స్ లేకుండా సి, బుక్స్ యివ్వాలని కొత్తగా ప్రవేశపెట్టారు. తరువాత దానిని మార్చుకొని టోకెన్స్ యిస్తామన్నారు. ఓనర్సు సి బుక్స్ కేరీ చేయాలని చెప్పారు. ప్రైవేటు ఓనర్సు - నాట్ కేరీర్సు - సి బుక్స్ కేరీచేయాలంటే ఎట్లా సాధ్యం ? "సి" బుక్స్ రెన్యూవల్స్ హైదరాబాదులో అయితే బ్యాంకుల్లో చేసుకోవచ్చు. అదేవిధంగా జిల్లాల్లో తాలూకాల్లో ఎక్కడైతే బ్యాంకు ఫెసిలిటీవుందో అక్కడకూడ అదేపద్ధతి పెడితే టాక్స్ ఎక్కువ వస్తుంది. ఆ వసతి కలగజేయండి. ప్రత్యేకంగా స్క్వాడ్స్ పెట్టి "సి" బుక్స్ కట్టడంలేదని కేసులు పెట్టడం లాంటివి అన్ని ఆ వసతి కలిగిస్తే లేకుండా పోతాయి. ఇక వెహికల్స్ బ్రేక్ చేసేప్పుడు కొత్త బండ్లను బ్రేక్ చేస్తున్నారు. కొద్దిగా డబ్బు ఎక్కువ యిచ్చినట్లయితే పాతవి కూడ బ్రేక్ చేస్తున్నారు. అట్లాగాకుండా ఒక నిర్దిష్టమైనటువంటి పద్ధతిని పెట్టండి. రూల్సు వున్నవిగాని వాటిని అమలుపర్చడంలేదు. ప్రత్యేకంగా పాతబండ్లకు కొద్దిరేటు ఎక్కువతప్ప కొత్తబండ్లకు పాతబండ్లకు తేడా చూపించడంలేదు. కొంతమంది ఓనర్సు బ్రేక్ చేసుకునేప్పుడు చాలా కండిషన్‌తో కొత్త ఇంజన్, కొత్తబాడీ, కలరింగ్‌వేసి సీట్సు బ్రహ్మాండంగా చేసిపెట్టినప్పుడు వాటిని బ్రేక్ చేస్తున్నారు. కొద్దిగా ఎక్కువడబ్బు యిస్తే పాతబండ్లనుకూడ బ్రేక్‌చేయడం జరుగుతున్నది. అలాంటి పరిస్థితుల్లో యాక్సిడెంట్సు జరుగుతున్నాయి. వరంగల్, ఖమ్మం, శ్రీకాకుళం జిల్లాల్లో ఈ టైప్ ఆఫ్ వెహికల్స్ వున్నవి. మంచివారిని కొత్తగా కమీషనర్‌గా వేశారు. వాటిమీద దృష్టివుండాలి. ఎంటైర్ అడ్మినిస్ట్రేషను రవాణా శాఖలో పైలెవలులో బాగా ఎస్టాబ్లిష్ చేశారు. కాని క్రింద లెవలులో చేయలేదు. కమీషనరు, ఎడిషనల్ కమీషనరు ఆర్.టి ఓ. లెవలులో ఎస్టాబ్లిష్‌మెంటు బాగుంది. క్రింద లెవలులో సరిగా వుండాలి. క్రింద లెవలులో సరిగా ఎస్టాబ్లిష్‌చేయకపోతే ఏ డిపార్టుమెంటు అయినాముందుకుపోదు, త్రుప్పు పడుతుందనిమనవిచేస్తున్నాను. అంతేగాకుండా ఈ డిపార్టుమెంటులో నెలకుఇన్ని కేసులు పెట్టాలనే టార్గెట్టు పెట్టుకున్నారు. దానిలో ప్రైవేటువారు డబ్బులు యిస్తారు. ఆర్.టి.సి. మీద కేసులు పెట్టినప్పుడు డబ్బులు యివ్వరు. ఆర్.టి.సి. అనేది ప్రభుత్వ పరంగావున్న కార్పొరేషను. ప్రతిరూటులో బస్సులు వేయాలని ఇక్కడ సభలో అందరు సభ్యులు కోరుతున్నారు. అటువంటి సమయములో ఆర్.టి.సి. బస్సులను వెహికల్ ఇనస్పెక్టర్సు హెరాస్ చేయడం ఓవర్ ట్రాఫిక్ వుందని కేసులుపెట్టడం జరుగుతున్నది. తప్పువుంటే చర్యతీసుకోవాలిగాని ప్రాసరనే హెరాస్‌చేసే కార్య

క్రమం చేయవద్దు. ప్రయివేటు వెహికల్స్‌ను ఎక్కువ కంట్రోలు చేయాలి. పోయిన సారి కూడా ఈ విషయం యీ సభలో చెప్పడం జరిగింది విజయవాడనుండి ఎన్నో రూట్సులో ప్రైవేటు వెహికల్స్ తిరుగుతున్నవి. అలాంటివాటిని కంట్రోలుచేసే అధికారం మనకులేదు. అవసరమైతే రూలును అమెండుచేసి చేయాలి అంటే దానికి సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాశాము తెచ్చుకుంటాము అన్నారు. ప్రతిదానికి ముఖ్య మంత్రిగారు చెప్పినట్లు సెంటరుమీద తోయకుండా మీ పరిధిలో ఎలా కంట్రోలు చేయగలుగుతారో చూడండి. పోతే ఎం. ఎల్. ఏ. లకు ఫ్రీ పాసులు వుండడంవల్ల ఆర్. టి. సి. బస్సుల్లోనే ప్రయాణం చేస్తారు. ప్రైవేటు బస్సులు లగ్జరీబస్సులు మంచి కండిషనులో వుండి ఎంతో బ్రహ్మాండంగా నడుస్తున్నవి, ఏర్‌కండిషన్‌తో వుంటున్నవి. మనం ఆ విధంగా ఎందుకు నడపలేకపోతున్నాము. ఆర్ టి సి బస్సుల మీద టాక్సు ఎక్కువ వుందా లేకపోతే వాటిమీద హెరాస్‌మెంటు ఎక్కువ వుందా కారణాలు ఏమిటీ అనేది క్షుణ్ణంగా పరిశీలించాలి. కమీషనరుగారు మెంబరు అనుకుంటాను. మంత్రిగారుకూడ వున్నారు, అవసరమైతే కొన్ని ఎగ్జంప్షన్స్ యిచ్చి అయినా తగిన ఫెసిలిటీస్ వారికి కల్పించాలని మనవిచేస్తున్నాను.

పోతే సరిహద్దుల్లో చెక్ పోస్టులు పెట్టారు. వెహికల్సు చెక్ చేసేప్పుడు కరక్టుగా జరగడంలేదు. ఈమధ్యన మనీ కలక్టుచేస్తున్నారని రిప్రజంటేషను యిస్తే-మీ వెహికల్ యిన్స్పెక్టర్సు చేస్తున్నారని-లేదు లేదు మేము టోకెన్ చార్జెస్ కలక్టు చేస్తున్నాము. లేకపోతే పెనాల్టి చార్జెస్ "సి" బుక్కుమీద వ్రాసి తరువాత పంపిస్తామన్నారు They are collecting huge amounts from the owners and drivers. ప్రత్యేకంగా ఎం. ఎల్. ఏ. లు రిప్రజంటు చేస్తేకూడ కమీషనరునుండి వచ్చిన రిప్లయి, ఆథరైజ్డు కలెక్షన్సు చేస్తున్నారు కాని రసీదులు మాత్రం ఇవ్వడంలేదని. అది తప్పు. చెక్‌పోస్టులలో సరిగా జరగడంలేదు, ప్రభుత్వానికి రావలసిన డబ్బు బయటకు పోతున్నది. అక్కడ రెస్పాన్సిబుల్ పర్సన్స్‌ను పెట్టాలి. పనిష్‌మెంటు యివ్వబడిన వారిని అక్కడ వేస్తున్నారు. మంచివారిని డిపార్టుమెంటు బాగా పని చేయాలనుకునేవారిని వేయడంలేదు. పనిష్‌మెంటుకు గురిఅయిన వ్యక్తులను ప్రత్యేకంగా మినిష్టరుగారివద్దనో కమీషనరుగారివద్దనో వేసుకుంటే వారు ఎట్లా పనిచేస్తున్నది తెలుస్తుందిగాని అటువంటివారిని బౌండ్రీస్‌లో వేయడం బాగాలేదు. విషయాలు మంత్రిగారికి తెలుసు, అయినా సభలో మాతో చెప్పించాలనుకుంటున్నారు. పనిష్

మెంటుకు గురిఅయిన పీపుల్, they must be posted at the Commissioner's Office but not at the Check posts. I request that under any circumstances, they should not be posted at Checkposts. They should be posted in the Commissioner's Office only.

అప్పుడు వారి చాకచక్యాన్ని చక్కగా తెలుసుకోడానికి వీలుంటుంది. ప్రైవేటు బస్సులవారు పర్మిట్‌కు అప్లయి చేసినప్పుడు మీ ఆఫీసునుండి గంట గంటన్నరలో పర్మిటు బయటకు వస్తుంది. అదే ఆర్ టి సి వారు అప్లయిచేస్తే రూల్సు అండ్ రెగ్యులేషన్సు చాలా అడ్డంవస్తాయి. బస్సువుందా పైకువుందా అని అడుగుతారు. ప్రైవేటు బస్సుల విషయములో ఆ క్వశ్చన్ ఎందుకురాదు? ఓన్లీ థింగ్ యీజ్ వారివల్ల ఎక్కువ ముడుపులు మీవారికి అందుతాయి. ఆర్ టి సి మన సంస్థ. దానిని బాగా జరపాలనే వుద్దేశము ప్రభుత్వానికి వున్నప్పుడు ఏ రూటు ఓపెన్‌చేసినా సరే మొట్టమొదట ఆర్ టి సి వారిని అడగండి.

ఆర్. టి. సి. వారు మేము నడపలేమని మీకు లెటరు యిచ్చినప్పుడు అక్కడ ప్రయివేటు బస్సులు వేయాలిగాని, ప్రతిదానికి ఒక రూట్ ఓపెన్‌చేయడం, ఆర్ టి. ఓ. గారు రిటైర్ అయ్యే తరుణంలో ఒక 10, 20 రూట్స్ ఓపెన్ చేయడం ఆయన 29న రిటైర్ అవుతారనగా 20వ తేదీన కలక్టరు మీటింగులో పెట్టి ఆ రూట్స్‌లో ఉన్న మొత్తం బస్సులన్నీ వారికేయిచ్చి, రూ. 1 లక్ష లేక రూ. 50,000 లు తీసికొని వెళ్ళడం యీ కార్యక్రమం జరుగుతోంది. ఈ మధ్యన ప్రత్యేకంగా మా జిల్లాలో దాదాపు 30,40 రూట్సు ఓపన్‌చేస్తే రూ. 30,000 లు యిచ్చేవారు ప్రయివేటు వ్యక్తులు తిరుగుతున్నారు. అటువంటిది జరగకూడదు. ఆర్.టి.సి. నడపలేమని, రోడ్డు బాగాలేదని వారు సర్టిఫికెట్ యిచ్చినప్పుడు మాత్రమే మీరు ప్రయివేటు బస్సులకు అనుమతియిస్తే బాగుంటుంది. అదేవిధంగా ఓవర్‌లేపింగ్ ఆఫ్ ది ఆర్.టి.సి. బిసెనెస్‌కు విపరీతంగా పర్మిషన్ యిస్తున్నారు. ఆర్.టి.సి. బస్సులు నడుస్తున్నప్పుడు మీరు ప్రయివేటు బస్సులకు ఓవర్‌లేపింగ్ యెక్కువగా యెందుకు యిస్తున్నారు? అదేవిధంగా ప్రయివేటు బస్సువారు ఒక రూట్‌కోసం పర్మిట్ అప్లయిచేయడం. వేరే రూట్‌లో బండ్లు నడపడం యిది చాలాసార్లు మీ దృష్టికి తీసుకురావడం జరిగింది ఇక్కడనేకాదు ఆంధ్రప్రదేశ్‌లో మొత్తంమీద ప్రతి జిల్లాలోకూడా మీరిచ్చే పర్మిట్ రూట్లలో ప్రయివేటు బస్సులు నడపడం లేదనేది మీకుతెలుసు. మీ కమీషనర్ గారికి తెలుసు. అటువంటప్పుడు మీ ఆర్.టి.సి. యెట్లా లాభాలలో నడుస్తుందని అనుకుంటున్నారు? మనము పర్మిట్ యిచ్చిన రూట్లలో నడిచె ప్రయివేటు బస్సులు

కూడా కండిషన్‌లో ఉండాలి. కనీసం 140, 150 మందిని ప్రయివేటు బస్సులో కొంతమందిని క్రింద, కొంతమందిని టాప్‌పైన యెక్కించుకొని నడుపుతూ ఉంటే ఆ రూట్స్‌లో కొన్ని పర్మిట్లు యెక్కువ చేయండి. లేకపోతే ఆ బస్సు జనంతో నిండిపోయి, సగం బస్సు ఒంగిపోయి, బ్రేకులు లేక రాళ్ళుపెట్టి నడిపిన రోజులు కూడా ఉన్నాయి. ఈనాడు కూడా నడుస్తున్నాయి. ప్రభుత్వం చూస్తున్నా కాని, రోడ్లు బ్రహ్మాండంగా ఉన్నా కాని యీవిధంగా బస్సులు నడుస్తూ ఉంటే యెందుకు చర్య తీసుకోవడంలేదు? ఇది ప్రభుత్వ పాలసీనా? ఇక చెక్‌పోస్టుల విషయం వచ్చినప్పుడు, ఒక చెక్‌పోస్టు విషయంలో మీకు వ్రాయడం జరిగింది. మీ చెక్‌పోస్టు పుణ్యమా అంటూ స్టేట్ హైవేస్ రోడ్డులో నడిపే వెహికల్స్ అన్నీ సైడ్‌గా ఎస్. హెచ్. తో వెళ్ళడం జరుగుతోంది. మన గవర్నమెంటుకు ఆదాయం రావడంకోసం యీ దొంగతనంగా వెళ్ళే వెహికల్సు పట్టుకోవాలి. మన గవర్నమెంటును లూటీచేసే చెక్‌పోస్టులుగా ఉండకూడదు. ఈ విధంగా రవాణాశాఖలో చాలా మార్పులు తీసుకొని రావాలి. కొద్దికాలం క్రితం రవాణాశాఖలో టోకెన్సు లేకుండా సి బుక్సు ఇవ్వాలని కొత్తగా ప్రవేశపెట్టారు. తరువాత దానిని మార్చుకొని టోకెన్సు యిచ్చి ప్రయివేటు ఓనర్స్ "సి" బుక్ కేరీ చేయాలన్నారు. ప్రయివేటు ఓనర్సు సి బుక్ వెహికల్స్‌తో కేరీ చెయాలంటే చాలా యిబ్బందిగా వుంటుంది. ప్రతిసారి సి బుక్ డ్రయివర్‌కు అప్పగించిన మరల సి బుక్ ఓనరుకు దొరుకుతుందా ? అందువల్ల ప్రయివేటు ఓనర్సుకు యీ విషయంలో ఎగ్జంప్షన్ ఇస్తే బాగుంటుందేమో ఆలోచించండి. అదేవిధంగా ట్రాక్టర్స్ ఉన్నాయి. మీరు ట్రాక్టర్సుకు, ట్రయిలర్స్‌కు సి బుక్సు యెందుకు పెడుతున్నారు ? ట్రాక్టరు ఒక దానికే సి బుక్ యెందుకు పెట్టరు ? ట్రాక్టరు, ట్రయిలర్‌కు అగ్రికల్చర్‌వారు పర్మిషన్ యిస్తున్నారు. ట్రాక్టరుకు సి బుక్ పెట్టి, ట్రయిలరుకు సి బుక్ యెందుకు ఎగ్జంప్షన్ యివ్వకూడదు? ఎందుచేతనంటే ట్రయిలరు అమ్ముతుంటే, దానిని డివైడ్‌చేసి మరల వారు వేరే ట్రాక్టరుకు పర్మిట్‌కోసం ఆర్. టి. సి. ఆఫీసుకు యీ ట్రయిలర్ సి బుక్కు తీసికొనివెళ్ళి దానికి ఎటాచ్ చేసుకొని- దానితోపాటు కలిపి వ్రాయించుకొనడానికి, ఆ వెహికల్ యిన్స్‌పెక్టరు యిన్స్‌పెక్ట్‌చేసి, ఆర్. టి. ఓ. దానికి మరల పర్మిషన్ యిచ్చేటప్పటికి ఆ టేక్సు లేకపోయినా టేక్సుకన్నా డబుల్ ఖర్చు అవుతోంది. అదేవిధంగా యీ రోడ్డు రవాణాసంస్థ గురించి చెప్పాలి. ఈ మధ్య యీ సంస్థ ఎంప్లాయీస్ సమ్మె జరిపినారు అప్పుడు మనకు కొన్ని లక్షల రూపాయల నష్టం వచ్చింది.

ఈనాడు మీ బుక్కులో చెప్పినట్లు చూస్తే ఇంకా నష్టాలలో నడుస్తున్నదని చెప్పినారు. ఎంప్లాయీస్ సమ్మె వల్లనే విపరీతంగా నష్టం వచ్చింది. మనము ఆ మేనేజ్‌మెంటును కాని ఆ ఎంప్లాయీస్‌కాని కూర్చోబెట్టుకొని మాట్లాడితే అంత నష్టం వచ్చేదికాదు. ఎంప్లాయీస్‌ను ప్రొవోక్ చేయకుండా వీరిని దగ్గరకు తీసుకొని మాట్లాడుతూ ఉండాలి. ఇప్పుడు కొన్నిచోట్ల బస్సు డిపో ఉందంటే అది ఆ సరౌండింగు గ్రామాలను కవరు చేయకుండా హైదరాబాద్, కరీంనగరు, జగిత్యాల లాంగ్‌రూట్స్ కవరుచేయడం జరుగుతోంది. కొత్తగూడెం ఉందంటే, కొత్తగూడెం చుట్టుప్రక్కల ఎన్నో గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. అక్కడ చాలా ట్రాఫిక్ ఉంది. అక్కడ ఒక బస్సు మాత్రమే నడుపుతారు. కొత్తగూడెం నుంచి కరీంనగరు పోయేవి చాలా తక్కువ ఉన్నాయి. సత్తుపల్లి డిపో ఉంది. సత్తుపల్లి నుంచి దోర్నకల్, సత్తుపల్లి నుంచి కరీంనగరు బస్సులు ఉంటే సత్తుపల్లి నుంచీ ఒక్క పాసింజరుకూడా ఉండరు కరీంనగరు డిపోలో, దోర్నకల్ డిపోలో బండ్లులేవు. సత్తుపల్లినుంచి నడుపుతాము అంటారు. అదికాదు. ఈ డిపో ఉన్నచోట, ఈ బస్సుస్టాండు ఉన్నచోట సరౌండింగు మొత్తం రూట్సు కవరుచేసి, వేరే రూట్సులో నడిపించి, యేవోబస్సులున్నాయి కాబట్టి వాటికి బోర్డుపెట్టి ఖాళీగా నడుపుతాము, నష్టం వస్తుందని అంటే మంచిపని కాదు. ఖమ్మంలోనే కాదు, శ్రీకాకుళంలోకూడా రాంగ్‌రూటులో నడుపుతున్నారు. షార్టురూటు నెగ్లెక్ట్ చేస్తున్నారు. రూట్సు బాగాఉన్నాయి..కాని బస్సులులేవు. అక్కడ జనం ఉదయం 7 గంటలకు నిలబడితే సాయంత్రము వరకు కూడా బస్సులు దొరకని పరిస్థితులు ఉన్నాయి. ఆర్. టి సి. రూట్సులో ప్రయివేటు బస్సులను నడపకూడదని అనుకున్నాము. అటువంటప్పుడు ఉన్న బస్సులను షార్ట్‌డిస్టెన్స్‌లో యెక్కువ బస్సులు వేయాలి. ఇన్ని కిలోమీటర్లు నడిచిన వెహికల్స్ కన్‌డెమ్ చేయాలన్నారు. ప్రయివేటువారు అయితే కన్‌డెమ్‌చేసి కొత్త బస్‌లు వేస్తారు. కాని మీవారు రేకులు ఊడిపోయినా, ఛాస్సిస్ పోయినా ఆ బస్‌లే నడుపుతున్నారు. గ్లాసెస్ లేని బస్సులు నడుపుతున్నారు. ఎందుచేతనంటే వేసవికాలంలో వర్షం కురవదుకదా అని అంటే ఆర్. టి. సి. వారేమైనా తలగన్నారా ? కనుక మంచి కండిషన్‌లో ఉన్న బస్సులను వేయాలి. కొత్త జి. ఎం. గారు వచ్చిన తర్వాత సూపర్ డీలక్సు, సెమీ డీలక్సు కొత్తరకం బస్సులు పెట్టినారు. అట్లాగే ఏసియాడ్ అని బస్సులు మొన్ననే ఇంట్రడ్యూస్ చేసినారు. కాని ఈ బస్సుల బాడీ బిల్డింగ్ సరిగాలేదు. సీటింగ్ ఎరేంజ్‌మెంటుకూడా సరిగాలేదు. దీనిని రీబిల్డింగు చేస్తే ఆ బస్సెస్ మనకు పనికి వస్తాయి. దీనిలో సీట్సుకూడా రీమోడల్‌చేస్తే బాగుంటుంది. తమవారి లాంగ్‌రూట్సులో

నడిపే బస్సులలో, అవి బస్సు డిపోనుంచి బయలుదేరేముందు స్టార్టింగు పాయింటు లోనే 35 సీట్లు రిజర్వుచేసి వేరే పాయింట్సుతో 15 సీట్లు పెడితే బాగుంటుంది. అట్లాకాకుండా 30 సీట్లు స్టార్టింగులో పెట్టి మిగిలిన అన్నిసీట్లు వేరే పాయింట్సులో పెడుతున్నారు, దానివల్ల యిబ్బందిగా ఉంది. మా జిల్లాలో ఆర్. అండ్ బి రూట్సు యెన్నో రూట్సు ఖాళీగా ఉన్నాయి. ఆర్. టి. సి. వారికి లెటర్ వ్రాయడం జరిగింది. ఆ రూట్సులో 14,20 గ్రామాలు కవరు అవుతాయంటే మీ పర్మిషన్ లేకుండా, బస్లు లేకుండా యిన్ని యిబ్బందులు ఉన్నాయి. మనము నేషనలైజ్ చేయాలని అను కున్నప్పుడు, దగ్గరదగ్గరగా ఉన్న రూట్సు అన్నీ వదిలిపెట్టి, సత్తుపల్లి, కరీంనగర్, ఖమ్మంజిల్లా నుంచి యెవరూపోరు. అటువంటిది మీ ఆర్. ఎం. గారు కరీంనగరు హెడ్ ఆఫీసులో కూర్చుని యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చేదానికన్నా ఆ రూట్సులో ప్రయా ణీకులు ఉన్నారా? లేదా అని లోకల్ పీపుల్‌తో సంప్రదించి, జి. ఎం. ఆ రూట్సును సర్వేచేసి, ఆ రూట్సు అవసరం ఉందా లేదా అని సర్వేచేసి ఆ రూట్సులో బస్సు లను ఆపరేట్ చేయాలి. ఆ విధంగా చేస్తే మంచిదని. తదుపరి ప్రతి తాలూకానుంచి స్టేట్ హెడ్‌క్వార్టర్సుకు బస్సు నడుపుతామని అజిత్‌సింగ్ గారు వచ్చినప్పటినుంచి చెబుతూనే ఉన్నారు. కాని తాలూకా హెడ్‌క్వార్టర్సు నుంచి స్టేట్ హెడ్‌క్వార్టర్సుకు బస్సులు లేవు. బస్సులలో అన్‌ట్రెయిన్డు ప్రయివేట్లను అపాయింట్ చేస్తున్నారు. ఆ విధంగా అన్‌ట్రెయిన్డు డ్రయివర్సును వేయడంవల్ల ప్రమాదాలు యెక్కువగా జరుగుతున్నాయి. తర్వాత బస్సులలో పొగ త్రాగకూడదని అన్నారు. పొగత్రాగ కూడదని బోర్డుపెట్టారు. మొదట పొగత్రాగేది డ్రయివరే. పొగత్రాగకపోతే నిద్ర వస్తుందని వారే అంటున్నారు. అక్కడ పరిస్థితి అలావుంది. ఎం.ఎల్.ఏ. లకు రిజ ర్వేషన్ పెట్టారు. రిజర్వేషన్ చేసేటప్పుడు కార్డు చూపిస్తేతప్ప రిజర్వు చేయరు. తాలూకా లెవెల్‌లో, జిల్లాస్థాయిలో ఇదే పద్ధతివుంది. కార్డు చూపించే పద్ధతిని రిలాక్సు చేయాలని కోరుతున్నాను. బస్సు ఎక్కే సమయంలో కార్డుచూపే అవకాశమివ్వండి. ఎం.ఎల్.ఏ.లకు కొంత విలువ చేయమనండి. ఈ ఎం.ఎల్.ఏస్ రేపు మినిష్టర్లు అవు తారు. మినిష్టర్లుగా వున్నవారు ఎం.ఎల్ ఏలు అవుతారు. మధిరలో బస్సుడిపో, బస్సు స్టాండు పెడుతున్నామని ఇక్కడ బుక్‌లో చెప్పారు. నేను సంతోషపడ్డాను. 10-12 సంవత్సరాల నుండి మేము అడుగుతున్నాము. అయితే ఎప్పుడు మొదలుపెట్టతారు ? రెండర్లు ఎపుడు కాల్‌ఫర్ చేస్తారు? కంట్రాక్టర్లకు పని యిచ్చిన తర్వాత వాళ్ళ బిల్లులు పాస్‌కావడంలేదని కంట్రాక్టర్లు గొడవపెడుతున్నారు. దానివల్ల షెడ్యూల్లో పని

ఆగిపోవడం జరుగుచున్నది. బస్సు స్టాండులుగాని, బస్సు డిపోలుగాని ఈ సంవత్సరము ఎన్ని కంప్లీటు చేయాలని నిర్ణయించుకున్నారు? ఎందుకు ఇంజనీర్లు ఇక్కడ నుంచి పోరు? సి ఇ. హెడ్ ఆఫీసులో పెట్టడం చేయండి. ఎందుకు పాత బస్సు డిపోలలో పనిజరగడంలేదు? ప్రతి సంవత్సరము మారినప్పుడు బోలెడు ఖర్చు అవుతున్నది.

స్టోర్సు విభాగం చూస్తే, ఆర్.టి.సి. లో బస్సుల ఆక్షన్‌వేస్తే ఎవరికీ తెలియదు. స్టోర్సులో విపరీతంగా సామానులు తీసుకొనిపోవడం, ఈమధ్య విజయవాడ స్టోర్సులో దొంగతనం జరిగిందని పేప లో వచ్చింది. అక్కడ స్టోర్ ఇన్‌చార్జి వుంటారు. గార్డువుంటారు. ఇంతమంది వున్నాక సామాన్లు ఎలా బయటకుపోయాయి బస్సుల ఆక్షన్ సారాపాటలాగా వుంది. ఒకేసారి 40-50 బస్సులు ఆక్షన్‌కు పెడతారు. దీనివల్ల నష్టమువచ్చే పరిస్థితి వుంది చిన్నచిన్న ఆక్షన్స్ పెడితే ఎక్కువ డబ్బు వచ్చేదానికి ఆస్కారముంది. ప్రత్యేకంగా నెల్లూరుజిల్లా వెళ్ళినపుడు 20-30 బస్సులకు ఆక్షన్ పెడితే అది పేపర్లలో కనబడదు. అది బొంబాయి పేపర్లోనే కనబడుతుంది. ఎందుకంటే మనవారికంతా బొంబాయివారితోనో, మద్రాసువారితోనో కాంట్రాక్ట్సు వుంటాయి.

రవాణాశాఖకు వస్తే, కమిషనర్. అడిషనల్ కమిషనర్, ఆర్. టి. ఓ. రీజినల్ కమిషనర్, వెహికల్ ఇన్స్‌పెక్టర్సు, డిప్యూటీ వెహికల్ ఇన్స్‌పెక్టర్సు వీరి పరిధికన్నా క్రింది ఎస్టాబ్లిష్‌మెంటును బాగా చేయాలని కోరుతున్నాను. పాతబస్సుల స్థానంలో కొత్తబస్సులు వెంటనేవేసి, దగ్గరి రూట్లను వెంటనేక్కవర్‌చేయాలని, ఈ సందర్భంలో లోకల్ వాళ్ళతో డిస్కస్ చేయాలని మనవిచేస్తున్నాను.

పి. డబ్ల్యు. డి. ఎండ్ ఆర్. ఎండ్ బి.

ఇదొక వైట్ ఎలిఫెంట్‌లాగా తయారైంది. అనుభవజ్ఞులు శ్రీనివాసులురెడ్డిగారు ఈ శాఖను చూస్తున్నారు. ప్రతిజిల్లాలో కేటాయించిన డబ్బులు మాత్రం ఖర్చుకావడంలేదు. 300 టన్నుల స్టీల్, 10 వ్యాగన్ల తారుడబ్బాలు ఇవన్నీ మార్చి 31వ తేదీనాటికి, బిల్డింగులకుగాని, రోడ్లకుగాని వుపయోగించకుండా ఎందుకుపెట్టారు బడ్జెటులో కేటాయించిన డబ్బును యూజ్ చేయకుండా డబ్బును నాశనం చేస్తున్నారు దేనికైతే బడ్జెటులో కేటాయిస్తున్నారో దానికి ఉపయోగించడంలేదు. మరొకదానికి

ఉపయోగిస్తున్నారు. ఇదొక అండర్‌స్టాండింగుతో జరుగుతున్నది. అవకతవకలు చాలా జరుగుతున్నాయి. టెండర్ల విషయంలో చూస్తే, కొందరు అక్కడికక్కడే నాలుగు ఫారాలు పట్టుకొని రావడం, ఫిలప్ చేయడం, ప్రభుత్వము అప్రూవ్‌చేసిన రేటుకు కాకుండా, 4-5 టెండర్లను పిలువడం. ఆ పూర్తిచేసిన నలుగురు అయిదు గురికే మంజూరు చేయడం జరుగుతున్నది. లోయర్ టెండరు రు 4,800 లు వస్తే రు. 6,800 లకు అప్రూవ్‌చేసిన సంఘటనలున్నాయి. రికార్డ్సున్నాయి. సి. ఇ. ఆఫీసులో నేను చూపిస్తాను. అయితే ఇంతవరకు ఏమిచర్య తీసుకోలేదు అదే అధికారులు ఇంతవరకు కంటిన్యూ అవుతున్నారు. ఇది ఆ డిపార్టుమెంటుకు షేమ్ అని నేను మనవిచేస్తున్నాను.

రోడ్ల మరమ్మత్తులు చూస్తే, ఎక్కడా గోతులే కనబడుతున్నాయి. వాటికి కారణం సైక్లోన్ రావడంవల్లగాని, మరొకదానివల్ల కానివ్వండి కేంద్ర ప్రభుత్వము వారు కొన్ని కోట్లరూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు యిచ్చామని అంటున్నారు. ఇక్కడేమో రోడ్లపరిస్థితి మునుపటిలాగే వుంది. ఎక్కడయితే ఏ అధికారో, గవర్నరో, లేక ఏ మంత్రిగారో వస్తె ఆ రూటు మాత్రమే బాగుపడుతున్నది. రోడ్లపరిస్థితి గురించి డిపార్టుమెంటు ఏ మాత్రం ఆలోచన చేయడంలేదు.

I am not criticising anybody. I request the Hon'ble Minister through the Hon'ble Speaker to get the list of repairs of the roads. Then only, it will be good.
అపుడే బాగుంటుంది, ఇష్టము వచ్చినట్లు జిల్లా అధికారులు కొన్నిరోడ్లను మాత్రమే బాగుచేస్తున్నారు. అది పొరపాటని మనవిచేస్తున్నాను. వెహికల్స్ అప్ ఎండ్ డవున్ పోతూవుంటే సరదాగా ఏరోప్లేన్‌లో వెళ్ళినట్లుంటుంది. ఆరోడ్లబాధ తమరికి తెలుసు. టి.టి. రోడ్లు వేస్తున్నారు. అందుకు ఓపెన్ టెండర్లు కాల్‌ఫర్ చేస్తున్నారు. టెండర్లు పిలిచినపుడు టెండరు ఫారాలు యివ్వడం "ఏమయ్యా ఈరోడ్డుమీద పెడతావా, పెడితే నీకు వర్క్సు బిల్లులు రావని బెదరించడం, అంటే వాడు ఆరోడ్డుమీద టెండరు పెట్టేదానికి వీలులేదన్నమాట. యింకో రోడ్డుకు పెట్టుకో ఇస్తాము, ఈ రోడ్డుకు రాకు" అని చెప్పడంవంటి బిజినెస్ జిల్లా కేంద్రాలలో జరుగుతున్నది. ఉదాహరణకు ఖమ్మంజిల్లా. అక్కడ ఎ.సి.బి. ఎంక్వయిరీ వేయించండి. అక్కడ ఓపెన్ టెండర్లు పిలిచి, ఇప్పటికీ ఒక టెండరును కూడా యివ్వలేదు. రు. 10-12 కోట్ల విలువచేసే పనివుంటే రు. 1-2 లక్షలకు స్ప్లిటప్‌చేసి పని ఇస్తున్నారు. 2-3 సెల్లకు మాత్రం

టెండర్లు పేరుకు పిలిచి, నామినేషన్‌మీద కంట్రాక్టర్లను సెలెక్ట్‌చేసి. పనిఇస్తున్నారు కరీంనగరులో ఇది జరుగుచున్నది. ఎస్. ఇ. వరంగల్లుమీద బి.జె.పి. వాళ్ళు దగ్గర వుండి ఇన్వెస్టిగేట్ చేసి, ఫోటోలు తీసి అప్పగించితే, అతనిమీద చర్య తీసుకోలేదు మీ మంత్రిగారు మా ఖమ్మం జిల్లా వచ్చినపుడు, ఫ్లడ్సువల్ల డ్యామేజి ఎంత అయిందని మంత్రిగారు జిల్లా కలెక్టరును అడిగితే, "ఏమండి మంత్రిగారు మూడునెలలకొకసారి ఫ్లడ్ కమిటీలు కూర్చోవాలికదా, ఇప్పటివరకు మీరు ఏమిచేశారు? అని. The S. E., Warangal is questioning the Minister. That is the way in which the officers are working in your department.

ఇవి ఈ ఒక్క డిపార్టుమెంటులోనేకాదు, అన్ని డిపార్టుమెంట్సులో జరుగుచున్నది. కాని మీ దృష్టికి తెస్తున్నాను. ఎస్. ఇ. వరంగల్, మినిస్టరు ఎం. రామచంద్రరావు గారిని, మొన్న వరంగల్ వచ్చినపుడు "నేను అడుగకూడదు కాని 3 నెలలకొకసారి ఫ్లడ్ కమిటీ కూర్చోవలెను, ఇందాక ఏమిచేశారు ? అని ప్రశ్నించారు. అందుకు మంత్రిగారు, జిల్లా కలెక్టరుగారు, సభ్యులుకూడా ఆశ్చర్యపోయినారు. ఎస్. ఇ. మీద యాక్షన్ తీసుకోవలెనని జిల్లా కమిటీలో, ఫ్లడ్ కమిటీలో పాస్‌చేయడం కూడా జరిగింది. ఎస్. ఇ. నెగ్‌లెక్ట్‌చేసి, డబ్బులు చేతిలో పెట్టుకొని, ఇల్లీగల్‌గా మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. బంగళాలో విపరీతంగా ఫర్నిచర్‌కు ఖర్చుచేశారు. ఇంకనూ ఇతరమైన వాటిమీదకూడా ఫోటోలుతీసి పంపినా ఎస్. ఐ. ని అక్కడనే కంటిన్యూ చేస్తున్నారు. ఒక ఎస్. ఇ. మంత్రిని ప్రశ్నించారంటే రేపు అది మనకుకూడా వస్తుంది. దీన్ని గ్రహించవలెనని మనవిచేస్తున్నాను. ఈ బుక్‌లో చాలా రూట్లు మెన్షన్ చేశారు. సంతోషము. 4-5 సంవత్సరాల క్రితం రోడ్లు అప్రూవ్ అయిన తరువాత, బడ్జెటులో డబ్బు కేటాయించిన తరువాత ఆ రోడ్లు ఇప్పటికీ కంప్లీటు కాలేదు. కంట్రాక్టర్లవల్ల లోపముంటే కంట్రాక్టర్లను వులప్ చేయండి, ఫలాని ఫలాని వర్కు కంప్లీటు కాలేదని ఇంతవరకు ఎందుకు కంప్లీటు కాలేదని ఎస్. ఇ. ని ఎపుడయినా అడిగారా? రివ్యూచేశారా? టార్గెటు ఫిక్సుచేయండి, ఈ సంవత్సరములో ఇవి పూర్తికావాలని. ప్రభుత్వాలు మారుతున్నా రోడ్లుమాత్రము కంప్లీటు కావడంలేదు.

మా జిల్లాలో గిరిజన ప్రాంతాలలో అశ్వరావుపేటలో బూర్గంపాడు వుంది. అక్కడకు నీలం సంజీవరెడ్డి గారు వచ్చినపుడు అక్కడున్న కోయలు ఒక రిక్వెస్టు చేశారు. 45-50 కి. మీ. రోడ్లువుంది. అందుకుగాను డబ్బులేదని అంటేరు. రు. 1కోటి 20 లక్షలు యివ్వడం జరిగింది. ఒక బ్రిడ్జిసము దాదాపు రోడ్డుసంతా ఆపుచేసి టెండర్లు పిలువకుండా, పనిని ఆలస్యము చేస్తున్నారు. సెంట్రల్ గవర్నమెంటు

ఆగిపోవడం జరుగుచున్నది. బస్సు స్టాండులుగాని, బస్సు డిపోలుగాని ఈ సంవత్సరము ఎన్ని కంప్లీటు చేయాలని నిర్ణయించుకున్నారు? ఎందుకు ఇంజినీర్లు ఇక్కడ నుండి పోరు? సి ఇ. హెడ్ ఆఫీసులో పెట్టడం చేయండి. ఎందుకు పాత బస్సు డిపోలలో పనిజరగడంలేదు? ప్రతి సంవత్సరము మారినపుడు బోలెడు ఖర్చు అవుతున్నవి.

స్టోర్స్ విషయం చూస్తే, ఆర్.టి.సి. లో బస్సులు ఆక్షన్‌వేస్తే ఎవరికీ తెలియదు. స్టోర్స్‌లో విపరీతంగా సామానులు తీసుకొనిపోవడం, ఈమధ్య విజయవాడ స్టోర్సులో దొంగతనం జరిగిందని పేపర్ లో వచ్చింది. అక్కడ స్టోర్ ఇన్‌చార్జి వున్నారు. గార్డువుంటారు. ఇంతమంది వున్నాక సామాన్లు ఎలా బయటకుపోయాయి బస్సుల ఆక్షన్ సారాపాటలాగా వుంది. ఒకేసారి 40-50 బస్సుల ఆక్షన్‌కు పెడతారు. దీనివల్ల నష్టమువచ్చే పరిస్థితి వుంది చిన్నచిన్న ఆక్షన్స్ పెడితే ఎక్కువ డబ్బు వచ్చేదానికి ఆస్కారముంది. ప్రత్యేకంగా నెల్లూరుజిల్లా వెళ్ళినపుడు 20-30 బస్సులకు ఆక్షన్ పెడితే అది పేపర్లలో కనబడదు. అది బొంబాయి పేపర్లోనే కనబడుతుంది. ఎందుకంటే మనవారికంతా బొంబాయివారితోనో, మద్రాసువారితోనో కాంట్రాక్ట్సు వుంటాయి.

రవాణాశాఖకు వస్తే, కమిషనర్. అడిషనల్ కమిషనర్, ఆర్. టి. ఓ. రీజినల్ కమిషనర్, వెహికల్ ఇన్స్‌పెక్టర్సు, డిప్యూటీ వెహికల్ ఇన్స్‌పెక్టర్సు వీరి పరిధికన్నా క్రింది ఎస్టాబ్లిష్‌మెంటును బాగా చేయాలని కోరుతున్నాను. పాతబస్సుల స్థానంలో కొత్త బస్సులు వెంటనేవేసి, దగ్గరి రూట్లను వెంటనేక్లోజ్ కవర్ చేయాలని, ఈ సందర్భంలో లోకల్ వాళ్ళతో డిస్కస్ చేయాలని మనవిచేస్తున్నాను.

పి. డబ్ల్యు. డి. ఎండ్ ఆర్. ఎండ్ బి.

ఇదొక వైట్ ఎలిఫెంట్‌లాగా తయారైంది. అనుభవజ్ఞులు శ్రీనివాసులురెడ్డిగారు ఈ శాఖను చూస్తున్నారు. ప్రతిజిల్లాలో కేటాయించిన డబ్బులు మాత్రం ఖర్చుకావడంలేదు. 300 టన్నుల స్టీల్, 10 వ్యాగన్ల తారుడబ్బాలు ఇవన్నీ మార్చి 31వ తేదీనాటికి, బిల్డింగులకుగాని, రోడ్లకుగాని వుపయోగించకుండా ఎందుకుపెట్టారు బడ్జెటులో కేటాయించిన డబ్బును యూజ్ చేయకుండా డబ్బును నాశనం చేస్తున్నారు దేనికైతే బడ్జెటులో కేటాయిస్తున్నారో దానికి ఉపయోగించడంలేదు. మరొకదానికి

ఉపయోగిస్తున్నారు. ఇదొక అండర్‌స్టాండింగుతో జరుగుతున్నది. అవకతవకలు చాలా జరుగుతున్నాయి, టెండర్ల విషయంలో చూస్తే, కొందరు అక్కడికక్కడే నాలుగు ఫారాలు పట్టుకొని రావడం, ఫిల్ చేయడం, ప్రభుత్వము అప్రూవ్‌చేసిన రేటుకు కాకుండా, 4-5 టెండర్లను పిలువడం. ఆ పూర్తిచేసిన నలుగురు / అయిదు గురికే మంజూరు చేయడం జరుగుతున్నది. లోయర్ టెండరు రు. 4,800 లు వస్తే రు. 6,800 లకు అప్రూవ్‌చేసిన సంఘటనలున్నాయి. రికార్డ్సున్నాయి. సి. ఇ. ఆఫీసులో నేను చూపిస్తాను. అయితే ఇంతవరకు ఏమిచర్య తీసుకోలేదు అదే అధికారులు ఇంతవరకు కంటిన్యూ అవుతున్నారు. ఇది ఆ డిపార్టుమెంటుకు షేమ్ అని నేను మనవిచేస్తున్నాను.

రోడ్ల మరమ్మత్తులు చూస్తే, ఎక్కడా గోతులే కనబడుతున్నాయి. వాటికి కారణం సైక్లోన్ రావడంవల్లగాని, మరొకదానివల్ల కానివ్వండి కేంద్ర ప్రభుత్వము వారు కొన్ని కోట్లరూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు యిచ్చామని అంటున్నారు. ఇక్కడేమో రోడ్లపరిస్థితి మునుపటిలాగే వుంది. ఎక్కడయితే ఏ అధికారో, గవర్నరో, లేక ఏ మంత్రిగారో వస్తె ఆ రూటు మాత్రమే బాగుపడుతున్నది. రోడ్లపరిస్థితి గురించి డిపార్టుమెంటు ఏ మాత్రం ఆలోచన చేయడంలేదు.

I am not criticising anybody. I request the Hon'ble Minister through the Hon'ble Speaker to get the list of repairs of the roads. Then only, it will be good.
అపుడే బాగుంటుంది, ఇష్టము వచ్చినట్లు జిల్లా అధికారులు కొన్నిరోడ్లను మాత్రమే బాగుచేస్తున్నారు. అది పొరపాటని మనవిచేస్తున్నాను. వెహికల్స్ అప్ ఎండ్ డవున్ పోతూవుంటే సరదాగా ఏరోప్లేన్‌లో వెళ్ళినట్లుంటుంది. ఆరోడ్లబాధ తమరికి తెలుసు. టి.టి. రోడ్లు వేస్తున్నారు. అందుకు ఓపెన్ టెండర్లు కాల్‌ఫర్ చేస్తున్నారు. టెండర్లు పిలిచినపుడు టెండరు ఫారాలు యివ్వడం "ఏమయ్యా! ఈరోడ్డుమీద పెడతావా, పెడితే నీకు వర్క్స్ బిల్లులు రావని బెదరించడం, అంటే వాడు ఆరోడ్డుమీద టెండరు పెట్టేదానికి వీలులేదన్నమాట. యింకో రోడ్డుకు పెట్టుకో ఇస్తాము, ఈ రోడ్డుకు రాకు" అని చెప్పడంవంటి బిజినెస్ జిల్లా కేంద్రాలలో జరుగుతున్నది. ఉదాహరణకు ఖమ్మంజిల్లా. అక్కడ ఎ.సి.బి. ఎంక్వయిరీ వేయించండి. అక్కడ ఓపెన్ టెండర్లు పిలిచి, ఇప్పటికీ ఒక టెండరుకు కూడా యివ్వలేదు. రు. 10-12 కోట్ల విలువచేసే పనివుంటే రు. 1-2 లక్షలకు స్ప్లిటప్‌చేసి పని ఇస్తున్నారు. 2-3 నెల్లకు మాత్రం

టెండర్లు పేరుకు పిలిచి, నామినేషన్‌మీద కంట్రాక్టర్లను సెలెక్ట్‌చేసి. పనిఇస్తున్నారు కరీంనగరులో ఇది జరుగుచున్నది. ఎస్. ఇ. వరంగల్లుమీద బి.జె.పి. వాళ్ళు దగ్గర వుండి ఇన్వెస్టిగేట్ చేసి, ఫోటోలు తీసి అప్పగించితే, అతనిమీద చర్య తీసుకోలేదు మీ మంత్రిగారు మా ఖమ్మం జిల్లా వచ్చినపుడు, ప్లడ్సువల్ల డ్యామేజి ఎంత అయిందని మంత్రిగారు జిల్లా కలెక్టరును అడిగితే, "ఏముంది మంత్రిగారు మూడునెలలకొకసారి ప్లడ్ కమిటీలు కూర్చోవాలికదా, ఇప్పటివరకు మీరు ఏమిచేశారు? అని. The S. E., Warangal is questioning the Minister. That is the way in which the officers are working in your department.
ఇవి ఈ ఒక్క డిపార్టుమెంటులోనేకాదు, అన్ని డిపార్టుమెంట్సులో జరుగుచున్నది. కాని [illegible] దృష్టికి తెస్తున్నాను. ఎస్ ఇ. వరంగల్, మినిస్టరు ఎం. రామచంద్రరావు గారిని, మొన్న వరంగల్ వచ్చినపుడు "నేను అడుగకూడదు కాని 3 నెలలకొకసారి ప్లడ్ కమిటీ కూర్చోవలెను, ఇందాక ఏమిచేశారు ? అని ప్రశ్నించారు. అందుకు మంత్రిగారు, జిల్లా కలెక్టరుగారు, సభ్యులుకూడా ఆశ్చర్యపోయినారు. ఎస్. ఇ. మీద యాక్షన్ తీసుకోవలెనని జిల్లా కమిటీలో, ప్లడ్ కమిటీలో పాస్‌చేయడం కూడా జరిగింది. ఎస్. ఇ. నెగ్‌లెక్ట్‌చేసి, డబ్బులు చేతిలో పెట్టుకొని, ఇల్లీగల్‌గా మెయిన్ టెయిన్ చేస్తున్నారు. బంగళాలో విపరీతంగా ఫర్నిచర్‌కు ఖర్చుచేశారు. ఇంకనూ ఇతరమైన వాటిమీదకూడా ఫోటోలుతీసి పంపినా ఎస్. ఐ. ని అక్కడనే కంటిన్యూ చేస్తున్నారు. ఒక ఎస్. ఇ. మంత్రిని ప్రశ్నించారంటే రేపు అది మనకుకూడా వస్తుంది. దీన్ని గ్రహించవలెనని మనవిచేస్తున్నాను. ఈ బుక్‌లో చాలా రూట్లు మెన్షన్ చేశారు. సంతోషము. 4-5 సంవత్సరాల క్రితం రోడ్లు అప్రూవ్ అయిన తరువాత, బడ్జెటులో డబ్బు కేటాయించిన తరువాత ఆ రోడ్లు ఇప్పటికీ కంప్లీటు కాలేదు. కంట్రాక్టరవల్ల లోపముంటే కంట్రాక్టర్లను పులప్ చేయండి, ఫలాని ఫలాని వర్కు కంప్లీటు కాలేదని ఇంతవరకు ఎందుకు కంప్లీటు కాలేదని ఎస్. ఇ. ని ఎప్పుడయినా అడిగారా? రివ్యూచేశారా? టార్గెటు ఫిక్సుచేయండి, ఈ సంవత్సరములో ఇవి పూర్తికావాలని. ప్రభుత్వాలు మారుతున్నా రోడ్లుమాత్రము కంప్లీటు కావడంలేదు.

మా జిల్లాలో గిరిజన ప్రాంతాలలో అశ్వారావుపేటలో బూర్గంపాడు వుంది. అక్కడకు నీలం సంజీవరెడ్డి గారు వచ్చినపుడు అక్కడున్న కోయలు ఒక రిక్వెస్టు చేశారు. 45-50 కి. మీ. రోడ్డువుంది. అందుకుగాను డబ్బులేదని అంటేరు. 1కోటి 20 లక్షలు యివ్వడం జరిగింది. ఒక బ్రిడ్జిసము దాదాపు రోడ్డంతా అపుచేసి టెండర్లు పిలువకుండా, పనిని ఆలస్యము చేస్తున్నారు. సెంట్రల్ గవర్నమెంటు

డబ్బు ఇచ్చింది. దాన్ని ఖర్చుచేసే ఆలోచన మనకుండాలి. ఖర్చు చేయకపోతే ఎందుకు ఖర్చుచేయలేదో తెలుసుకుని చర్య తీసుకోవలెనని కోరుతున్నాను.

గిరిజన ప్రాంతాలలో రోడ్సుకి డబ్బు కేటాయించడమే తప్ప ఖర్చుపెట్టేవి సున్న. వారిపేరు వాడుకొని మోసముచేయడం జరుగుతోంది అక్కడ రోడ్సు కావడంలేదు. ఆ జిల్లా మంత్రిగారో, స్పీకర్‌గారో, డెప్యూటీ స్పీకర్‌గారో, గవర్నరు గారో వచ్చినపుడు రిపేరుచేయడం తప్ప ఒక లిస్టు ప్రకారం మెయిన్‌టెయిన్ చేస్తున్నారా అని అడుగుతున్నాను. రహదారి బంగళాలు నెలల తరబడి కరెంటుబిల్సు కట్టకపోయేటప్పటికి డిస్‌కనెక్టు చేయడం జరుగుతోంది. దానిలో అక్కడ కరెంటు వుండదు. నీరురాదు, చాల అసహ్యకరమైన పరిస్థితిలో వుంటున్నాయి. సబ్ డివిజన్సులోగాని, డివిజన్సులోగాని ఎంత చాకచక్యముగా నడుపుతున్నారో అర్థము చేసుకోండి. కరెంటు బిల్లులు ఎప్పటికపుడు పేచేసే పరిస్థితిలో లేవు. రోడ్సు ఏ విధంగా చూడండి. ఆర్ అండ్ బి వారికి చాల డిపార్టుమెంటు బిల్డింగ్సు అప్పగించారు. మెడికల్ అండ్ హెల్తు డిపార్టుమెంటు బిల్డింగ్సు, కాలేజెస్ బిల్డింగ్సు, పి.హెచ్.సి.లు ఆర్ అండ్ బి చేతుల్లో వున్నాయి. కలెక్టరు బిల్డింగు, ఎస్. పి. బిల్డింగు సక్రమముగా మెయింటెయిన్ చేస్తారు. మిగతా బిల్డింగుల గురించి పట్టించుకోరు. సాధారణముగా 3 సంవత్సరాల కొకసారి వైట్‌వాష్ చేయాలి. బాత్‌ట్యాప్స్ చెక్‌చేయాలి. ఏమీ చేయడంలేదు. ఆర్ అండ్ బి చేతిలోవున్న హాస్పిటల్ బిల్డింగ్సు పరిస్థితి చాల అధ్వాన్నముగా వుంది. రిపేరు చేయరు. స్థానిక శాసన సభ్యుని ఇంట్రెస్టువుంటే తప్ప రిపేరు చేయరు. ట్యాప్సు చెక్‌చేయరు. ఏమాత్రము మెయింటెనెన్స్ లేదు. కాలేజి బిల్డింగ్సు విషయంలోను మెయింటెనెన్సు లేదు. స్క్వేర్‌ఫీట్‌కి రు. 2.50 పైసల చొప్పున రెగ్యులర్‌గా బడ్జెటు తీసుకొంటారుతప్ప ఏమాత్రము మెయింటెనెన్సు జరగడంలేదు. దేనికైతే యిస్తున్నామో దానికి వినియోగపడుటలేదు. కొన్ని బిల్డింగ్సు పైన లక్షలు ఖర్చుపెడతారు. కొన్ని బిల్డింగ్సు పైన పైసాకూడా ఖర్చుపెట్టని పరిస్థితి వుంటుంది. అశ్వారావుపేట తాలూకాలో మంగపేటలో బిల్డింగు నిర్మాణం కోసము ఫండ్సు అలాట్‌చేసి 3 సంవత్సరాలైనది. టెండర్ పిలిచి దానిని పూర్తిచేసే పరిస్థితి లేదు. ఇంకొక డిపార్టుమెంటుకు దీని నిర్మాణము అప్పగించివుంటే ఈపాటికి అక్కడ హాస్పిటల్ ప్రారంభమై వుండేది, ఎస్టిమేట్సు తయారుచేసి టెండర్సు పిలిచే అవకాశంకూడా లేదా? విద్యాసంస్థల బిల్డింగ్సు సున్నముకూడా వేయని పరిస్థితివుంది. భావిభారత పౌరులుగా తయారయ్యే విద్యాసంస్థలు చూసినట్లే అర్థమవుతుంది. రాజధానిలో

వున్న ఉస్మానియా, గాంధీహాస్పిటల్స్ మాత్రమే కాకుండా అన్ని ప్రాంతాలలోని హాస్పిటల్స్ బిల్డింగ్స్ సక్రమముగా మెయింటెయిన్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. సి.ఇ. ఎస్.ఇ, సూపర్‌వైజర్ ఎవరిపవర్స్ వారికిచ్చి పనిచేయాలంటే బాగుంటుంది కాని మొత్తము పవర్స్ అన్నీ చీఫ్ ఇంజనీర్ చేతుల్లోనే పెట్టడం న్యాయం కాదు. టెండర్స్‌ని ఫైనలైజ్ చేయడానికి ఒక కమిటీని వేయాలి. ఒక మనిషిచేతిలో అధికారం వుంటే అన్యాయం జరిగే అవకాశం వుంది. టెండర్ కాస్టుకన్న పెర్సంటేజ్ కాస్టు ఎక్కువైంది. వర్క్ అయిన తరువాత పెర్సంటేజి యివ్వడమనేది అందరికి తెలుసు. కమిటీనివేస్తే ఇదంతా రెక్టిఫై అవుతుంది. ఇదివరకు హైలెవెల్ కమిటీలు వుండేవి. కమిటీ లెవెల్‌లో ఫైనలైజ్‌చేస్తే రెక్టిఫై అయ్యే అవకాశం వుంటుంది. రాత్రిపూటలలో రోడ్ ట్రాన్స్‌పోర్టు అధికారులు రోడ్‌కి అడ్డముగా టేపులను అడ్డముగా పెడుతున్నారు. డ్రెస్ వేసుకొని రోడ్‌కి అడ్డముగా నిలబడేటప్పటికి పోలీసువారు వచ్చారో, నక్సలైట్స్ వచ్చారో తెలియని పరిస్థితి వస్తోంది. అందువల్ల వెహికిల్ ఇనస్పెక్టర్స్ రాత్రిపూట రాకుండావుండే పరిస్థితి చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ : అధ్యక్షా, రోడ్సు, భవనాలు, మంత్రిగారు రవాణా శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దులను బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేయ దలచుకొన్నాను. ఈసారి భవనాలకు ఎక్కువ డబ్బు కేటాయించినట్లు లేదు. తగ్గినట్లు వుంది. దాదాపు 75 శాతం ఆఫీసులు ప్రైవేటు భవనాలలోనే వుంటున్నాయి. 10 సంవత్సరాల అద్దెపెడితే ఒక ఆఫీసు బిల్డింగ్ కట్టవచ్చు. అద్దె పే చేయడం తగ్గాలంటే ఆఫీసులకు భవనాల నిర్మాణం జరగడం మంచిది. భవనాల నిర్మాణములో స్టాండర్డ్సు మెయింటెయిన్ చేయలేకపోతున్నారు. వర్షాకాలము వచ్చేటప్పటికి పెంకుటింట్లో వర్షం కురిసినట్లుగా వర్షం పడుతోంది. సరిగా పనిచేయలేకపోతున్నారని చెబితే అధికారులను సస్పెండ్ చేస్తామని చెప్పడం జరుగుతుంది. దుర్వినియోగము జరగకుండా స్పెషల్ స్క్వాడుద్వారా సర్‌ప్రైజ్ చెక్‌చేయిస్తే బాగుంటుంది. దీని వల్ల దుర్వినియోగము, అవినీతి తగ్గించడానికి వీలవుతుంది. గెస్ట్‌హౌసెస్. విజయవాడలో 16 గదులతో గెస్ట్‌హౌస్ కట్టాలని తలపెట్టినట్లు వుంది. మహబూబ్‌నగర్‌లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వుంది. 2 గదులు మాత్రమే వున్నాయి. ఒకటి ఎ. సి., ఇంకొకటి నాన్ ఎ. సి. రూమ్. ఒకసారి కేంద్రమంత్రి మల్లికార్జునరావుగారు, రవాణాశాఖ మంత్రి సత్యనారాయణగారు. మంత్రి షకీర్‌గారు ముగ్గురు వచ్చారు.

ఈ ముగ్గురు మంత్రులను ఎక్కడ వుంచాలో అధికారులకు తెలియలేదు. ఎ. సి. రూమ్‌లో ఎవరిని వుంచాలనేది వచ్చింది. ఎవరు ముందువస్తే వారికి యివ్వాలను కొన్నారు. మల్లికార్జునరావుగారు ముందువస్తే వారికి ఎ. సి. రూమ్ యిచ్చారు. ఇంకొక గది సత్యనారాయణగారికి యిచ్చారు. షకీర్‌గారు మునిసిపల్ గెస్ట్‌హౌస్‌కి వెళ్ళారు. గెస్ట్‌హౌసెస్ తక్కువవున్న ప్రదేశాలలో ఎక్కువ రూమ్సుతో గెస్ట్ హౌసెస్‌ని నిర్మించాలని కోరుతున్నాను.

రోడ్లు అక్కడక్కడా కొన్ని వెడల్పు చేస్తున్నారు. అంతకుముందు రోడ్డు ఎంతడింటే బ్రిడ్జి అంతకడతారు. రోడ్డు వెడల్పు చేయడంవల్ల, తిరిగి బ్రిడ్జి వెడల్పు చేయాలి. కనుక ఫ్యూచర్‌తో ఎంతరోడ్డు ఎంతమేరకు వెడల్పు చేయవలచుకున్నామో అంచనావేసి, ముందే బ్రిడ్జి వెడల్పుగా ఉన్నప్పుడు ఆ మేరకు లేకపోవడంవల్ల వాహనాలు బ్రిడ్జిమీదనుండి పడిపోవడం జరుగుతుంది. నేషనల్ హైవేస్‌లలో, ఇంకా కొన్నిచోట్లకూడా ఈరకంగా జరుగుతోంది. ముందుగానే ఫ్యూచర్‌లో ఏమేరకు రోడ్డు వెడల్పు కాబడుతుందో చూసుకుని బ్రిడ్జిలు ఆ ప్రకారంగా కడితే ఉపయోగం గానూ, లాభంగానూకూడా ఉండగలదు. ఈ సంవత్సరం 18 ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం తలపెట్టారు. చాలాచోట్ల ఇవి లేకపోవడంవల్ల కష్టంగా ఉంది. వరంగల్ రూట్‌లో ఆరు, ఏడు వరకూ రైల్వే సిగ్నల్సు ఉన్నాయి. బస్‌లు కాని కార్లుగానీ పోవాలంటే ఎంతో సమయం పడుతోంది. కనుక టైము తగ్గించడానికి ఎక్కువగా ట్రాఫిక్ ఉండేచోట్ల ఓవర్‌బ్రిడ్జిలు కట్టాలి. నేషనల్ హైవేస్‌కు కేంద్రం డబ్బు ఇస్తుంది. కాని మెయిన్‌టెనెన్సు మాత్రం రాష్ట్రప్రభుత్వం చేయాలి. ఆపని సక్రమంగా జరగడంలేదు. హైదరాబాదునుంచి షాద్‌నగర్‌కు వెళ్ళే రోడ్డుపని మొదలు పెట్టి 5 సంవత్సరాలు అయినాకూడా పూర్తికాలేదు. ఈ పనులన్నీ త్వరితంగా పూర్తి కావడానికి తగు ఏర్పాట్లు చేయాలి.

ఇక కాలేజి భవనాల గురించి కొంతచెప్పాలి. గత సంవత్సరం మహబూబ్ నగర్‌లోని జడ్చర్లలో 18 లక్షల రూపాయలతో కాలేజి నిర్మాణం చేశారు. ఈసారి ఏమీ కేటాయించలేదు. వెనుకబడిన ప్రాంతాలు, హరిజన్, గిరిజన ప్రాంతాలు ఇక్కడ ఎన్నో ఉన్నాయి. ఆయా ప్రాంతాలలో కాలేజీ భవన నిర్మాణంకోసం ఎక్కువ డబ్బు కేటాయించాలి.

రోడ్లు వేసే విషయంలో స్టాండర్డు సరిగ్గా ఉండడంలేదు. ఆరంగుళాలు కంకర వేయాల్సింది నాలుగంగుళాలే వేస్తున్నారు. సరైనవిధంగా సూపర్‌వైజ్ చేయించి ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా చేయాలని కోరుతున్నాను.

రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దును సమర్థిస్తూ, కొన్ని సూచనలు చేయదలచుకున్నాను రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులకన్నా ప్రయివేటు బస్సులు ఎక్కువగా నడుస్తున్నాయి. హైదరాబాదు నుండి సాయంత్రం గం. 6-00 నుంచి రాత్రి గం. 10-00 వరకూ సుమారు 15 వాహనాలు బెంగుళూరుకు వెడతాయి. వాటికి ఓన్లీ స్టాండర్డు మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. అదేరకంగా ఆర్.టి.సి. కూడా మెయిన్‌టెయిన్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రయివేటు బస్సులలో టికెట్‌కు రు. 75 వరకూ తీసుకుంటారు. అదేరకమైన స్టాండర్డ్ మెయిన్‌టెయిన్ చేస్తూ, ఆర్.టి.సి. కూడా అదేరకంగా టికెట్ ధర వసూలు చేయవచ్చును. లాంగ్‌రూట్ బస్సులలో వీడియో ఏర్పాటుచేయాలి. హైదరాబాదునుండి 30 కి.మీ. దూరంలో జాంగీర్ పీరా అనే దర్గావుంది. నేను ఈ విషయం గతంలోకూడా చెప్పాను. ప్రతి ఆదివారం వందలమంది లారీలలో వెడుతూంటారు. ఎన్నోసార్లు లారీలు పడిపోవడం, ప్రజలకు ఇబ్బందులు కలగడం జరిగాయి. ఆదివారాలలో ఆర్.టి.సి. బస్సులను ఆప్రాంతానికి కొన్ని మళ్ళిస్తే బాగుంటుంది. ఆదివారాలు నగరంలో కూడా ఎక్కువ రద్దీ ఉండదు. దయచేసి మంత్రిగారు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తగిన చర్య తీసుకోవాలని కోరుచున్నాను.

తరువాత కి.మీ. పర్ లీటర్ అనేది ఆర్.టి.సి లో ఇంట్రడ్యూస్ చేశారు. ఒక లీటరుకు ఎన్ని కిలోమీటర్లు తిరగాలనేది పెట్టారు. డ్రయివర్లు ఏంచేస్తారంటే ఉతార్ వచ్చినప్పుడు ఇంజన్ ఆపేస్తారు. ఎత్తు వచ్చినప్పుడు మళ్ళీ స్టార్టు చేస్తారు. స్పీడ్ బ్రేకర్లుంటాయి. ఇందువల్ల టైము వృధా అవుతుంది. వారు ఇచ్చిన రిపోర్టు ప్రకారమే ప్రతిరోజు 264 కి.మీ. తిరిగితే, ఇప్పుడు 262 కి.మీ.కు వచ్చింది. కారణాలేమంటే రోడ్లు సరిగ్గా ఉండకపోవడమేకాక ఇదొకటి. కనుక ఏమిచేసినా ప్రజలకు అసౌకర్యం లేకుండా చేయాలి.

ఓవర్‌లోడింగ్ అని బస్సులను చెక్ చేస్తుంటారు అదీ ఆఫీసు టైములో, స్కూలు టైములో చేస్తారు. ఇదెంతో అసౌకర్యంగా ఉంటుంది. కనుక ఆ టైములలో కాకుండా మిగతా టైములో చెక్ చేయాలని కోరుతున్నాను.

ఇక బస్‌స్టాండ్స్ నిర్మాణం తలపెట్టారు. ఎంతో బాగుంది. గద్వాలలో బస్ స్టాండ్ నిర్మాణం జరిగినా ఎందుకో ఓపెనింగ్ మాత్రం కాలేదు. కనుక నిర్మాణం అయిన వాటికి త్వరగా ఓపెనింగు చేయాలని కోరుతున్నాను ఇక వివాహాలకు విహార యాత్రలకు ప్రయివేటు సర్వీసులను తీసుకుంటున్నారు. ఆర్.టి.సి. వారు ఇస్తారు కాని పాసింజెర్లకు వేసే రేటే కలెక్టు చేస్తారు. కనుక ఆర్.టి.సి. కన్‌సెషనల్ రేట్లు యివ్వాలి. కంట్రాక్టు బస్సులను తక్కువచేస్తే మంచిది. ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. బస్సులు స్టేజివద్ద సరిగా ఆగవు డ్రయివర్లకు చెప్పి, సరిగా స్టేజీలలో ఆపే ఏర్పాటు చేయాలి. 76-77లో ఆర్.టి.సి.వారు ప్రయోగాత్మకంగా 10 మినీబస్సులను కొన్నారు. అవి సరిగా నడవడంలేదని రిపోర్టు వచ్చినా మరో 55 బస్సులను తయారు చేయించారు. సరిగా నడవనందున పల్లెటూర్లకు పంపారు. అక్కడా సరిగా నడవడం లేదు. తీసేసారు. ప్రభుత్వం ఇటువంటి అనాలోచిత కార్యక్రమాలు చేపట్టకుండా, ప్రజలకు పనికివచ్చే కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాను. క్రొత్త బస్సులు వేస్తున్నారు. ఇవి ఆర్డినరీ సర్వీసులకే వేస్తున్నారు. ఎక్స్‌ప్రెస్ బస్సులు పాతవే ఉంటున్నాయి. ఎక్స్‌ప్రెస్ బస్‌లు క్రొత్తవి వేయాలని కోరుతున్నాను. నాకీ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి : అధ్యక్షా, నేను వెంకటగిరి శాసనసభ్యుడిని. క్రొత్తగా ఎన్నిక అయినాను. మంత్రిగారితో బస్ స్టాండుకు ఫౌండేషన్ వేయించుకున్నాను. జనరల్ మేనేజరుగారు రు. 6,75,000 రిలీజు చేసినట్లు కాగితం వచ్చింది. వచ్చికూడా సంవత్సరం అయింది. అదేరోజు గూడూరులోకూడా ఫౌండేషన్ వేశారు. అది పూర్తి అయింది. ఇదిమాత్రం పూర్తికాలేదు. గూడూరు మెంబరు నోరుగలవారు కనుక పనిచేయించుకోగలిగారు. నేను నోరులేనందున చేయించుకోలేక పోయాను. సంవత్సరం పైన నెల అయింది. ఏమీకాలేదు. పునాదిరాయి అట్లాగే ఉంది. అది సమాధిరాయో, పునాదిరాయో తెలీకుండా ఉంది. జనరల్ మేనేజరుకు వ్రాస్తే డబ్బు రిలీజు చేసాము. పని అవుతుందంటారు. ఏమీ జరగడంలేదు? ప్రక్కనే ఉన్నదానికి పని అయ్యి, ఇది కాకపోతే ఎట్లాఉంటుందో ఆలోచించాలని కోరుతున్నాను.

మా వెంకటగిరి ఏరియాలో ప్రయివేటు బస్సులలో టాప్‌మీద ప్రయాణం చేస్తుంటారు. గవర్నమెంటు బస్సులు ఖాళీగా పోతుంటాయి. ఇది చిల్లరకేసు అనిపిస్తుంది. అధికారులు ఏమిచేస్తున్నారో తెలియదు. గవర్నమెంటు బస్సులు ఖాళీగా

పోతాయి. ప్రయివేటు బస్సులు ఓవర్ లోడుగా ఉంటాయి అధికార్లు ఎందుకు తనిఖీ చేయడంలేదో అర్థంకాదు. నేను ఎన్నోసార్లు ఆర్.టి.వో. ని కూడా కలిసాను. ఐదెంతో ప్రమాదకరమైనది. ఆర్.టి.సి. బస్సులు ఖాళీగా తిరిగితే గవర్నమెంటుకు నష్టం వస్తుంది. ప్రజలకు ఎంతో అసౌకర్యం కలుగుతుందని విజ్ఞప్తి చేసినా పట్టించుకునే నాధుడులేడు. ఒకసారి శ్రీనివాసులురెడ్డిగారు ట్రాన్స్‌పోర్టు చైర్మన్‌గా ఉన్నారు ఆయన పండ్లూరు అనే గ్రామానికి బస్‌షెడ్ శాంక్షన్ అయిందనే కాగితం సర్పంచ్‌కి ఇచ్చారు. మూడు సంవత్సరాల నుంచి ఆ కాగితం ఆ సర్పంచ్ జేబులో ఉంది. శ్రీనివాసులురెడ్డిగారు శాంక్షన్ చేయించిన దానిని నేను పోగొట్టినట్లుగా వారు అభిప్రాయ పడుతున్నారు. ఏమిచెప్పాలో నాకు అర్థంకాకుండా ఉంది. దయచేసి మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను. అసలు శాంక్షన్ అయినది ఎట్లాపోతుంది? ఆ రకంగా రాసుకుని జమాఖర్చు లేసుకున్నారా ? అసలు అక్కడ బస్ షెడ్ కట్టే ఆలోచన ఉందా ? అవి 10 గ్రామాలకు సెంటర్. కనీసం నీడకు చెట్లుకూడా లేవు. జనం నిలబడి ఉంటారు.

ఆరిమానుపాడు, బిల్లమానిచేను, గుర్రంకొండ, పెదపర్య, భువనగిరిపాడు, పోలిపాడు ఇటువంటి గ్రామాలకు తాలూకా హెడ్ క్వార్టర్సు సమితి హెడ్ క్వార్టర్స్ నాయుడుపేట. ఈ హెడ్‌క్వార్టర్స్‌కు బస్‌లేదు, వేయండి. ఆ ఆలోచనే చేయడం లేదు. ఈ నాయుడుపేటకు పోవాలంటే ప్రైవేటు బస్సువాళ్ళు గూడూరు తీసుకుపోతారు. ప్రైవేటు బస్‌లో గూడూరుపెళ్ళి, మళ్ళీ వెనక్కు 20 మైళ్ళు రావాలి. ఒక గవర్నమెంటు ట్రాన్సుపోర్టు బస్‌ను తాలూకా హెడ్‌క్వార్టర్సు, సమితి హెడ్ క్వార్టర్సుకు వేయడం న్యాయంకాదా అని నేను అడుగుతున్నాను. దానిని పరిశీలించే నాధుడు లేకపోతే ఏమనుకోవాలి? ఈ సంవత్సరం నుంచి 20 సారులన్నా విజ్ఞప్తి పంపించి ఉంటాను. కాని ఆ సమస్య తీరలేదు. పబ్లిక్ వర్క్సు అన్నారు. అసలు రోడ్లు మాకు ఉన్నాయో లేవోకూడా తెలియదు. వర్షం కురిస్తే బస్సులుపోవు. రెండు హైవేస్ రోడ్లు కలిపేటటువంటి, గొల్లపూడినుంచి, పెదపల్లి రైల్వేస్టేషను వరకు ఆర్ అండ్ బి రోడ్సు అవి. వర్షంకురిస్తే ఒక్క ఊరికికూడా బస్సుపోదు. పోయిన సారి బడ్జెటులో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక 25 లక్షల రూపాయలు శాంక్షన్ చేశారు. ఒక లక్షరూపాయలుకూడా ఖర్చుపెట్టలేదు. ఎందుకు ఖర్చుపెట్టలేదు? ఒక్క పైప్ కల్వర్టుకూడా వేయించుకోలేదు. వాస్తవానికి కారు కాదుకదా, ఒక పెద్ద బండి కూడా పోదు. డబ్బు ఎలాట్ చేసినాకూడా, 20, 30 గ్రామాలకు సౌకర్యంగా ఉండే

చోట్ల కనీసం పైప్ కల్వర్ట్సుకూడా వేయించుకోలేకపోయాము అంటే ఎంత దారుణ మైన పరిస్థితి ? ఇంజనీర్లు ఏమిచేస్తున్నట్లు ?

గెస్టు హౌసులు అన్నారు. ఈ గెస్టు హౌసులకు రియల్‌గా సర్వెంట్సును అపాయింటు చేశారా? లేదా? ఎన్.ఎమ్.ఆర్ లు ఉన్నారు. వారికి గెస్టుహౌసుమీద ఎంతవరకు బాధ్యత తీసుకుంటారు ? ఏమి రక్షణ ఉంటుంది? అనేక ట్రావెలర్సు బంగ్లాలో రెగ్యులర్ అపాయింట్‌మెంటు వాచ్‌మెన్‌గాని, సర్వెంటుగాని ఒక్కమనిషి ఉండడు. ఎన్.ఎమ్.ఆర్. ఏమి జవాబుదారి ఉంటాడు? వాడు కూలివాడు. ఈరోజు మధ్యాహ్నం పోతే ఎల్లుండివస్తాడు. అక్కడవుండే ప్రాపర్టీస్‌కు రక్షణ ఏమిటి ? రెగ్యులర్ అపాయింట్‌మెంటు వేసుకోడానికి వీలులేదు. ఎన్.ఎమ్.ఆర్. అయితే మనం చెప్పిన మనిషిని వేసుకోవచ్చు, అన్నట్లుగావుంది. కాని ఒకబాధ్యత అంటూ లేదు. ప్రభుత్వ అడ్మినిస్ట్రేషనుగానీ, రెగ్యులర్ అపాయింటుమెంటు ఇవ్వడానికి, ఒక రక్షణ ట్రావెలర్సు బంగ్లాకు ఉండాలి అనేటటువంటి ఆలోచన గవర్నమెంటుకు లేదు.

మెయిన్‌రోడ్ల పరిస్థితి చూడండి. మొన్న నేను మా వూరికి కారులోపోతే రెండోరోజు సాయంకాలానికి చేరాను. 12 గంటలు జర్నీచేయవలసిన గూడూరు ఏరియాకు, హైదరాబాదునుంచి 24 గంటలలో పోవడం జరిగింది. అది చాలాస్పీడుగా పోతే. ఎందుకు ఇంత దారుణమైన పరిస్థితి ఉందో అర్థంకావడంలేదు. లారీ అయితే పోతుందేమో కావి కారుమాత్రం క్రింద తగలకుండా పోయే పరిస్థితిలేదు. ఈడబ్బు ఎందుకు ఖర్చుపెట్టరు ? ఇంజనీర్లమీద ఎందుకు చర్యతీసుకోరు ? సెంట్రల్ గవర్న మెంటు నుంచి అప్మగం లైట్‌హౌసుకు రు. 70, 80 లక్షలదాకా యిచ్చారు. మూడు సంవత్సరములయినవి. తాబేలుతో పోటీపెట్టుకుంటే ఆ రోడ్డుకంటే తాబేలే స్పీడుగా నడుస్తుంది. రెండుమైళ్ళుకూడా వేయలేదు. దానిమీద ఒక ఇనస్పెక్టరునుగాని, లేదా శాసనసభ్యునికానీ ఒక కమిటీవేసి చూడండి. ఇంతడబ్బు మనకుఉండీ, సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చిన రు. 80 లక్షలు, మన గ్రాంట్సు, ఇచ్చినాకూడా, అప్మగం లైటుహౌసు 2 మైళ్ళుకూడా వేసుకోలేకపోతే ఇంజనీర్లమీద ఎంతవరకూ గవ్నరం ఉంటుంది ? ఏమిపని జరుగుతోంది అని ఆలోచించి సత్వరచర్యలు తీసుకోవా అని మనవిచేస్తున్నాను.

శ్రీమతి కె. ప్రభావతమ్మ : అధ్యక్షా, ఈనాడు డిమాండ్సుమీద ప్రత్యక్షంగా ఎదుర్కొంటున్న పరిస్థితులను గురించి అందరు మెంబర్సు రకరకాలుగా మాట్లాడారు. ఆర్ అండ్ బి కాకుండా ఆర్.టి.సి. కూడా ఉంది. శ్రీనివాసులురెడ్డిగారు ఇప్పుడు ఆర్ అండ్ బి మినిష్టరుగారయినా, ఇదివరకు చైర్మన్‌గాకూడ ఉండడం జరిగింది వారికి ఆ రెండు సమస్యలూ బాగాతెలుసు. పోయినసారి ఇదే అసెంబ్లీలో, లాస్టు అసెంబ్లీలో, కాంగ్రెసు గవర్నమెంటుకు కూడా చెప్పడం జరిగింది. ఆర్.టి.సి. వాళ్లు సక్రమంగా బస్సులు నడపడంలేదని నేను చెప్పాను. 100 కిలోమీటర్లకంటే తక్కువ ఉన్న బస్సురూట్సు అనీకూడా ఆక్షన్‌వేసి, ఆడబ్బులు ఆర్.టి.సి. వాళ్ళకు ఇస్తే, ఉన్న బస్సులను స్టెబిలైజ్ చేసుకుని కొత్త బస్సులుగా చేసుకుని వాళ్ళు స్టెబిలైజ్ అయ్యాక కొత్తరూట్సు టేకప్ చేయడానికి వాళ్ళకు అనుకూలంగా ఉంటుంది. వాళ్ళకు పైనాన్సుకూడా దొరుకుతాయని చెప్పడం జరిగింది. ఆర్.టి.సి. నేషనలైజేషను పద్ధతిమీద చేయలేకపోయారు. దయచేసి మీరయినా చేయండి. సర్టెన్ రూట్స్ బిలో 100 కిలోమీటర్సు ఏదయితో నష్టం వస్తుందో, నడపకుండా ఆపుతున్నారో, ఆక్షన్‌వేసి ఆ వచ్చిన డబ్బుతో, అద్దాలులేక, డోర్సులేక బసెస్ అన్నీకూడా పగిలి నడవలేని పరిస్థితిలో ఉన్నవాటికి ఈ డబ్బుతో రిపేరు చేయించుకుని కొత్త బస్సులుగా తెచ్చుకున్నట్లయితే బాగుంటుంది. మిగతా రోడ్లుకూడా తీసుకునే దానికి, డబ్బులు సంపాదించుకునే దానికీ మార్గంగా ఉంటుంది. దీనిని చేయలేదు. ఈ ఆర్.టి.సి. అంటే మా పల్లెలో ఒక చిన్న నిర్వచనం ఉంది. అదేమంటే రాదు, తెలియదు, చెప్పలేము అని. మరి ఆ పరిస్థితి కలుగచేయడానికి కారణం ఏమిటి? కొత్త జనరల్ మానేజర్ డైనమిక్ మ్యాన్ ఉన్నప్పటికీ కూడా ఇలా జరుగుతున్నదీ అంటే చాలా ఆశ్చర్యంగా ఉన్నది. బస్సులువచ్చే టైమింగ్సు ఏం మెయిన్‌టెయిన్ చేస్తున్నారు? నాలుగు బస్సులుఉంటే ఆ నాలుగూ ఒకేసారి, ఒకేపిరియడ్‌లో, స్టాప్‌నుంచి పాస్ అయిపోతాయి. ఆ తరువాత 2, 3 గంటలవరకూ బస్సుఉండదు. దీనిని కంట్రోల్ చేయలేదా? అలాగే ఈ పి.యల్.టి. సర్వీసు. చాలా ఉత్సాహంగా గ్రామ గ్రామానికి బస్సు అన్నప్పుడు చాలా బాగుంది. వేసిన బస్సులన్నీకూడా మరి ఏమయ్యాయి ? గ్రామాలలో ఎమ్. ఎల్. ఏ లకు ఉన్న కాసింత విలువకూడా తగ్గిపోతుందేమో అనిపిస్తోంది. గవర్నమెంటులో పి.యల్.టి సర్వీసు శాంక్షన్‌చేసి నడిపిస్తున్న బస్సులు ఈనాడు నడవడంలేదుఅంటే ఎందుకు నడవడంలేదు అనేది మీరు

చెప్పాలి. మీకు ఆదాయం రావడంలేదని నడపడంలేదా ? నడపకూడదని అని నడపడం లేదా ? అనేది మీరు క్లియర్ చేయాలి. మా కాన్‌స్టిట్యుయన్సీలో దాదాపు 7, 8 బస్సులు వేసారు, అవి ఇప్పుడు నడపడంలేదు. ఈ విషయాన్ని రకరకాలుగా ఎన్నో పర్యాయాలు మేము ఏరియా మేనేజర్‌కు, డివిజనల్ మేనేజర్ గారికి, డిపో మేనేజర్ గారి దృష్టికి తీసుకువచ్చినా ఇంకా స్టాపు కానటువంటి పరిస్థితిలో పి. యల్. టి. సర్వీసు ఉంది. సక్రమంగా ఈ పి.యల్.టి సర్వీసును నడపాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. రోడ్ల గురించి మీద్వారా శ్రీనివాసులురెడ్డి గారికి తెలియజేసేది ఏమంటే పోయిన సంవత్సరం వారుకూడా మెంబరుగా ఉన్నారు. అప్పుడు సిద్దవటం దగ్గర ఖాదర్‌బంగ్లావద్ద జరిగిన ఘోరమైన పడవ ప్రమాదంలో ఎంతోమంది చనిపోయారు. మీరు టేకప్ చేయబోయే వర్కు అనిమాత్రం మీ బడ్జెటులో సూచించడం జరిగింది. అలాకాకుండా కనీసం ఇంకొకమారు అలాంటి పడవప్రమాదం జరగకుండా, ఒక సంవత్సరం లోపల ఆ బ్రిడ్జిని కంప్లీటు చేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, కడప, రేణిగుంట్ల, రోడ్డుమీద ఒంటిమిట్ట దగ్గర ఒక నారో కల్‌వర్ట్ వుంది. దానిమీద ఇప్పటికే దాదాపు 10 వరకు ప్రమాదాలు జరిగాయి. ఆకల్‌వర్ట్‌ను ఎందుకు వైడన్ చేయడంలేదో నాకు అర్థం కావడంలేదు. దయచేసి వెంటనే ఆ కల్‌వర్ట్‌ను వైడన్‌చేసి, ఇకమీదట అయినా ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతున్నాను. ఏదయినా ఆఫీసు పనిమీద వెళ్ళేవాళ్ళు వీధి, వీధి తిరిగి ఆఫీసులు వెతుక్కోకుండా ప్రతి జిల్లాలోకానీ, ప్రతి తాలూకాల్లో కాని ఒక ఆఫీసు కాంప్లెక్సుకట్టి మొత్తం ఆఫీసులన్నీ ఒకేచోట లొకేట్‌చేస్తే అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు రెండువిధాల మేలు కలుగుతుంది. గవర్నమెంటుకు ఓపినంత డబ్బు ఈ అద్దెలక్రింద ఖర్చుపెట్టకుండా జరుగుతుంది. అలాగే డిస్ట్రిక్టు హెడ్‌క్వార్టర్సులో కలక్టరేటులో రెండు అంతస్తులమీద పెద్దభవనాలు కట్టి, అన్ని ఆఫీసులు ఒకేచోట లొకేట్ చేసినప్పుడు సర్వసామాన్యమైన మానవునికికూడా మీ సిద్ధాంతం ప్రకారమే ప్రతి ఆఫీసు అందుబాటులో వుండగలదు. అవసరమైతే బ్యాంకునుంచి కూడా లోనుతీసుకుని భవనాలు కట్టి, తరువాత మనం ఇప్పుడు యెలాగయితే ప్రవేటు పార్టీసుకు అద్దెచెల్లిస్తున్నామో అదే పద్ధతిలో బ్యాంకుకు తిరగకట్టడానికి అనుకూలంగా చేసి ఈ ఆఫీసు కాంప్లెక్సులను శ్రీనివాసులరెడ్డిగారు టేకప్‌చేసి, ఒక నావల్ ఐడియాలాగ పెడితే చాలా బాగుంటుంది. వారు సమర్థులు, బాగా తెలిసినవారు, చేయగలరనే వుద్దేశ్యంతో ఈ సలహా

తెలియజేస్తున్నాను. ఇప్పుడే మన చంద్రశేఖరరెడ్డిగారు ఈ ఆర్. టి. సి. షెల్టర్స్ అన్నారు. ఇవి కడతామన్నారు. బాగానేవుంది. కొన్ని కట్టిన తరువాత, ఇప్పుడు తాజాగా మేము వింటున్న విషయం ఆర్. టి. సి. వాళ్ళు షెల్టర్స్ కట్టడం మానివేసినారని. షెల్టర్స్ కావాలనుకుంటే పంచాయతీ వాళ్లే కట్టుకోవాలని అంటున్నారు. అంతకుముందు ఆర్.టి.సి.వాళ్లు కట్టారు. ఇప్పుడు శాంక్షన్ అయినది తెలిసి అడిగితే ఈ సమాధానాలు మాకు వస్తున్నాయి. అన్నిటికి పంచాయితీలు వుండవు. కొన్ని రోడ్లు కూడలిలో ఎవరికి సంబంధంలేని ప్రదేశంలోకూడా బస్సులను ఆపడం జరుగుతుంది. అక్కడినుంచి గ్రామాలకు ప్రజలు నడిచిపోయేవారుకూడా వున్నారు. దయచేసి ఈ ఆర్.టి.సి. షెల్టర్స్ ఎక్కడెక్కడ అవసరం అయితే అక్కడంతా టేకప్ చేయాలని కోరుతూ మీరు నాకీఅవకాశాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, రవాణా శాఖామాత్యులగారిని కొన్ని ప్రశ్నలు అడగదలచుకున్నాను. పరిపూర్ణ ప్రయోజనాత్మకమైన ప్రజాస్వామ్య ఫలితాలు అందించాలనే తాపత్రయంతో, ప్రజా సేవయే మా కర్తవ్యమని బ్రహ్మాండంగా బస్సులపైన వ్రాయడం, తద్వార ప్రజలకు అనేక రకాలైన సౌకర్యాలు సమకూరుస్తామనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాలు చేపట్టడం, పేరువరకు చాలాచక్కగా వుంది. మా ప్రాంతాలలోని ప్రజలు అంటూవుంటారు. ఆర్.టి.సి అంటే రాదు తెలియదు, చెప్పలేము అనే నిర్వచనం. ఆర్.టి.సి. ఎక్స్‌పాన్షన్, ట్రాఫిక్ మెరుగు చేసే పద్ధతులనుబట్టి, తప్పనిసరి సౌకర్యాలను ఈ ప్రభుత్వమయినా ఏర్పాటు చేస్తుందనే అభిప్రాయంతో ప్రజలు మనలను, ఈ తెలుగుదేశం పార్టీని అభిమానించారు. అమితమైన మెజారిటీతో గెలిపించిన తరువాతకూడా ఆర్.టి.సి.లో ఏ రకమైన అభివృద్ధి లేదని చెప్పడానికి విచారిస్తున్నాను. దాదాపు 10 సంవత్సరాల కాలంగా రాజకీయ కుతంత్రాలతో అనంతపురం ఆర్.టి.సి. బస్సు కాంప్లెక్సు కొరకు నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేపట్టకపోవడానికి కారణం ఏమిటి? గతంలో రాజకీయ నాయకులు అటని, మరికొందరు ఇటని పలురకాలైన అభిప్రాయభేదాలతో కుంటుపడి ఈ నాటివరకు జిల్లాస్థాయితో, రాయలసీమ ప్రాంతాలతో అత్యంత కీలకమైన, ముఖ్యమయిన బస్సు కాంప్లెక్సు ఎందుకు నిర్మాణం జరగలేదు? రెండవది అనంతపురం జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అప్రూవ్‌డ్ రూట్లు, ప్రపోజ్డ్ రూట్లు అని కొన్ని రకాలైన పద్ధతులతో అవలంబిస్తున్నారు. తప్ప, ఆంధ్రరాష్ట్ర రవాణాసంస్థ నడపలేన

టువంటి నిస్సహాయస్థితిలో వున్నప్పుడు, వారి ఆర్థికప్రమేయంకానీ, సాంకేతిక కారణంగా కానీ ఏమయినా ప్రజల ఇబ్బందులను గుర్తించి. ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయలేని నిస్సహాయస్థితిలో ఈ ప్రభుత్వం వున్న సందర్భంలో అక్కడ నడపడానికి ట్రాఫిక్ లేదని కొంత, రోడ్లు సరిగ్గాలేవని కొంత స్టాటిస్టిక్సు ఇన్వెస్టిగేషన్సు వగైరాలు స్టార్టుచేయడం వరకే పరిమితమా? మోటార్‌బుల్ కాకుండా మోటర్‌బుల్ రోడ్లు అని ప్రజల ఇబ్బందులను గుర్తించి చేయకపోవడకే పరిమితమా? ప్రవేటు వాహనాలను నడపడానికి సిద్ధంగావున్న సందర్భంలో వీళ్ళ కార్యక్రమాలను ప్రణాళికలను విరమించుకుని ప్రవేటు ఆపరేటర్సు ద్వారా ప్రజలకు ఏమయినా సహాయం చేయడానికి ప్రభుత్వం సరైన ఆలోచన ఏమయినా చేసిందా? హైద్రాబాదు నుంచి బెంగుళూరు వరకు సూపర్‌డీలక్సు బస్సులు కొన్ని వున్నాయి. ఇదివరకు జడ్చర్ల, కర్నూలు ప్రాంతాలలో స్టాపేజీ వుండేది, కాని మన మేనేజీంగు డైరెక్టరు కానీ, దానికి సంబంధించిన అధికారులు కానీ. మధ్యన స్టాపేజి వుండడంవల్ల సకాలంలో గమ్యం చేరడానికి వీలుకాదు. తద్వారా ప్రవేటు వీడియోకోచస్‌వున్న, సర్వ సౌకర్యాలు అమర్చిన ప్రవేట్ ఆపరేటర్స్ బస్సులలో పోవడానికి ఎక్కువ ప్రయాణీకులు సన్నాహం అవుతున్నారనే దృక్పథంతో, వారిలా సకాలంలో అంటే ప్రవేటు ఆపరేటర్సు ఎంతకాలంలో బెంగుళూరు చేరుతున్నారో అదేకాలంలో చేరడానికి ఏర్పాటు చేయడానికి వీలుగావున్న వుద్దేశ్యంతోటి ఈ రెండు స్థలాలో అపుదల ఆనేది చేయకపోవడం ద్వారా అధ్యక్షా రీసెంట్‌గా హైద్రాబాదు ఎక్స్‌ప్రెస్సు బస్‌లో ప్రయాణం చేసిన సందర్భంలో మొత్తం 16 మంది ప్రయాణీకులు వుంటే అందులో 10 మంది శాసనసభ్యులు, ఎం.ఎల్.సి.లు ఆరుమందిమాత్రప్రయాణీకులు వున్నారు. 8 గంటలకు వెళ్ళవలసిన బస్సు 8–5 నిమిషములు, 8-10 నిమిషముల వరకు ఆపడం లేదు. కండక్టర్లు అనండి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్సు అనండి. శాసనసభ్యులమయిన మేము కొన్ని సందర్భాలలో అయ్యా, 5 నిమిషములు ఆపడం వలన ఎంతోమంది ప్రయాణీకులు వస్తారు. ఆరుమంది ప్రయాణీకుల కొరకు ఇంత ఖర్చుపెట్టుకుని ఈ బస్సు బెంగుళూరు వెళ్ళడం ద్వారా నష్టం వస్తుంది. ఈ ఆర్.టి.సి. సంస్థ ఇప్పటికే ఆర్థిక అఘంగళంతో సర్వవ్యాప్తమై పీడించబడి జీవచ్ఛంలా తయారు అయింది. ఆర్థిక వనరులను అభివృద్ధి చేసుకోవలసిన గురుతరబాధ్యత నైతికబాధ్యత వుందన్న విషయాన్ని శాసనసభ్యులమయిన మేము చెప్పిన సందర్భాలుకూడా అందులో పని చేసే కండక్టర్లుకానీ, దానికి సంబంధించిన అధికారులుకానీ నిర్లక్ష్యంతో ఈ సంస్థ

అభివృద్ధి కావాలనే తాపత్రయాన్ని, ఆదుర్దాను ప్రదర్శించకపోవడం వలన అడుగడుగునా ఇది ఆర్థికంగా దెబ్బతినడానికి అవకాశం వుంది. ఉద్యోగులలో తగిన శ్రద్ధాభక్తులు లేకపోవడం వలన ఆర్.టి.సి. నష్టపోతుందనే విషయం సభాముఖంగా నేను తప్పనిసరిగా చెప్పుతున్నాను. దానిని రెక్టిఫై చేసి ఆర్.టి.సి. ఆర్థిక పరిస్థితులను పెంచడం ద్వారా పల్లెటూర్లలో కూడా ప్రజల ఆవశ్యకతను, అవసరాలనుబట్టి బస్సుల సౌకర్యాన్ని పెంచే అవకాశం వుందనే దానిని గూర్చి ఆలోచన చేస్తారా ? ప్రతి శాసనసభ్యుణ్ని పల్లెటూర్లలోని ప్రజలు మొట్టమొదట అడుగుతూ వుండేది బస్సు సౌకర్యం, రోడ్లు. ప్రపోజ్ చేసామనో, లేదా 25 వేలరూపాయల స్కీము శాంక్షన్ అయిందనే మాటలుతప్ప వేరేవిలేమ. ఆర్.టి.సి. వాళ్ళు నడవలేని స్థితిలో ప్రవేటు ఆపరేటర్లు నడపడానికి సిద్ధంగా వున్నప్పుడు వాళ్ళను ఎందుకు అనుమతించడంలేదు? ఆర్.టి.సి. వాళ్ళు నడపడమో లేక మరొకరు నడిపితే వారికి సహకరించడానికికూడా సంకుచితమైన ధోరణితో ప్రభుత్వం ఆలోచన చేయడం ధర్మంకాదు అధ్యక్షా. ఈ ప్రభుత్వంకానీ, ఏ ప్రభుత్వంకానీ ప్రజల ఆవశ్యకతను, అవసరాలను అర్థంచేసుకుని సహృదయంతో వారి కార్యక్రమాలపట్ల శ్రద్ధాభక్తులతో వ్యవహరించడం మాత్రం బాధ్యత అనే దృక్పథంతో, ఆర్.టి.సి. నడపలేని పరిస్థితులలో, మోటార్ బుల్ రోడ్లుకానీ, మరి ఏ కష్టమైనా తప్పించడానికి ప్రవేటు ఆపరేటర్లు సిద్ధంగా వున్నప్పుడు వాళ్ళకు తగిన విధంగా పర్మిషన్ యివ్వడానికి ఆర్.టి.సి. వాళ్ళు సిద్ధంగా వున్నారా ? అదేవిధంగా అనంతపురంలో రోడ్లు మరియు బిల్డింగ్సు విషయంలోకి వస్తే చిత్తూరులో మూడు ఆర్ అండ్ బి డివిజన్సు, కడపలో రెండు ఆర్ ఆండ్ బి డివిజన్సు వున్నాయి. వాళ్ళకు నదీజలాలు వున్నాయి. అనేక రకమైన పరిస్థితులు అనుకూలంగా వున్నప్పటికీ కొన్ని ప్రాంతాలలో నదీజలాలు లేక ఆర్థిక అమంగళంతో అనునిత్యం బాధపడుతూ వున్నారు. రోడ్లు, ఇంకా ఇంకా ఇతర సౌకర్యాలు కూడా మేము అభివృద్ధి చేసుకోవాలనే పరిస్థితులలో వున్నప్పటికీ అనంతపురం జిల్లాలో ఇంతవరకు ఆర్ ఆండ్ బి సబ్ డివిజన్ ఒక్కటేవుంది. ఈ విషయాన్ని మంత్రిగారికి ప్రభుత్వ దృష్టికి అనేకమంది శాసనసభ్యులు తీసుకరావడం జరిగింది. వీటన్నిటినీ ఆలోచన చేస్తున్నామని అంటున్నారేకాని, ఈ రోజువరకు ఏ రకమైన లిఖిత పూర్వకమయిన ఆర్డర్లు ఇంతవరకు చేయలేము. దీనికి కారణం ఏమిటి? అనంతపురం జిల్లాలో ముఖ్యంగా నా కాన్స్టిట్యుయెన్సిలో రామగిరి గోల్డుమైన్సు వున్నాయి. జిల్లా పరిషత్ వాళ్ళకు ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంవల్ల కానీ, ఆర్ అండ్ బి

వాళ్ళు చక్కగా తీర్చిదిద్దగల సమర్థులు అనే దృక్పథంతో కానీ ఆ ప్రాజెక్టు ఆఫీసరు జిల్లాపరిషత్‌వాళ్ళు ఆర్ అండ్‌బి కి హాండ్‌ఓవర్ చేయడం జరిగింది. వీటన్నిటికి మించి ప్రాజెక్టు ఆఫీసరు మైనింగ్ డిపార్టుమెంటునుంచికూడా కావలసిన ఆర్థిక సహాయం చేయడానికి సిద్దంగా వున్నారు. ఈ రోజు ప్రొడక్షన్ ప్రారంభంచేసే పరిస్థితికి ఎదిగింది. తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన వనరులు ఆర్థితాభివృద్ధి చెందడానికి వీలున్న సందర్భంలో ఈ మైనింగు యాక్టివిటీస్ సకాలంలో జరగడానికిగాను ఆ రోడ్డు టేకప్ చేయమని చెప్పి మంత్రిగారికి ఇదివరలో మేము రిక్వెస్టు చేయడం జరిగింది. జిల్లాపరిషత్ నుంచి ఆర్ అండ్ బి కి హాండోవర్ చేస్తున్నమాట వాస్తవమేనా ? వాళ్ళ ఫండ్సు ఏర్పాటుచేసినమాట వాస్తవమేనా ? ఆ సందర్భంలో ఆకార్యక్రమాన్ని అనంతపురంలో పూర్తిచేయడానికి ఈ ప్రభుత్వం ఏమైనా నిర్ణయం తీసుకుందా ? వెనుకబడిన ప్రాంతమైన అనంతపురం జిల్లాకు 2 కోట్ల 30 లక్షల రూపాయలు ఇదివరలో కేటాయించివుంటే, అధికారుల నిర్లక్ష్యంవల్ల కానీ, అట్టహాసంవల్ల కానీ కారణం ఏమయినా నేను చెప్పదలచుకోలేదు. దురదృష్టవశాత్తు ఒక లక్ష 80 వేలు మాత్రం ఖర్చు కాబడినవి. మిగిలిన నిధులు ఈరోజు వరకు ఖర్చుచేయడం లేదు. అంటే సాంకేతిక. నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేపట్టడంలో అలక్ష్యం చేస్తున్న వుద్యోగులమీద మనం ఏరకమైన యాక్షన్ తీసుకుంటున్నాం అనే విషయాన్నికూడా సభాముఖంగా మంత్రివర్యులను ప్రశ్నిస్తూ మాకు తప్పనిసరిగా అనంతపురం రెండవ డివిజన్ ఏర్పాటుచేసే విషయం జరుగుతేతప్ప మాకు న్యాయం జరగదనే విషయాన్ని చెబుతున్నాను.

సబ్‌డివిజనల్ హెడ్‌క్వార్టర్స్‌ని పెనుకొండలో ఏర్పాటుచేయడానికి బదులు ధర్మవరంలో ఏర్పాటుచేయాలనే ఆలోచనలో వున్నట్లు విన్నాను. అది న్యాయము కాదు. రాజకీయముగా. పరిపాలనా సౌలభ్యము దృష్ట్యా పెనుకొండ కాదని ధర్మవరంలో ఏర్పాటుచేసేది విరమించుకోవాలని కోరుతున్నాను. అనంతపురం జిల్లాలోని బస్ రూట్సు, బస్‌లు చాలా హీనాతిహీనముగా వున్నాయి. ప్రజలు మమ్మల్ను విమర్శిస్తూ వుండేటప్పటికి వారికి మా మొగము చూపించలేని పరిస్థితిలో వున్నాము. నిధులు కేటాయించి కావలసిన బస్ కాంప్లెక్సులు పూర్తిచేస్తేతప్ప లేకపోతే ఉపయోగం లేదు. హిందూపూరు, ధర్మవరంలలో బస్ కాంప్లెక్సులు సాధ్యమయినంత త్వరలో పూర్తిచేయడానికి రవాణాశాఖ మంత్రిగారు తీసుకొన్న కృషిని అభినందిస్తు

న్నాను. ఈ 2 కాంప్లెక్సులు పూర్తిచేసినంత మాత్రాన పరిస్థితి చక్కబడదు ఎంతో మంది ప్రైవేటు ఆపరేటర్స్ బస్‌లు నడపడానికి సిద్ధముగా వున్నారు. ఆర్. టి. సి. తగినన్ని బస్‌లు నడపలేని పరిస్థితిలో వున్నపుడు ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో వుంచుకొని ఎక్కువ బస్‌లు తిరిగే ఏర్పాటు చేయడానికి పూనుకోవాలి. కాలము చాల విలువైనది. రవాణా సౌకర్యాలు సక్రమముగాలేని కారణమువల్ల సకాలములో గమ్యము చేరలేని పరిస్థితిలో లక్షల ప్రజలు వున్నారు. ఆర్.టి.సి. తగిన బస్‌లు నడపలేనపుడు ప్రైవేటు ఆపరేటర్స్‌కియివ్వాలి. తాత్కాలికముగా అయినా ప్రైవేటు ఆపరేటర్స్‌కి యివ్వాలని మనవిచేస్తున్నాను. మెటడార్స్ అర్థంపర్థం లేకుండా నడుపుతున్నారు. ఆర్.టి.వో ఏమిచేస్తున్నారని అడుగుతున్నాను. టాపుపైన, అవసరమైతే డిక్కీలో కూడ వేసుకొని రన్‌చేస్తూంటే ఆర్.టి.ఓ. నిర్దాక్షిణ్యముగా వారిని శిక్షించి ఆర్.టి.సి. సంస్థ అభివృద్ధికి కృషి చేయవలసిన ఆవసరం వుంది. ఆర్.టి.సి. అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రంగస్వామినాయుడు (కుప్పం): అధ్యక్షా, రోడ్సు, భవనాలు, రవాణా శాఖ పద్దులను బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. రోడ్సు అంటే నాగరికతను సూచిస్తుంది. నాగరికతను సూచించే రోడ్సుని నిర్మించుకోలేకపోతున్నాము. ఇంటర్‌స్టేటు రూట్సు అయినా ప్రభుత్వం వెంటనే తీసుకొని బ్లాక్‌టాప్ చేయడానికి పూనుకోవాలి. ఇంటర్‌స్టేటు సౌకర్యాలను మెరుగుచేయాలి. భవనాల విషయం. మద్రాసునుంచి ఫ్లోర్‌మిల్ యజమాని మా కుప్పంకు వచ్చాడు. అక్కడ బస చేయడానికి గెస్ట్‌హౌసు లేనందువల్ల రాత్రి అక్కడ వుండడానికి సదుపాయంలేక మద్రాసు తిరిగి వెళ్ళిపోయారు. తాలూకా కేంద్రాలలో కూడ గెస్ట్‌హౌసులు లేకపోవడం చాల యిబ్బందికరముగా వుంది. ఎక్కువ సదుపాయాలు లేకపోయినా సామాన్యమయిన సదుపాయాలతో అయినా భవనాలు యిప్పించాలని కోరుతున్నాను. మద్రాసు-బెంగుళూరు మార్గము 42 కి.మీ. తగ్గింపువున్న రోడ్‌ను ప్లానుచేశారు. తమిళనాడు బార్డర్‌లో వున్న 25కి.మీ. రోడ్ వేసుకోవలసి వచ్చింది. అది 1976 లో శాంక్షన్ అయినప్పటికి అమలుచేయలేకపోతున్నాము. ప్రక్క ప్రక్కనే బ్లాక్‌టాప్ చేయాలని చీఫ్ ఇంజనీరుకు మనవిచేశాము. ఒప్పుకొన్నారు. త్వరగా అమలుచేయాలి. మనది వ్యావసాయికదేశము. వ్యవసాయంద్వారా మన ఆదాయాన్ని పెంచుకొనవలసి వుంటుంది కాబట్టి పల్లెలలో పండిన కూరగాయలు పట్టణాలకు, నగరాలకు తీసుకురావాలంటే రోడ్ సౌకర్యము వుండదు. బస్‌లలో టన్నుకు తక్కువ కాకుండా కొట్టైలను

డ్రైవర్సు వేసుకుపోతూ వుంటారు. ప్రయాణీకులు కూర్చోడానికే చోటులేని పరిస్థితులలో కష్టలుకూడ బస్ బాడీలలోపెడితే ప్రయాణీకులకు చాలాయిబ్బందికరముగా వుంటుంది కాబట్టి టాపులువున్న బస్‌లను గ్రామప్రాంతాలలో రన్‌చేయాలని మనవి చేస్తున్నాను. తప్పనిసరిగా టాపువున్న బస్‌లను నిర్మించాలి. లేకపోతే యిబ్బంది అవుతుంది. గ్రామప్రాంతాలకు సంబంధించిన రూట్లను ప్రైవేటు వారికి విడిచిపెట్టి లాంగ్‌రూట్సుని ప్రభుత్వం టేకప్‌చేస్తే ఆర్.టి.సి నష్టపడకుండా సదుపాయాలను మెరుగుచేయడానికి వీలుంటుంది. కనుక తక్కువదూరమువుండే రూట్లను ప్రైవేటు ఆపరేటర్సుకి యివ్వడం మంచిది. మేము యిక్కడకు రావడానికి 19 గంటల టైము పడుతుంది. బెంగుళూరు మీదుగా ప్రయాణంచేస్తే 11 గంటల టైములో వచ్చే అవకాశం వుంది. జిల్లా కేంద్రాలనుంచి హైదరాబాదుకు ఎక్స్‌ప్రెస్ బస్‌లను ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు) : అధ్యక్షా, రవాణా, భవనాల పద్దులకు కేటాయించిన నిధులు చాలతక్కువ. ఆర్.టి.సి. యం.డి.గా రామమోహనరావు గారు వచ్చిన తరువాత కార్పొరేషన్ బాగా పనిచేస్తున్నది. 40 కోట్ల నష్టాన్ని 4 కోట్లకు తగ్గించారు. టో[illegible]సెస్ ఎక్కువ చేయాలంటున్నారు. శాసనసభ్యులను బస్‌లలో ఫ్రీగా తీసు[illegible]. 12 సంవత్సరాల వయస్సులోపలిగల పిల్లలకు ఫ్రీ ట్రావెల్. దీనివ[illegible] నష్టముగాని లేకపోతే నష్టము వుండదు. ఫ్రీ ట్రావెల్‌క్రింద అయ్[illegible]మెంటు రీ ఇంటర్స్ చేస్తే సంస్థకు నష్టము రాదు. ప్రతి ప్రాం[illegible] నిర్మిస్తున్నారు. దానికి కొంత ఖర్చు అవుతుంది. అదికూడ [illegible] నష్టము వుండదు. ప్రజలకోసము ప్రభుత్వం వుంది. ప్రభు[illegible]లకు కావలసిన ల్యాండ్ అయినా ఆర్.టి.సి.కి ఫ్రీగా యిస్తే డిపో[illegible]కాశం వుంటుంది. కొన్ని జిల్లాలలో ప్రయివేటు బస్‌లు నడుస్[illegible]ఆర్.టి.సి.కి నష్టము వస్తోంది. ఆర్. టి. వో ప్రయివేటు ఆపరేట[illegible] అనుకూలమైన టైములు యిస్తున్నారు. ఆర్.టి సి. కి ఎక్కు[illegible] తిరుపతి-ఆర్కోణం, తిరుపతి-కంచి రూట్లను నేషనలై[illegible]ము. ఓవర్‌లోడు విపరీతముగా వుంటుంది స్క్వాడ్‌కి లెటర్[illegible]ంటుంది. ఆ తరువాత వుండదు. ఓవర్ లోడ్ చేసి విపరీత[illegible]న్నారు. ప్రయివేటు ఆపరేటర్లు. ఓవర్

లోడ్ జరుగుతున్నప్పుడు సరియైన చెక్ లేకపోతే సంబంధించిన బ్రేక్ ఇనస్పెక్టర్లను సస్పెండు చేయాలి. అట్లాగే చెక్ పోష్టులలో వుండే ఉద్యోగుల విషయంలోకూడ కఠినముగా వుంటేగాని ఆర్.టి.సి.కి లాభమురాదు. కేటాయించిన నిధులు చాలా తక్కువ. ఆర్ అండ్ బి బాగానే పనిచేస్తోంది. రోడ్లు బాగానే వేస్తున్నారు. వారికి వున్న పరిమితులలోపల బాగానే మెయింటెయిన్ చేస్తున్నారు. ఫండ్సు తక్కువ. రెంగీరోడ్సు. ఫండ్సు ఎక్కువగా కేటాయిస్తే రోడ్సు బాగుచేయడానికి వీలువుంటుంది. మహారాష్ట్ర, తమిళనాడుల మాదిరి యిక్కడకూడ ఫండ్సుని ప్రొవైడ్ చేయాలి. కొత్తరోడ్సు తీసుకోకూడదని. బ్యాన్‌పెట్టారు. ముఖ్యమైన రోడ్లను ఆర్ అండ్ బి టేకప్‌చేయాలి. ప్రతిగ్రామానికి రోడ్‌వేయాలి. పుత్తూరు తాలూకా కేంద్రం అక్కడ ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌ని నిర్మించాలి. పుత్తూరు కాలేజి బిల్డింగుకు ఈ సంవత్సరం 10 లక్షలు గ్రాంటు యిప్పించాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. సాంబు : అధ్యక్షా, ప్రకాశంజిల్లాలో చీరాల మేజర్ కలెక్షన్స్ వచ్చే సెంటర్. అయినా చీరాలలో మంచి బస్‌స్టాండుని ఏర్పాటుచేయలేదు. చీరాలలో బస్‌స్టేషన్ నిర్మిస్తామని ఎప్పటినుంచో చెబుతున్నారు. ప్రక్కనవున్న పోలీసు క్వార్టర్సుని కలుపుకొని, వారికి వేరేచోట స్థలము చూపించి ఇక్కడ బస్‌స్టేషన్ నిర్మిస్తామని ఎప్పటినుంచో చెబుతున్నారు. సంవత్సరాలు నడుస్తున్నా దాని నిర్మాణము గురించి ఏమాత్రం శ్రద్ధ వహించుటలేదు. డి.ఐ.జీ. గారితో మాట్లాడి ఆ పోలీసు క్వార్టర్సు వున్న స్థలాన్ని ఆక్వైర్ చేసుకొని బస్సు స్టేషన్ ఏర్పాటు చేయకపోతే యిబ్బంది అవుతుంది. జనాభా పెరుగుతోంది. బస్సులు పెరిగాయి. బస్సు స్టేషన్ చిన్నగా వుండుటవల్ల ప్రజలు యిబ్బందిపడవలసి వస్తోంది. చీరాల ప్రక్కనవుండే గ్రామాలకు బస్సు సౌకర్యంలేదు. పల్లెలనుంచి పాలు, కూరగాయలు పట్టణ ప్రాంతాలకు తీసుకురావడానికిగాను బస్సులను ప్రొవైడు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. రామకృష్ణారావు : అధ్యక్షా, 37 సంవత్సరాల కాంగ్రెసు పాలనలో హక్కులను ఉపయోగించుకొన్నారు కాని బాధ్యతలను నిర్వహించలేదు. ఆర్.టి.సి. బస్సులో ఈమధ్య నేను ప్రయాణిస్తుంటే కొంతమంది అడిగారు. తెలుగుదేశం ప్రభుత్వం టికెట్ కొననివారికి 500 రూపాయలు ఫైన్, టికెట్ కొన్నవారికి సీటు చూపిస్తామనుకొన్నాము. కాని ఆ బాధ్యతను ఈ ప్రభుత్వము తీసుకొన్నట్లు లేదు. వారి హక్కులను వినియోగించుకొనే అలవాటు ఇప్పటికీ జరుగుతోంది అన్నారు.

వీరికి బాధ్యతలు అవసరంలేదు. హక్కులు వినియోగించుకొనడమే ఈ ప్రభుత్వానికి అలవాటు అనేది యిప్పటికీ జరుగుతోంది. ప్రజల అవసరాలు ఏమిటనేవి వీరికి అక్కరలేదు. కొత్తగూడెంలో సిటీబస్సులు వున్నాయి. ఆ బస్సులలోని సీట్లపై మనుష్యులెవరూ కూర్చొనలేరు మేకులు వుంటాయి. పెద్ద కార్మిక కేంద్రము. 20 వేలపైన బొగ్గుగని కార్మికులు వున్నారు. డివిజనల్ మేనేజరు, డిపో మేనేజరు దృష్టికి తీసుకువచ్చాము. పరిస్థితి ఏమీ బాగుపడలేదు. ఖమ్మం డిపోనుంచి బయలు దేరే డీలక్సు బస్సు ఒక్కటీలేదు అని అంటే ఒక సెమీడీలక్సు బస్సు ఖమ్మం నుంచి వేశారు. కండక్టర్ బస్సు ప్యాసెంజర్లకు టికెట్సు యివ్వాలి. ఏ ప్రదేశానికి వెళ్ళవలసివచ్చినా దానికి సరిపోయిన టికెట్ వుండదు. రు. 15 ల టికెట్ యివ్వ వలసి వుంటే 3, 4, 8 రూపాయల టికెట్సు కొడతారు. రు. 4 ల టికెట్ వుండదు. రు. 5 ల టికెట్ యిస్తారు. నేను రు. 4 లకు రు. 5 ల టికెట్ తీసుకొనవలసి వచ్చింది. డ్రైవర్సు పరిస్థితి. బస్సు యిన్ని కి.మీ. నడపాలి అని పెట్టారు. ఆర్. టి. సి వారికి దూరం ఒక పద్ధతిలోను, ఆర్ అండు బి వారికి ఒక పద్ధతిలోను వుం టుంది. ఖమ్మం-కొత్తగూడెం ఆర్ అండ్ బి ది 78 కి.మీ. ఆర్.టి.సి. వారిది 83 కి. మీ. 5 కి. మీ. తేడా ఎందుకు వస్తుందో అర్థంకాదు. ప్రజలనుంచి ఎక్కువచార్జి చేయడానికి చేస్తున్నారా ఏమిటనేది అర్థముకాదు. ప్రజలపైన పన్నులభారం ఎక్కువ పడకుండా చేయాలి. వ్యవసాయానికి ఉపయోగపడే ట్రాక్టర్సుపైన పన్నులు తగ్గిం చాలి. బస్సు డిపోలలో రేడియోగాని, టి. వి. గాని ఏర్పాటుచేస్తే ప్రయాణీకులకు సదుపాయముగా వుంటుంది. బస్సులలో ప్రయాణము చేసేటప్పుడు స్త్రీలు నిలబడే వుంటారు. వారు కూర్చొనేవిధంగా చూడాలని కండక్టర్లకు అవసరమైన ఆదేశాలివ్వాలి నిరుటి సంవత్సరం బడ్జెటులో 2 ఓవర్ బ్రిడ్జెస్ పెట్టారు. నిరుడు పెట్టామని ఈ సం వత్సరం తెలియపరచలేదు. ఖమ్మం-వరంగల్లును కలిపే రోడ్డుపైన బ్రిడ్జి కట్టాలి. ఎస్. ఇ గారిని అడిగితే 60 లక్షలు కావాలి. 15 లక్షలిచ్చారు. ఈ 15 లక్షలతో ఏమి చేయగలమని వాయిదా వేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం 10 లక్షలు యిస్తే పూర్తికాదు. కావలసిన మొత్తాన్ని యిచ్చి పని పూర్తి అయ్యేటట్లు చూడాలి. కొత్తగూడెం-భద్రాచలం హైవేరోడ్డుపైన ఓవరు బ్రిడ్జి గురించి అనేకసార్లు చెప్పడం జరిగింది. అదికూడ కావడములేదు. ఖమ్మం టౌన్‌లో గేటువుంది. దానిపైన ఓవరు బ్రిడ్జి కావాలంటే కేంద్రప్రభుత్వం 50 శాతం యిస్తున్నట్లు, మిగతా 50 శాతం రాష్ట్రప్రభుత్వం యివ్వాలని చెప్పడం జరిగింది. అదికూడ టేకప్ చేయాలని కోరు తున్నాను.

శ్రీమతి పి. హనుమమ్మ (పెనుగొండ): అధ్యక్షా, రోడ్లు గోతులుపడి కారులో వెళుతూవుంటే ఎక్కడ పడిపోతామో అనే భయం వేస్తున్నది. బడ్జెటు కేటాయింపు బాగా వున్నప్పుడు ఇంజనీర్లు తగు శ్రద్ధ తీసుకోవాలి. రోడ్లు విషయంలో చాల శ్రద్ధ తీసుకొనవలసిన అవసరం వుంది. హైదరాబాదునుంచి బొంబాయి బస్సులో వెళుతూవుంటే ఆరోజున టైర్లు రెండుసార్లు మార్చవలసిన పరిస్థితి ఏర్పడింది. పాతటైర్లు వేసుకొని నడిపే పరిస్థితిలో వుంటున్నాయి. దూరప్రాంతాలకు పోయే బస్సులు మంచివి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. హైదరాబాదు సిటీబస్సుకు కి. మీ. కు 7 పైసలు వసూలు చేస్తున్నారు. జిల్లాలలో 8 పైసలు వసూలు చేస్తున్నారు. బస్సులు తక్కువగా వున్నాయి. ఎక్కువ బస్సులు వేయకపోతే చాల కష్టముగా వుంటున్నది. జిల్లాకు 500 బస్సులు పంపుతామన్నారు కాని 80 బస్సులుకూడ పంపలేదు. బస్సులు ఫిర్కా కేంద్రాలలో అయినా ఆగకపోతే ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నది. ప్రజలు సమ్మె చేస్తామంటున్నారు. అలాంటిది చేయవద్దని మేము ప్రజలను వారిస్తున్నాము. ఈ విషయంలో ప్రభుత్వం తగుశ్రద్ధ తీసుకోవాలి. బస్సులు ఆపవలసిన చోట ఆపి ప్రజల సదుపాయాన్ని చూడడం చాల అవసరం. జనాభా పెరుగుతున్నప్పుడు దానికి తగినట్లుగా బస్సులు వేయకపోతే చాలా కష్టమవుతుంది. రోడ్లు బస్సురూట్లు సన్నిహితం కాబట్టి రోడ్లుశాఖ మంత్రిగారు తగిన చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. నర్సయ్య (మైలవరం) : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద పారిశ్రామిక ప్రాంతముగా గుర్తించిన గోదావరి ఖని పరిస్థితిని రవాణాశాఖామాత్యులు చాలాసార్లు చూశారు. చాలా దుర్భర పరిస్థితిలో వుంది. లక్షమంది జనాభావున్న కొత్తగూడెంలో లోకల్ బస్సులు వున్నాయి. 3 లక్షల పైన జనాభా వున్నది. చాల పరిశ్రమలు వున్నవి. కాని రోడ్లు చాల అధ్వాన్నముగా వున్నాయి. ఒక వాహనానికి మరొక వాహనం గుద్దుకొనడముతో మనుష్యులకు దెబ్బలు తగిలే పరిస్థితి ఏర్పడుతున్నది. వర్షాలకు రోడ్లు గుంటలు పడ్డమువల్ల వెహికిల్సులో ప్రయాణముచేస్తుంటే మనుష్యుల ఎముకలు విరుగుతున్నాయి. అందువల్ల రోడ్లు బాగుచేయాలని రిప్రజెంట్ చేసినప్పటికి బాగుచేయలేదు. కోల్‌మైన్స్ ద్వారా వచ్చే టాక్సేషన్ అమౌంట్ కోట్ల రూపాయలు వుంది. దానిని ఖర్చుపెట్టి డెవలప్ చేయడానికి అవకాశం వున్నా శ్రద్ధ తీసుకొనుటలేదు. గోదావరి ఖని నుంచి విజయవాడకు ఒక డీలక్సు బస్సు వేయాలి. అని కోరితే వేస్తామంటున్నారు కాని యింతవరకు వేయలేదు. ఆ డిపోకు

ఎంత లాభము వస్తున్నప్పటికి చాల పాతబస్సులనే వేస్తూ వుండుటవల్ల బస్సులు మధ్యలోనే ఆగిపోతున్నవి. నిన్న వస్తూంటే డీలక్సు బస్సు కరీంనగరులో ఆగిపోయింది. ప్లేస్లు మార్చుకొనవలసి వచ్చింది. రోడ్లు గుంటలుపడి వుండుటవల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్ల విషయంలోను. రవాణా సౌకర్యములోను ఎక్కువ శ్రద్ధ తీసుకొనవలసిన అవసరంవుంది. గోదావరి ఖని-హైదరాబాదు రోడ్‌ని వెడల్పు చేయవలసివుంది. సింగరేణి కాలరీస్, ఎఫ్.సి.ఐ, టి.పి.సి అన్నీ వున్నాకూడా రోడ్ల విషయంలో ఏమాత్రము శ్రద్ధ తీసుకొనడంలేదు. పి.డబ్ల్యు.డి వారు వేయించరు. రామగుండంలో ఎన్.టి.పి.సి కి సంబంధించిన రోడ్ 6 లక్షలు ఫ్లడ్ రిలీఫ్ ఫండునుంచి వస్తె టెండర్సు పిలిచిన తరువాత పి.డబ్ల్యు.డి. చీఫ్ ఇంజనీరు ఈ రోడ్ గవర్నమెంటురోడ్డు కాదని టెండర్సుని కాన్సిల్ చేశారు. దానిపైన క్వశ్చన్ వేశాను. సాదా, సీదా అనికాకుండా పబ్లిక్‌కి అవసరమైనవి చేయాలి. లోకల్ బస్సులు వేయాలని మంత్రిగారికి రిప్రజెంట్ చేస్తె 2 బస్సులు వేస్తామన్నారు. ఎఫ్. సి. ఐ, ఎన్.టి.పి.సి నుంచి గోదావరి ఖనికి రావడానికి బస్సులేదు. మైనింగ్ సెస్ పేరుతో కలెక్టు చేసిన మొత్తము చాలావుంది కనుక ఆ డబ్బును వినియోగించి ఎక్కువ సదుపాయాలను చేయవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఎం. జె. థామస్ చౌదరి : అధ్యక్షా, ఆర్.టి.సి గురించి సభ్యులలో తీవ్రమైన అసంతృప్తి ఉంది. కాని వారి డిమాండ్లు చూసిన తరువాత వారు సాధించిన ప్రగతి మనము మెచ్చుకోకతప్పదు. ఎందుచేతనంటే 1982-1983 లో వారు చేసినటువంటి కృషి ప్రశంసించక తప్పదు. 1982-83 లో యీ రోడ్డురవాణాసంస్థ ఉత్తమమైన కృషిసలిపి ఇంధనం ఖర్చులో పొదుపు సాధించినందుకు, పెట్రోలియం పరిరక్షణ పరిశోధన సంస్థ ఒక షీల్డును బహూకరించింది అన్న విషయాన్ని ఇక్కడ ప్రస్తావించక తప్పదు. తరువాత మైళ్ల విషయంలో 1980-1981 లో 63,000 కిలో మీటర్లు నుండి యీ సంవత్సరం 92,000 కిలోమీటర్లకు పెరిగింది. షెడ్లు ఒకసారి కూడా రిట్రెంచు జరగకుండానే పనికిరానివిగా తీసివేస్తున్న షెడ్లశాతం బాగా తగ్గింది. అది 1980-81లో 15.5 పర్సెంటుకాగా 1983-84 లో 5.37 పర్సెంటు తగ్గింది ఈవిధంగా ప్రతి యూనిట్‌లో ఆర్.టి.సి. ఎంతవరకు ముందుకు పోయిందంటే వారికిఉన్న బడ్జెట్టుతో చాలా ముందుకు పోయింది. అందుకు ఆ మేనేజిమెంటును ప్రశంసించక తప్పదు. ఇకపోతే బస్సులు ప్రతిచోటా రావాలని ప్రతి ఎం.ఎల్.ఎ

రిప్రజంటేషన్స్ యిస్తే వెంటనే యే డిపోకు యెక్కడ ఏ బస్సులు అవసరమో అక్కడ వారు సమకూరుస్తూనే ఉన్నారు. ఈ సంవత్సరం మా డిపోకు 20 బస్సులు యిచ్చినారు. వాటిని సక్రమంగా వినియోగించుకుంటున్నాము. కొన్నిచోట్ల రోడ్లు సరిగా లేక బస్సులు మెయిన్‌టెనెన్స్ విషయంలో కొంతవరకు విఘాతం కలిగి అవి రిపైర్‌కు రావడం, సక్రమమైన రీతిలో నడవకపోవడం ఉంది. ఈ ఎంప్లాయీస్ సమస్యలతో ఈ ఆర్.టి.సి. నష్టపోతున్నదని అన్నారు. కాని నిజానికి ఆర్.టి.సి. సంస్థ అసలు నష్టపోవడంలేదని, కోట్లరూపాయలు గడిస్తున్నది. వారిచ్చిన స్టేట్ మెంటులో ఈ ఆర్.టి.సి. మేనేజిమెంటు యే విధంగా అభివృద్ధి సాధించిందనేది ఒకసారి చూస్తే అర్థం అవుతుంది. ముఖ్యంగా చెప్పేదేమిటంటే నాకు రెండు విషయాలలో తీవ్రమైన అసంతృప్తి ఉంది. అదేమిటంటే ఆర్.టి.సి. బస్సులు యెక్కడానికి పోయినప్పుడు అక్కడ యాబిక్షగాళ్ళు యెక్కువఅయి ప్రయాణీకులను వేధించడం జరుగుతున్నది. కనుక బిక్షగాళ్ళకు ఈ ఆర్.టి.సి. వారు షెల్టర్ ప్రొవైడ్ చేస్తే బాగుంటుంది. వారికి స్కాలర్ షిప్స్ యిచ్చినట్లయితే బాగుంటుంది. దీనిని గురించి ఆలోచించాలి. ఇంకొక విషయం యేమిటంటే ఈ ఆర్.టి.సి. బస్సుకు యెక్కడయితే షెల్టర్ ఉంటుందో అక్కడ కనీస సౌకర్యం మరుగుదొడ్లుకాని, త్రాగడానికి మంచినీరుకాని చాలా అవసరం. ఇక ఆర్ అండ్ బి గురించి చెప్పాలంటే ఈ రోడ్లు చూస్తే యమలోకానికి ద్వారంలాగా ఉన్నాయి. మా నిజామాబాద్ నుంచి హైదరాబాదుకు ఉన్న నేషనల్ హైవేరోడ్డు ఉండే దానిమీద రాత్రింబవళ్ళు లారీలు రష్‌తో పోతూవుంటాయి. ప్రతిరోజూ కనీసం రోజుకు 4 లారీలయినా బోల్తాపడుతు ఉంటాయి. అంటే ఆరోడ్డు అంత అధ్వాన్నంగా ఉంది. ఆ రోడ్డును 4 వెహికల్సు పోయేరీతిగా తయారుచేస్తేనే ఆ ప్రమాదాలు తగ్గుతాయి. మనుష్యులు ప్రాణాలుకూడా దక్కుతాయి.

శ్రీ బి. వెంచ్. భూపతిరావు : అధ్యక్షా. సభ్యులు మాట్లాడేటప్పుడు నష్టాన్ని పూరించుకొని చాలా బాగాఉందని కొందరు, కొంతమంది పైరు 92 కిలోమీటర్లు ప్రయాణం చేస్తోందని అంటున్నారు. దీనిమీద చాలా అసంతృప్తి ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ; మీరు క్లారిఫై చేయడం యేమిటి ? మీరు గవర్నమెంటు రిప్రజంటేటివ్ కారు. మినిస్టరుగారు క్లారిఫై చేస్తారు.

శ్రీ బి. హెచ్. భూపతిరావు : నేను క్లారిఫై చేయడంకాదు. ఎక్కువమైము చర్చ సాగించడానికి వీలుగా దీనికి మినిస్టరుగారు క్లారిఫై చేస్తారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కాదు. ఇప్పుడే పూర్తి అయిపోతుంది.

శ్రీ కె. నాగేశ్వరరావు (కొత్తగూడెం) : అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో భద్రాచలం, వెంకటాపురం మధ్యనుంచి పోయే రోడ్డువుంది. దీనిని గురించి ఎన్నో సంవత్సరముల నుండి బడ్జెట్టులో రావడం జరుగుతున్నది. కాని పనులు జరగడంలేదు. పోయిన సంవత్సరంకూడా దీనిని బడ్జెట్టులో పెట్టినారు. కాని యింతవరకు టేకప్ చేయలేదు. ఈ సంవత్సరం బడ్జెట్టులోకూడా పెట్టడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం తప్పకుండా చేయాలని కోరుతున్నాము. అట్లాగే మా జిల్లాలో కొన్ని పనులు చేపట్టినారు. మా జిల్లాలో 4 ముఖ్యమైన పనులు చేపట్టినామని చెప్పినారు. దీనిలో 3 పనులు మాత్రమే సక్రమంగా జరుగుతున్నాయి. ఒక పనిమాత్రం బూర్గంపాడు టు మణుగూరు రోడ్డువుంది. అది 25వ కిలోమీటర్లనుంచి 37వ కిలోమీటర్ వరకు ఉన్నరోడ్డు చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉంది. దీనిని గురించి మినిస్టరు గారికి రిప్రజంటేషను పెట్టినాము. అక్కడ ఆఫీసర్స్ చేసిన అవకతవకల గురించి తెలియచేసిన దానిమీద యింతవరకు చర్య తీసుకోలేదు. వెంటనే చర్యతీసుకోవాలి. అట్లాగే ఖమ్మంజిల్లాలో పోయిన సంవత్సరం రెండు బ్రిడ్జిలు చేపట్టాలని పెట్టినారు. అది యింతకుముందు రామకృష్ణారావుగారు చెప్పినారు. కొత్తగూడెంలో ముర్రేడ్‌వాగుమీద బైపాస్‌రోడ్డు బ్రిడ్జి కట్టాలని పెట్టినారు. కాని యింతవరకు అది టేకప్ చేయలేదు. మేము దానిని గురించి సి.ఇ. గారికి 4 లెటర్స్ వ్రాసినాము. అది యేమయిందో తెలియదు. ఇది చాలా అవసరమైన బ్రిడ్జి. ఇది ఈ సంవత్సరం బడ్జెట్టులో ఉంది కాబట్టి ఆపని టేకప్ చేయాలి. అట్లాగే కొత్తగూడెం నుంచి మొత్తగూడెం వెళ్ళే రోడ్డులోకూడా ఒక బ్రిడ్జి వుంది. దీనినికూడా లాస్ట్‌యియర్ బడ్జెటులో పెట్టినారు. కాని యింతవరకు ఆపని టేకప్ చేయలేదు. సి.ఇ. గారిని అడిగితే, టెండర్సు పిలిచినామన్నారు. కాని యింతవరకు టెండర్సును పిలవలేదు. అదికూడా తొందరగాచేస్తే బాగుంటుంది. వీటిని దృష్టిలో పెట్టుకుని యీ సంవత్సరం తప్పకుండా టేకప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకటరామానాయుడు (వెంకటగిరి) ; అధ్యక్షా, ఆర్ అండ్ బి మినిస్టరుగారు ప్రతిపాదించిన బడ్జెటును, మరియూ వారు వేసినటువంటి రోడ్డుపైన నడిచే బస్సులు వారి బడ్జెటును బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. పూర్వీ

కులు కల్వర్టుమీద బండలు వేసినారు. యిప్పుడు యెందుకో ఆ బండలు తీసివేసి కాంక్రీట్ యేర్పాటు చేసినారు. ఇప్పుడు బస్సులు, లారీలు నడుపుతున్నారు. కాబట్టి యిప్పుడు కట్టినవి కూలిపోవడం చాలా ప్రమాదంగా ఉంది. రెండవది అక్కడ లైట్లు పెట్టరు. దీనివల్లకూడా చాలా ప్రమాదాలు యెక్కువగా జరుగుతున్నాయి. నేను మంత్రిగారికి కూడా లెటరు వ్రాసినాను. దానిని గురించి జాగ్రత్త తీసుకుంటే బాగుంటుంది. ఆర్.టి.సి. బస్సుల విషయంలో యెన్నోవిధాలయిన యిబ్బందులు ఉన్నాయి ఒకటిమాత్రం యిదివరలో మంత్రిగారికి, రామమోహనరావుగారికి కూడా చెప్పి ఉన్నాను. ఒక సెంటరునుంచి యింకొక సెంటరుకు బస్సులు బయలుదేరుతాయి. నాన్‌స్టాప్ బోర్డు అని ఒకటి పెడతారు. ఆ నాన్‌స్టాప్ బస్సులో పోయేది ఒన్‌మేన్ కాదు. డ్రైవరు, కండక్టరు కూడా ఉంటున్నారు. నాన్‌స్టాప్ బస్సులో, ఆ బస్సు ఎక్కేచోటనుంచి మరల దిగేవరకు కూర్చుంటే, దానికి రూ. 1,000 లు జీతగాడు కండక్టరు యెందుకు వెళ్ళాలి? చంద్రగిరి. తిరుపతి మధ్యలో 4 చోట్ల రైలుగేట్లు అడ్డంవస్తాయి బస్సు వెళ్ళేటప్పుడు రైలువస్తే ఆ నాలుగుచోట్ల రైలుగేట్లు పడి బస్సును నిలపవలసి వస్తుంది. ఆ గేటువానికి యిచ్చేమర్యాద సామాన్య మానవునికి కూడా యిచ్చి, చంద్రగిరి తాలూకా హెడ్‌క్వార్టర్సులో ఒకచోట, మిగిలిన సెంటర్స్ లో నాలుగుచోట్ల ప్రయాణీకులను ఎక్కించుకోమని నేను పదేపదే చెప్పినాను. వారు దీనిని గురించి పట్టించుకోవడంలేదు. ఆ బస్సులు అట్లా నడుస్తున్నాయి. ప్రయివేటు బస్సులు కాంట్రాక్టు కేరీడ్సు, అంతర్‌రాష్ట్ర బెంగుళూరు బస్సులు యిక్కడ నుంచి నడుస్తున్నాయి. వీరు అన్నిచోట్లా నిలుపుతూ ప్రయాణీకులను తీసుకొనిపోతున్నారు. దయచేసి ఈ ఎక్స్‌ప్రెస్‌లు, సూపర్‌డీలక్సులు వెళ్ళేటటువంటివి ఈ నాన్‌స్టాప్స్ కొన్ని సెంటర్సులో నిలిపేటట్లు చేసి ప్రయాణీకులకు సౌకర్యం కల్పించాలి. తదుపరి మా తాలూకా హెడ్‌క్వార్టర్సు చంద్రగిరిలో బస్సు సెంటర్‌లేక, అక్కడ ప్రయాణీకులు ఆడవారు, మగవారు, అక్కడ చింతచెట్టు దగ్గర తలదాచుకోవలసి వస్తున్నది. కనుక అక్కడ బస్సు షెల్టరు ఏర్పాటుచేస్తే బాగుంటుంది.

ఇపుడు 8-10 కి.మీ. దూరంలోవున్న పల్లెలకు బస్సు సౌకర్యము లేదు. బస్సులు యిచ్చే సామర్థ్యత లేకపోతే ప్రయివేటు ఆపరేటర్లకు పర్మిషన్ యిచ్చి, దగ్గరవున్న రూట్లనయినా నడిపిస్తే మరల బాగుంటుంది. దీనిని ఆలోచించాలని కోరుతున్నాను. కర్నాటక బార్డరులో అక్కడ చాలా పెద్దపెద్ద నోర్లున్న ఎం.ఎల్.ఏ. లు అక్కడున్నారు. ఈరోజు అక్కడ బస్సుడిపోలు, షెల్టర్లు జనరల్ మేనేజరు ఏర్పా

టు చేశారు. మేము మొన్న, అక్కడ జిల్లా పర్యటన సందర్భములో చూసివచ్చాము ఈ అవకాశమిచ్చినందుకు స్పీకరు గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

శ్రీ జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి) : అధ్యక్షా, ప్రజాపనుల శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటులో రోడ్ల నిర్వహణలోవున్న ఒక ముచ్చట చెప్పడం జరిగింది రోడ్లను సక్రమ ప్రమాణంలో మెరుగుపరచడం, వాటిని సరియైనస్థితిలో నిర్వహించడం ప్రభుత్వ లక్ష్యమని వారుచెప్పడం జరిగింది. దానితోపాటు వారు యింకొక విషయం చెప్పడం జరిగింది. గత సంవత్సరములో దీనికి తగిన నిధులు యివ్వడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరంకూడా వారు అదే వివరణ ఈ పత్రములో చెప్పడం జరిగింది. మన అవసరము రు. 54 కోట్లు, 82 లక్షలుకాగా, ప్రభుత్వము యిచ్చింది రు. 40 కోట్లు మాత్రమేనని వారు అనడం జరిగింది. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా వుంది. రోడ్ల నిర్వహణ ఏవిధంగా వుందంటే, కేవలము కంట్రాక్టర్ల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము తన పనులను నిర్వహిస్తున్నది. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేయడంలేదు. ప్రజాపనుల శాఖామాత్యులు కరీంనగర్ వచ్చినపుడు వారికి మనవిచేయడం జరిగింది. కరీంనగరు జిల్లాలో ప్రజాపనుల శాఖవుందా ? వుంటే వాస్తవంగా అది పనిచేస్తున్నదా ? పనిచేస్తే పనితీరు గురించి చెప్పడం జరిగింది. ఇప్పటికీ అదేపద్ధతి కొనసాగుతున్నది. రోడ్ల విషయం రాష్ట్ర ప్రణాళికను గురించి వారు ఏమన్నారంటే ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరము రు. 1,102 లక్షలను కేటాయించడం జరిగిందని అన్నారు. కాంగ్రేసు ప్రభుత్వము 82-83 లో 1,077 లక్షలు కేటాయించడం జరిగిందని మనవి చేస్తున్నారు. రు. 24 లక్షలు మాత్రమే భేదముంది. మంత్రిగారు యింకోవిషయం దృష్టిలో పెట్టుకోవాలి. షెడ్యూల్ రేట్సు అప్పటికి ఇప్పటికి ఎక్కువ అవడంవల్ల పెంచినటువంటి డబ్బేనని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. రోడ్లను నాలుగు భాగాలుగా వర్గీకరించామని చెప్పారు. జరుగుచున్న ముఖ్యమైన పనుల గురించి, పూర్తి చేయబడిన పనులు, కొత్తపనులు వాటికి సంబంధించిన జాబితా గురించి చెప్పారు. నా నియోజకవర్గం ప్రాముఖ్యమైన పారిశ్రామిక ప్రాంతము: బెల్లంపల్లి, రామగుండమును మధ్యన నిర్మిస్తున్న వంతెన నిర్మాణం గత 9 మాసాలుగా పని పూర్తిగా ఆగిపోవడం జరిగిందని వ్రాశారు. ఇది మంత్రిగారి దృష్టికి వచ్చిందా? వస్తే ఏమిచర్య తీసుకొన్నారు? పని యెందుకు ఆగిపోయింది? పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానముచేసే ఈ రోడ్డు నిర్మాణము ఎందుకు పూర్తికాలేదు? పూర్తిచేయబడిన పనుల

గురించి చెప్పారు. వారు ఎంత ఘనంగా చెప్పారో అది ఎంతమాత్రముకూడా లేదని మనవిచేస్తున్నాను..... బెల్.... పూర్తి చేయబడిన పనులు నాలుగు మాత్రమే. వాటివిలువ ఎంత ? 22 లక్షల 50 వేలు మాత్రమే. ఇది మన ప్రభుత్వముయొక్క పనితీరు, మన ప్రభుత్వాధికారులు చేస్తున్న పనితీరు గురించి తమరిద్వారా మంత్రివర్యుల దృష్టికి తెస్తున్నాను. 84-85లో కొత్త పనుల జాబితా గురించి మాత్రమే చెప్పారు. వరంగల్ పట్టణానికి 40 కి. మీ. దూరము తగ్గించిన మానేరు బ్రిడ్జి ఆ ప్రాంత ప్రజల చిరకాల వాంఛితంగా వుంది. వరంగల్, కరీంనగర్ ప్రజలకు ఇదిఅవసరము పారిశ్రామికంగా ముఖ్యంగా శ్రీరాంసాగర్ ప్రాజక్టు నీటివల్ల ఆ ప్రాంత ప్రజలు ఎంతో అభివృద్ధిచెందే అవకాశముంది. వాళ్ళకు రవాణాసౌకర్యములేక ఎంతో ఆటం కంగా వున్న విషయం మంత్రిగారికి తెలుసు. ముఖ్యంగా హుజూరాబాదు తాలూకా తిరుగులవద్ద బ్రిడ్జి నిర్మాణానికి 82-83 83 84 బడ్జెటులో చేర్చుకోవడం జరిగింది. ఈ సంవత్సరముకూడా చేర్చడం జరిగింది. కాని ప్రజల కన్నీళ్ళు తుడవడానికా లేక మా కన్నీళ్ళు తుడవడానికా ? ఈ పనులు చేపట్టడానికి ఇందులో చూపడం జరిగింది. ఇది చాలా ప్రాధాన్యతగల రోడ్డు బ్రిడ్జి. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ యిచ్చారు. ఈ పనిని త్వరలో చేపట్టాలని ఈ సభద్వారా కోరుతున్నాను. 83-84లో మంజూరయిన పనుల గురించి చెప్పారు. మా జిల్లాలో రెండు పనులు 5వ పంచవర్ష ప్రణాళికా కాలంనాటి పూర్తికాని రోడ్లువున్నాయి. 1 పెదపల్లి రామగుండం అంతర్గామి రోడ్డు 2 సుల్తానాబాద్ గంగారం రోడ్లు, దీనికి డబ్బువున్నాకూడా అంచనాలు మంజూరుకాక పనులు చేపట్టడంలేదు. వీటిని వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. ఫ్లష్ రిలీఫ్ పనుల లోపల పి. డబ్ల్యు. డి.వారు ఏవయితే పనులు చేపట్టారో అందులో సంతోషం ఏమీ లేదు. వారు ఏఒక్క పనికూడా వచ్చేసంవత్సరానికైనా పూర్తిచేయరని మనవి చేస్తున్నాను. కరీంనగరు జిల్లాలో అన్ని ప్రధాన రహదార్ల రోడ్డుబ్రిడ్జిలు చాలావరకు కూలిపోయాయి. మంత్రిగారికి తెలుసు. పనులు వేగంగా జరగడంలేదు. వచ్చే వర్షా కాలం లోపలనయినా పూర్తి చేస్తారాయని ప్రశ్నిస్తున్నాను.

కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ గురించి ఒక విషయం చెప్పవలసి వుంది. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లను నియమించకుండా వుండడమే కాకుండా, నాణ్యతను పటి ష్టము చేయడానికి కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ పి.యు.సి. లోపల తీసుకోవడం జరి గింది. అయితే ఈ ప్రభుత్వము కంట్రాక్టర్లకు అమ్ముడుపోయిందా ? లేక పెట్టుబడి

డార్లకు అమ్ముడుపోయిందా అనేది నాకు అర్థము కావడంలేదు. ఈ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ రద్దుచేయడం వివేకంతో కూడుకున్నపనికాదు. చాలామంది మిత్రులు ట్రాన్స్‌పోర్టు గురించి చెప్పారు. ఆ డిపార్టుమెంటు చాలా ప్రగతి సాధించిందని చెప్పారు. గత సంవత్సరములో 25 కొత్త బస్సులను 94 గ్రామాలకు కలపడం జరిగిందని మంత్రిగారు తన వివరణ పత్రములో చెప్పారు. ఇది పెద్ద ప్రగతి ఏమీ కాదు. పెద్దపల్లిలో ఎన్నో గ్రామాలు బస్సు సౌకర్యములేక ఎన్నో కష్టాలు పడుతున్నారు. పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల సందర్భములో, గోదావరిఖని విషయం లోపల, స్వయంగా వారు వాగ్దానము చేయడం విన్నాను. గోదావరిఖని పారిశ్రామిక వాడ. ఇక్కడ కార్మికులు షిఫ్టు సిస్టంలో పోవలసివుంటుంది. వాళ్ళకు లోకల్ ట్రాన్సుపోర్టు ఫెసిలిటీ ఇంప్రూవ్ చేయవలసిన అవసరము ఎంతయినావుంది. మంత్రిగారు వెంటనే టేకప్ చేయాలని కోరుతున్నాను.

గోదావరి ఖని నుండి హైదరాబాదుకు ప్రవేశపెట్టిన వన్‌మ్యాన్ ఎక్స్‌ప్రెస్ గురించి ఒక విషయం ప్రస్తావించవలసి వుంది ఈ వన్‌మ్యాన్ బస్సును పెట్టడం వల్ల మా ప్రాంతపు ప్రజలు ఎంతో కష్టనష్టాలకు గురవుతున్నారు. ఎంతో సేపు ప్యాసింజరు లైనులో నిల్చోవలసి వస్తున్నది. బస్సుడిపోకు వచ్చి చూస్తే ఎంత క్యూ వుంటుందో తెలుస్తుంది. కనుక ఈ వన్‌మ్యాన్ ఎక్స్‌ప్రెస్సును రద్దుచేసి, కండక్టర్లను పెట్టాలని కోరుతున్నాను. కొద్ది సంవత్సరాలనుండి బస్సు షెల్టర్సు కట్టడం మానివేశారు. ప్రజలు నానా కష్టాలకు గురవుతున్నారు. గ్రామ ప్రాంతాలలో బస్సు స్టేజీలు కట్టడం, వాటికి మంచినీటి సౌకర్యాలు కలుగజేయాలని కోరుతూ, ఈ అవకాశమిచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. ప్రసాదరావు : అధ్యక్షా. ఈ ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటుకు రోడ్లు మరియు బిల్డింగ్సు డిపార్టుమెంటుకు అవినాభావ సంబంధం ఉంటేనే ఏ వెనుకబడ్డ ప్రాంతం అయినా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే అభివృద్ధి జరగదు. ఆర్.టి.సి. మంత్రిగారు కరీంనగర్ జిల్లాలో ఉన్న వెంతెనక్కు టూర్ వచ్చారు. అక్కడి ప్రజలకు వారు స్వయంగా హామీయిచ్చారు. ఆసమయంలో ఎన్నికలు లేవు. ఎన్నికలు లేనపుడు హామీ యిచ్చారు కాబట్టి ఆ హామీ మంత్రిగారు నిలబెట్టుకుంటారని అక్కడ ప్రజలు విశ్వసించారు. కాని వంతెనవద్ద ఒక వంతెన కట్టడానికి యీ సంవత్సరం బడ్జటులో డబ్బు కేటాయించారో లేదో తెలియదుకాని

ఆ వంతెన కట్టడంలో అక్కడ జాప్యం జరుగుతోంది. మంత్రిగారు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. కాని మన ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ శాఖలుఉన్నా, మరో శాఖలుఉన్నా యీ వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికావడం లేదు. ఎక్కడయితే ట్రయిబల్ గ్రామాలు ఉంటాయో అక్కడ రోడ్లు అభివృద్ధి చేయాలి. ప్రభుత్వానికి చేతకాకపోతే ప్రయివేటువారిచేతనైనా యీ పనులు చేయించాలి. లేకపోతే యిక్కడ ఉపన్యాసాలుతప్ప ఏమీ ప్రయోజనంలేదు. మంతెననుంచి బెల్లంపల్లి గోదావరిఖని మీదుగా కొత్తగూడెంకు ఉన్న రోడ్డు చాలా ప్రసస్థమైనది. అనేక ట్రయిబల్ గ్రామాలను అది కలుపుతోంది. ఆ రోడ్డులో 30 దాకా ట్రయిబల్ గ్రామాలు ఉన్నాయి. ఆరోడ్డు అభివృద్ధి విషయంలో 3 సంవత్సరాల నుంచి ఎన్నో రిప్రజెంటేషన్స్ యిచ్చినా కనీసం సర్వేకూడా కాలేదు. అక్కడ కోల్‌బెల్టు అని చెబుతూకూడా రోడ్లు అభివృద్ధి చేయడంలేదు. ఇపుడు వేస్తున్న రోడ్లనుకూడా పూర్తి చేయడంలేదు. వరంగల్ జిల్లాలో 3 తాలూకాలు కలిపే రంగసాయిపేట మహబూబాబాద్. వరదన్నపేట ఎన్నో ప్రాంతాలు వెనుకబడిన వాటిని అభివృద్ధిచేయాలి. మహదేవపూర్ మంతెన బస్సులు 30 కి.మీ. నడవని బస్సులు, విరిగిపోయిన బస్సులు వేస్తున్నారుతప్ప పనిచేసే బస్సులను అక్కడ నడపడంలేదు. అక్కడవున్న వెహికిల్స్ మీద వెహికల్ ఇనిస్పెక్టర్సు యిచ్చిన కంప్లయింట్సుమీద ఏమీ యాక్షన్ తీసుకోవడంలేదు. బస్సులన్నీ పాడయిపోవని అంటూనే ఈ బడ్జటు సమర్పిస్తున్నారు. కాళేశ్వర రోడ్డుపైన, గోదావరిఖని రోడ్డుపైన, మంతెన రోడ్డుమీద ఏమిడబ్బు ఖర్చు పెడుతున్నారో యీ బడ్జటు ప్రకారంగా తెలియడంలేదు. ఎక్కడయితే బస్సుస్టేషన్స్ కట్టదలచుకున్నారో అక్కడ ఆ బస్సు స్టేషన్స్ పూర్తికాలేదు. మా ప్రాంతంలోని కోటకర్ల ప్రాంతంలోని బస్సుస్టేషన్‌ను ఎపుడు మంత్రివర్యులు ప్రారంభిస్తారో తెలియదు. మంతెన మహదేవపూర్ ప్రాంతాల విషయంలో మంత్రిగారు శ్రద్ధవహించాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి. ఆర్. సురేంద్రరెడ్డి (వాయలపాడు) : అధ్యక్షా, మన రవాణా, రహదారుల శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్లను బలపరుస్తూ రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. రహదారులు విషయం తీసుకుంటే డెల్టా ఏరియాలో అప్‌లాండు ఏరియాలలో ఉండే రోడ్లు పాడైపోతున్నవి. వాటిని రిపెయిర్ చేయించడానికి శ్రద్ధ తీసుకోవడంలేదు దానికి గవర్నమెంటు నిర్బంధం వుందని అక్కడ ఆఫీసర్లు చెబుతున్నారు. మెట్టప్రాంతాలలో అయితే నేలగట్టిగా ఉండి రోడ్లుపాడవవు. కాని డెల్టాఏరియా

లతో లూజ్ సాయిల్ ఉండి రోడ్లకు తరచు నష్టం జరుగుతూ ఉంటుంది. కాని అక్కడ 3, 4 సంవత్సరాలు అయినా రోడ్లు రిపెయిర్ కావడంలేదు. రిపెయిర్ చేయించ వలసిన బాధ్యత యీ ఆర్ అండ్ బి డిపార్టుమెంటుకు ఉందని మనవిచేస్తున్నాను. తరువాత క్వాలిటీ కంట్రోలుద్వారా క్వాలిటీని మెయిన్‌టెయిన్ చేయిస్తున్నారు. అందుకు సందేహంలేదు, ఇతరత్రా వత్తిడిలున్నా గవర్నమెంటు లెవెల్‌లో వర్కు ఇ.ఇ.ల ద్వారా టెండర్సు పిలిపించి బాగాచేస్తున్నారు కాని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు 25,000 వరకూ టెండర్సు పిలిచి వర్కుచేయించే అధికారం ఉంది. దానిని ఒకలక్ష గాని 50 వేల రూపాయలకుగాని పరిమితిగా పెట్టాలని కోరుతున్నాను. ఆర్.టి.సి. విషయం తీసుకుంటే ప్రజాయుత కార్యక్రమాలు చేయడానికి ఎక్కువ శ్రద్ధవహించి చాలా జాగ్రత్తగా ఎన్నోరకాల పరిశీలించి పనులు చేస్తున్నారు. అయినా చెప్పినది చెప్పడం యిక్కడ బాగుండదు. మాసభ్యులు అందరూ అన్ని విషయాలు చెప్పారు ఆర్.టి.సి. లో చాలా జాగ్రత్తలు స్టోరేజి విషయంలోనూ, టైర్ల వాడకం విషయం లోనూ అన్నిరకాల శ్రద్ధ తీసుకున్నారు. కాని ఈ ఆర్.టి.సి. బస్సు ఎక్కికూర్చుంటే చాలా కాలర్లు, చొక్కాలు దుమ్ము పడుతున్నాయి. కాబట్టి బస్సులయొక్క కిటికీల విషయం జాగ్రత్త తీసుకొని సరిగా ఉండేట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ వి. మోహన్‌రెడ్డి (సిరిసిల్ల) ; ఆర్ అండ్ బి మినిష్టరుగారు, ట్రాన్స్‌పోర్టు మినిష్టరుగారు ప్రవేశపెట్టిన డిమాండ్లను ఆమోదిస్తూ కొన్ని సూచనలు చేయ దలచుకున్నాను. ఈ ప్రభుత్వం చేసినా, పాత ప్రభుత్వం చేసినా ఎవరుచేసిన పనులైనా కాని ఏ పనులు తీసుకుంటారో అవి పూర్తిచేయడానికి ప్రయత్నం చేయాలి. ఇపుడు రోడ్లవిషయం తీసుకుంటే సంవత్సరం, సంవత్సరానికి వాటి ఎస్టిమేట్లు వేసుకోవాలి. అందువల్ల తొందరగా రోడ్లు వేస్తేనే రోడ్లపని పూర్తిచేసుకోగలుగుతాము. ఈ విషయంలో నేను పోయిన సంవత్సరంకూడా మాట్లాడటం జరిగింది. ముఖ్యమైన రహదారులు ఏవైతే ఉన్నవో గౌరవ సభ్యులు ఇన్‌ఫ్లుయన్సువల్ల కాంట్రాక్టర్ల పలుకుబడివల్ల ఆ ప్రాంతాలలో రోడ్లువేయడం జరుగుతోంది కాని నలుగురికీ పనికి వచ్చే రోడ్లువేయడం జరగడంలేదు. అందువల్ల ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రోడ్లు వేస్తున్నారనే నమ్మకం ప్రజలలో పోతున్నది. ఆర్ అండ్ బి రోడ్లు వేయాలంటే ఫారెస్టు డిపార్టుమెంటుతో కూడా మా ప్రాంతంలో సంబంధం ఉంది. మా ఊరినుంచి నిజామాబాదుకు చుట్టు తిరిగి వెళ్ళాలంటే 150 కి. మీ. దూరం వస్తు

ఇది ఎంతో అవసరం. దీనిని గుర్తించాలని రవాణాశాఖ మంత్రిగారిని కోరుతున్నాను విజయవాడనుంచి అనేక బస్సులు పోడూరు, నాగాయలంక, భీమదయాలపురం, ఘంటశాల, కాజా గ్రామాలలో తిరుగుతూ వుంటాయి. ఈ రూట్లనుండే ఎక్కువ ఆదాయం విజయవాడ డిపోకు వస్తుంది. కనుక ఈ రూట్లలో ఎక్స్‌ప్రెస్ బస్సులు వేయాలి. ఆర్డినరీ బస్సులలో ప్రయాణం నాలుగయిదు గంటలు పడుతుంది. ఆఫీసులకు వెళ్ళేవారికి ఎంతో ఇబ్బందిగా వుంటోంది. చల్లపల్లి గ్రామం అవనిగడ్డ, మొవ్వ తాలూకాలకు మధ్యలో ఉంది. 240 గ్రామాలకు పైగా ఉన్నాయి. జనాభా నాలుగు లక్షలకు పైగా ఉంటుంది. బస్‌డిపోలేదు. గత ప్రభుత్వానికి కూడా విజ్ఞాపనపత్రాలు పంపాము. వెంటనే చల్లపల్లి బస్‌డిపోను ఏర్పాటుచేసి, ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించడంలో కృషి చేయాలని కోరుతున్నాను. కూచిపూడి సెంటర్ ఉంది. అక్కడ బస్ షెల్టర్‌కు విజ్ఞాపనలు పంపాము. వీలయినంత త్వరగా ఈ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ అవకాశం ఇచ్చినందుకు స్పీకరు గారికి ధనరివాదాలు తెలుపుకుంటూ. సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. మల్లేష్ : అధ్యక్షా, మన రాష్ట్రంలో ఆరుకోట్లకు పైగా ఉండే ప్రజలకు సంబంధించిన ఈ రవాణా సౌకర్యాల గురించి, రోడ్డు సౌకర్యాల గురించి చర్చించుకుంటున్నాము. ఈ ప్రభుత్వం ఎన్నికలకంటే ముందు అనేకమైన వాగ్దానాలు చేసింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ డిమాండును చూస్తుంటే, ఆ వాగ్దానాలను ఎంతవరకూ అమలుచేయగలుగుతారనేది ప్రశ్నగా వుంది. ఆర్.టి.సి. ద్వారా మన రాష్ట్రంలో ప్రజలకు రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నాము. ఆర్.టి.సి లో కొన్ని అతిముఖ్యమైన సమస్యలున్నాయి. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, ఈ సంస్థ ఎదుర్కొనే సమస్యలకు సరిపోయే నిధులను రాష్ట్రప్రభుత్వం తప్పనిసరిగా సమకూర్చాల్సిన అవసరం వుంది. సరైన కేటాయింపు లేకుండా, సౌకర్యాలు సమకూర్చడం సాధ్యంకాదు. ఈనాడు రాష్ట్రంలో ఉన్న బస్సులు చాలావరకు బ్యాడ్ కండిషన్‌లో. రిపెయిర్‌లో, సీట్లుకూడా సరిగాలేని విధంగా ఉన్నాయి. అస్తవ్యస్తమైన ఈ బస్సులలోనే రాష్ట్రప్రజలు ప్రయాణాలు చేస్తున్నారు. సైముకురాని బస్సులకోసం ఎదురుచూస్తూ నిలబడుతున్నారు. బస్సు ఏవేళకు వస్తుందోకూడా తెలియని పరిస్థితి ఉంది. పరిస్థితి ఈరకంగా ఉంటే, ఆర్.టి సి. నష్టంతో నడుస్తున్నదనే వాదనఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పరిస్థితికొంత మెరుగుపడిందనేమాట ఉంది. బాగానే

ఉంది. కాని సంస్థ నష్టంతో నడుస్తున్న పరిస్థితిని గమనించవలసిన అవసరంఉంది. ప్రయివేటు రంగంలో బస్సు యజమానులు ఒక్కబస్సుతో ప్రారంభించి కేవలం కొద్దికాలంలోనే నాలుగయిదు బస్సులకు ఓనర్లు అవుతున్నారు. ప్రయివేటు రవాణా అదుపులేకుండా వుంది. ఎన్నో సంవత్సరాల నుండి, శాసన సభలలో అప్పుడున్న ప్రతిపక్షులవారు, అధికార పక్షంలో కొందరు ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞాపనలు యిచ్చారు. ప్రయివేటు యజమాన్యం పద్ధతికి తమ నిరసన వ్యక్తం చేశారు. ఆప్రభుత్వం ప్రయివేటు యజమానులకు రాయతీలను ఇవ్వడాన్ని దూరంచేయగలమని వాగ్దానం చేసింది. కాని ఫలితం మాత్రం లేదు. ఈ ప్రభుత్వ హయాంలో ప్రయివేటు బస్సులు మరింత పెరిగాయి. కోస్తా ఆంధ్రకు సంబంధించి, ఆర్.టి.సి. కంటే రెండింతలు ప్రయివేటు బస్సులున్నాయి. ఆ బస్సులలో ఎన్నో ఆకర్షణీయమైన పద్ధతులను ప్రవేశపెడుతున్నారు. అనుకనే వాటిలో జనం ఎక్కువగా ప్రయాణం చేస్తున్నారనే వాదనఉంది. ప్రయివేటు బస్సులను తగ్గించడానికి, ఆర్.టి.సి. బస్సులలో కూడా ఆమేరకు కావలసిన సౌకర్యాలు కలిగించే విషయంలో ప్రభుత్వం, అధికారులు ఆలోచించవలసిన అవసరం ఉంది. ఆసియాడ్ బస్సులలో ఒక 100 కేంద్రం మన రాష్ట్రానికి అప్పుగా యిచ్చింది. ఇతర రాష్ట్రాలలో వాటికి సరైన రెస్పాన్స్‌లేక మనమీద రుద్దారు. బస్సులు వచ్చాయనే సంతోషం ఉంది కానీ అవి ఎంతకాలం పనిచేయగలవనే గ్యారంటీమాత్రం లేదు.

ఆ బస్సులను మాడిఫై చేయాలనే ఆలోచన చేయాలి. మన రాష్ట్రప్రభుత్వం మీద పెద్దఎత్తున రాబోయే 1. 1/2 సంవత్సరాలలో ఖర్చు ఏర్పడుతుంది. ఇప్పుడు ఏర్పడదు. కాని ఆర్.టి.సి. అధికారులు కాని, రాష్ట్రప్రభుత్వంకాని, ఈ రాష్ట్ర రవాణా సౌకర్యాల సమస్యలుగానీ, కార్మికుల సమస్యలుకాని, పరిష్కారం చేయడానికి ఎలా ఆలోచన చేస్తారో నాకు అర్థంకావడంలేదు. తమిళనాడు పద్ధతిని మన మన రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని ఆలోచన చేస్తున్నారా ? జోనల్ సిస్టం ప్రవేశపెట్టడానికి ఆలోచన చేస్తున్నారని తెలిసింది. జోనల్ సిస్టంవల్ల, రవాణా సంస్థకు ఆటంకం సమగ్రతకు ఆటంకం, అడ్మినిస్ట్రేషను ఆటంకం. జోనల్ పద్ధతి తీసుకురావాలి అనే ఆలోచన మంచిదికాదు. దానికి స్వస్తి చెప్పవలసిన అవసరం ఉన్నది. అది ఏపరిస్థితిలోనూ రావలసిన అవసరంలేదు. ప్రభుత్వపరంగా ఈ జోనల్ పద్ధతిని వ్యతిరేకించాలి. రాష్ట్రప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఆరు కోట్ల ప్రజలకు రవాణా సౌకర్యాన్ని తీర్చేటటువంటి, 70 వేలమంది కార్మికులు,

ఉద్యోగులు ఈ రోడ్ రవాణా సంస్థలో పనిచేస్తున్నారు. వాళ్ళు అహోరాత్రులు శ్రమించడంవల్ల, కృషిచేయడంవల్ల, ఈ రవాణా సంస్థకు ఆదాయం వస్తున్నదీఅన్నా లేదా కోట్ల, లక్షలమంది ప్రజలు రోజూ రవాణా సాగిస్తున్నారుఅన్నా 70 వేలమంది ఉద్యోగులు అహోరాత్రులు కష్టించి పనిచేయడంవల్లనే. వారి బాధ్యతలను పూర్తి చేయడం వల్లనే ఈ రవాణా సౌకర్యాలు జరుగుతున్నాయి. దీనిలో పనిచేసే డ్రైవర్లు కాని, కండక్టర్లుగానీ, క్లర్కులుగాని, ఆఫీసు ఉద్యోగులుగాని, వీళ్ళకు సంబంధించిన సమస్యలు పరిష్కారం చేయకుండా, వారికి సంతృప్తికరమైన వాతావరణాన్ని కలుగజేయకుండా ఈ రోడ్డు రవాణా సమస్యలు పరిష్కారం చేయలేము. 20వ తారీఖున అసెంబ్లీదగ్గర ఆర్.టి.సి. ఉద్యోగులు పెద్దఎత్తున ప్రజాప్రదర్శనలు జరిపారు. ట్రాన్స్‌పోర్టు మినిస్టరుగారికి మెమోరాండం సమర్పించారు. అసలు ఈనాడు పెరిగే ధరలుచూస్తే సామాన్యప్రజలు జీవింపలేనిస్థితి, ధరల పెరుగుదలకు, జీతాల పెరుగుదలకు సంబంధించిన సమస్య రవాణా కార్మికులు ఎదుర్కొంటున్నారు. కార్మికులకు ప్రస్తుతం 541 రూపాయలు మాత్రమే ఉంది. ఈనాటి వాస్తవ పరిస్థితుల దృష్ట్యా రవాణా కార్మికుల కనీస వేతనం 900 రూపాయల నుంచి రు. 1000/- దాకా పెంచవలసిన అవసరం ఉన్నది. జీతాలు పెంచకుండా, మనోభావాల్లో మార్పులు రాకుండా సమస్యలు పరిష్కారం కావు. కార్మికులకు సంబంధించినటువంటి అనేక సమస్యలు ఉన్నాయి. 20వ తారీఖున యిచ్చిన మెమోరాండంలో ఉద్యోగులు తెలిపినటువంటి డిమాండ్సును పరిష్కారం చేయకుండా ఈ సమస్యలను పరిష్కరించలేరు. ప్రైవేటు రంగంలో పనిచేసే కార్మికులను గురించి ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఈ రోడ్డు రవాణా సంస్థలో లారీలు, బస్సులు, ట్రాక్టర్లు, జీపులు. కార్లు, అనేకమైనవి ఈ ప్రయివేటు యాజమాన్యం దగ్గర ఉన్నాయి. వాళ్ళదగ్గర లక్షల సంఖ్యలో పనిచేస్తున్నారు. ఆ పనిగంటలకు నియమ నిబంధనలు లేవు, 12 24 గంటలు పనిచేస్తారు. కొన్ని జాగాలలో మాత్రం 8 గంటలు పని జరుగుతున్నది. ఈ పనిగంటల తగ్గింపునకు సంబంధించిన సమస్యలను పరిష్కారం చేయవలసిన అవసరం ఉన్నది. వాళ్ళకు కనీస వేతనాల అమలుకు యంత్రాంగం సరయిన పద్ధతిలో చేయాలి. చట్టప్రకారం ఇచ్చే ఇతర రాయితీలు ఏవయితే ఉన్నాయో, వాటిని కలుగచేయాలి. లైఫ్ కాంపెన్సేషను, ఉద్యోగ భద్రతలేని పరిస్థితి ఉన్నది. ఉద్యోగంలోనుంచి ఏ క్షణంలో తీసివేస్తారో తెలియదు. యాక్సిడెంటులకు గురయిన సందర్భంలో మరణిస్తున్నట్లు మనం చూస్తున్నాం. లైఫ్‌కాంపెన్సేషనుకు సంబంధించిన

సంక్షేమం అయినటువంటి గ్రాట్యుయిటీ, ప్రావిడెండు ఫండు సౌకర్యాలు కలుగ చేయవలసిన అవసరం ఉన్నది.

అధ్యక్షా, మన రాష్ట్రంలో ఈ ప్రైవేటు బస్ ఆపరేటర్సును అనుమతించడంవల్ల మన ఆర్.టి.సి. కి రు. 15 కోట్లు నష్టం వస్తున్నది. ఈ ప్రయివేటు ఆపరేటర్సును మనం తొలగించినట్లయితే మనకు రు. 15 కోట్లు ఆదాయం పెరిగే అవకాశం వుంది. అదేరకంగా సిటీసర్వీసులు నడుపుతున్నందువల్ల రు. 10 కోట్లు ఆర్.టి.సి. కి నష్టం వస్తున్నది. ఈ సిటీ సర్వీసు బస్సులు మన అసెంబ్లీ ప్రక్కన ఉన్నటువంటి రవీంద్రభారతి ప్రక్కన సాయంత్రం 6 గంటలనుంచి చూస్తే. ఆర్.టి.సి. కంటే ప్రయివేటు బస్సులు అధికంగా కనపడతాయి. వాటిని ఆపుచేయడంవల్ల 25 కోట్ల రూపాయల వరకు రవాణాకు లాభాలు చేకూర్చినవాళ్ళం అవుతాము. విద్యార్థులకని, వికలాంగులకని, జర్నలిస్టులకని, శాసనసభ్యులకని కన్సెషన్సు ఇవ్వడంవల్ల 9 కోట్ల రూపాయలు వరకూ ఆర్.టి.సి.కి అదనపు భారం పడుతున్నది. ఇది సామాజిక అవసరాల దృష్టితో చేస్తున్నారు. దీనిని రాష్ట్రప్రభుత్వమూ, కేంద్రప్రభుత్వమూ ఆర్.టి.సి.కి చెల్లించయినాసరే దీనిని పునరావృతంచేసే కార్యక్రమంగా ఉండకుండా ఆర్.టి.సి. కి నష్టంరాకుండా ఉండేటటువంటి పద్ధతులను అన్వేషించవలసిన అవసరం ఉన్నది. ఈ రోడ్డు రవాణా సంస్థలలో పనిచేసే అధికారులు, ఆర్.టి.ఏ లు, వెహికల్ ఇన్స్పెక్టర్లు, కమీషనర్సు ఎవరయినాసరే ఒక సంవత్సరం ఉద్యోగంచేస్తే కోటీశ్వరులు అవుతున్నారు. మీకు ఓపికవుంటే, మంత్రిగారుకానీ ఇతరులయినాసరే మనసు పెట్టి వారి ఆస్తిపాస్తులకు సంబంధించిన విషయాలను విచారణ చేయదలచుకుంటే ఆర్.టి.ఏ.లు ఏవిధంగా ఆస్తులు పెంచుకుంటున్నారో, కమీషనర్లు ఏరకంగా అనేక రూపాలలో చేస్తున్నారో అర్థంచేసుకోవలసిన అవసరం ఉంది. ఈ లంచగొండితనం పూర్తిగా నిర్మూలనం చేయడానికి సరయిన పద్ధతి చేయాలి. పోతే పబ్లిక్ పరిశ్రమలలో సింగరేణి కాలరీస్‌లో ప్రయివేటు సెక్టార్, పబ్లిక్ సెక్టార్‌గాని కొన్ని వందల వేల లారీలు బస్సులు వున్నాయి. జీపులుఉన్నాయి. కారులు ఉన్నాయి. వందల లారీలు వున్నప్పటికీకూడా ఈ సింగరేణి కాలరీస్ మేనేజిమెంటువారు అక్కడి ఉన్నతస్థాయి అధికారులు, మేనేజింగు డైరెక్టరు దగ్గరనుంచి చీప్ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ల వరకూ ప్రయివేటు కంట్రాక్టర్లతో, ప్రయివేటు లారీ యజమానులతో కుమ్మక్కై, దానిలో కమీషను వున్నందువల్ల, సింగరేణి కాలరీస్‌కు

లారీలు వున్నప్పటికీ కూడా ప్రైవేటు లారీలకు టెండర్లు పిలిచి వారికి ఇవ్వడం వల్ల ప్రయివేటు యాజమాన్యం వారు నడుపుతున్నారు. సింగరేణి కాలరీస్ కు ప్రయివేట లారీల మొత్తం బందు చేయించి వారే మేనేజ్ చేయడానికి, ప్రభుత్వపరంగా ఆ శాలు ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ప్రయివేటు లారీల్లో పనిచేసే ఉద్యోగులకు సింగరేణి కాలరీస్ లో ఉద్యోగాలు ఇవ్వవలసిన అవసరం వున్నది.

మిస్టర్ స్పీకర్: ఇన్ ది చైర్

రోడ్లకు సంబంధించిన సమస్యలు వచ్చినప్పుడు రోడ్డుకు, బస్సుకు చాలా దగ్గ సంబంధం ఉన్నది కాబట్టి రోడ్లు అనేక ప్రాంతాలలో గోతులు పడి బస్సులు నడ టానికి కష్టంగా ఉంటున్నది. కనుక ప్రయివేటు బస్సులు నడపడానికి రిజెక్టు చేయడాని అవకాశం ఉంది. ముఖ్యంగా వరదవచ్చి తీవ్రమైన ఎఫెక్టెడ్ ఏరియాలు ఉన్నా యో ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ జిల్లాలో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నా యి. కనీసం బస్సులు నడవాలన్నా, వెహికల్స్ నడవాలన్నా రోడ్లు బాగా లేని పరిస్థి ఉంది. కనుక రోడ్లలో గోతులు మరమ్మతులు చేసే కార్యక్రమాన్ని ముమ్మరంగా చే కార్యక్రమాన్ని బ్రిడ్జిలు కట్టే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతున్నాను. నేషనల్ హైవే ఏదయితే ఉన్నదో మంచిర్యాల నుంచి చాందరీకు వెళ్ళే నేషనల్ హై రోడ్డులో రోజుకు వేలాది లారీలు, ఆర్.టి.సి. బస్సులు, మర్రి తులు రోజూ తిర గేటించే రోడ్. సింగిల్ రోడ్ ఉండడంవల్ల బైపాసింగ్ కావాలంటే చాలా ఇబ్బం కర పరిస్థితి ఉంది. మంచిర్యాల నుంచి బెల్లంపల్లి అస్వహాల్ మీదుగా చాంద కు వెళ్ళే నేషనల్ హైవేను డబుల్ చేసి రవాణా సౌకర్యాలు మెరుగు చేయవలసిన అవసర ఉన్నది.

ముఖ్యంగా అధ్యక్షా, బెల్లంపల్లి పట్టణంలో ఆర్.టి.సి. బస్సుస్టాండు లేద అక్కడ నిరాహారదీక్షలు బొగ్గుగని కార్మికులు చేస్తారు. ఇతర అనేకమైన ఉద మాలు జరిగాయి. ఇన్ని జరిగిన తరువాత ఏదో ఆమోదరెన్సు యిచ్చినారు. అక్క కార్యక్రమాలన్నీ ఆగిపోయినవి. కాని బస్సుస్టాండు మాత్రం ఇంతవరకు నిర్మాం ణం ప్రసక్తి జరగలేదు. బస్సుస్టాండు నిర్మించకపోతే, అక్కడ బొగ్గుగని కార్మికుల ఇతర ప్రజలంతా పెద్ద ఆందోళన పూరితంగా వుండే పరిస్థితి వున్నది. లక్సెట్ పే ట్లో అదే పరిస్థితి వున్నది. బెల్లంపల్లి, లక్సెట్ పేటలో బస్సుస్టాండు భవనాలు నిర్మి చాలి. వెనుకబడ్డ గిరిజన ప్రాంతాలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు రోడ్ల

బస్సులను వేసే అవసరం వున్నది. సిరిపూర్ తాలూకా కాని అటు చెన్నూరు తాలూకాకు కానీ బస్సు సౌకర్యాలు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితిని దూరం చేయడానికి ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వెంగళరావు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు 1977లో రామగుండం, మంచిర్యాల, నర్సాపూర్ రోడ్డువద్ద గోదావరి బ్రిడ్జి నిర్మించడానికి శంఖుస్థాపన చేశారు. ఏదోపని ప్రారంభమయింది. కానీ ఈ సంవత్సరం నుంచి పని జరిగిందని చెప్పడానికి వీలు లేకుండా వున్నది. పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం, మంచిర్యాల మధ్యన అటు సిరిపూర్, కాగజ్‌నగర్, బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణాపురం ప్రాంతాలను కలుపుతూ గోదావరి బ్రిడ్జి నిర్మిస్తే చాలా కిలోమీటర్ల దూరం తగ్గేపరిస్థితి, మరి వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు సాగే అవకాశాలు వుంటాయి. కాబట్టి ఈ బ్రిడ్జి నిర్మాణం యుద్ధప్రాతిపదికమీద ఈ ప్రభుత్వం తప్పనిసరిగా కట్టాలని మనవిచేస్తున్నాను. ఇది మా కాలంలో వేశాము. మీకాలంలో పూర్తి చేయకపోతే ఇది ఒక అవకాశంగా వినియోగించడానికి ఇతర పార్టీలవారు ఎదురు చూస్తున్నారు. కాబట్టి అటువంటి వాటికి అవకాశాలు యివ్వకుండా, వుద్యమాలు లేకుండానే సమస్యలు పరిష్కారం చేసే పద్ధతిలో ఈ ప్రభుత్వం వుండాలి. నేను చివరగా మనవిచేసేదేమిటంటే ముఖ్యంగా బెల్లంపల్లి పట్టణంలో గెస్ట్‌హౌస్ లేదు. మరి ఎప్పుడయినా మంత్రులు వచ్చినా, అధికారులు వచ్చినా పాపం వాళ్ళు వుండడానికి గెస్ట్‌హౌస్ లేక అవస్థలు పడే పరిస్థితి వున్నది. కాబట్టి బెల్లంపల్లి పట్టణంలో గెస్ట్‌హౌస్ నిర్మించాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా నిర్మల్, ఆశ్వవాల్ తాలూకాకు సంబంధించిన రోడ్ల సమస్యలకు ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఒక్క నయాపైసా కూడా కేటాయించలేదు. ఇది ఇది సరైన పద్ధతికాదు. ముఖ్యంగా ఆర్.టి.సి. బస్సుల విషయంలో తెలంగాణా ప్రాంతానికి, ఆంధ్ర ప్రాంతానికి చాలా వ్యత్యాసం వున్నది. మన హైద్రాబాదు బస్ డిపోలో చూసినట్లయితే కరీంనగరు సెక్టారుకుపోయే బస్సులన్నీ డొక్కుబస్సులు, ఎర్రబస్సులు. మా ప్రజలు ఆ ప్రాంతంలో వుండే ఎం.ఎల్.ఏ లను విమర్శిస్తూ వున్నారు. కరీంనగరువాళ్ళకాని, నా నియోజకవర్గం వాళ్లకానీ, ఇతర ప్రాంతాలకు సంబంధించిన వాళ్ళకాని, ఆంధ్రప్రాంతాల బస్సులన్నీ సూపర్‌గా వున్నాయి. మన బస్సులు ఎర్రడొక్కు బస్సులు అని విమర్శిస్తున్నారు. మా ప్రాంతాలకు సగము పాడైపోయిన బస్సులను పంపకుండా, మంచి బస్సులను పంపి ప్రజలలోవుండే ఇబ్బందులను దూరం చేయడానికి అధికారులుకానీ, ప్రభుత్వంకానీ, చర్యలు తీసు

కోవాలి. మేము చెప్పడంతోనే సరిపోదు. ప్రభుత్వ యంత్రాంగం సరైన, సక్రమమైన నిర్ణయాలు తీసుకోవాలి. ఇలాంటి పరిస్థితులలో మన మంత్రిగారు బెల్లంపల్లి బస్టాండుకు శంఖుస్థాపనచేసే కార్యక్రమాని: పూనుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి ; మనరాష్ట్రంలో స్టేట్ హైవేస్ 8,387కిలోమీటర్ల లెంగ్తు వుంది. డిస్ట్రిక్ట్సు మరియు మిగత రోడ్లు 25,547 కిలోమీటర్ల లెంగ్తు వున్నది మొత్తం 33,934 కిలోమీటర్ల లెంగ్తు వుంది. వీటిని దాదాపు 4,5 సంవత్సరాలకు ఇవతల 9,000 చిల్లర కిలోమీటర్ల వరకు పంచాయతీరాక్ బోర్డు రోడ్లుకానీ, ఇతర లోకల్‌బాడీస్ రోడ్లుకానీ ఆర్థిక పరిస్థితులనుబట్టి 9,000 చిల్లర కిలోమీటరుకు కూడా ఆర్ అండ్ బి డిపార్టుమెంటు స్టాండర్డు తీసుకురావడానికి చాలా కష్టతరమవుతున్నది. మరి మెరుగుపరచడానికి, ఆర్ అండ్ బి డిపార్టుమెంటు స్టాండర్డుకు తీసుకరావడానికి ప్రయత్నం చేయడం జరుగుతూవుంది. నేషనల్ హాయివేస్‌కు సంబంధించిన దానిలో ఫ్లడ్సు వచ్చినప్పుడు బాగా డామేజ్ జరిగింది. కేంద్రప్రభుత్వం కొన్ని పనులు శాంక్షన్ చేసింది. కానీ గ్రాంటు 84వ సంవత్సరంలో మాత్రమే ఇచ్చింది. దానిలో గతనెలవరకు లెక్కవేసుకుంటే 71.24 లక్షలు రూపాయలు ఖర్చుచేయడం జరిగింది. ఇంకాకూడా కేంద్రప్రభుత్వం నుంచి మనకు రావాలి. వస్తుందనే నమ్మకం వుందని మనవిచేస్తున్నాను. 84-85 సంవత్సరానికి కేంద్రప్రభుత్వాన్ని నేషనల్ హాయివేస్ కొరకుగా 16.13 కోట్ల రూపాయలు అడగడం జరిగింది. ఇక జలగం ప్రసాదరావుగారు మాట్లాడుతూ మరి ఇంజనీర్లలో అవినీతి అని మాట్లాడారు. ఒక్కవుదాహరణ చెప్పాలంటే వారే ఒక ఎక్జిక్యూటివ్ ఇంజనీరుమీద ఆరోపణచేస్తే వెంటనే ఎంక్వయిరీ చేయడం జరిగింది. ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అవినీతిని ఏ పరిస్థితిలోకూడా సహించేదిలేదు. ఎక్కడ ఎవరు వ్రేలుపెట్టి చూపించినా ప్రైమాఫసీ కేసువుంటే తప్పకుండా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. ఎక్కడకూడ అవినీతి వుండకుండా చేయడానికి ప్రయత్నించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను త్వరగా పనులు కావడంలేదనేది ఒక ఆందోళన చేస్తున్నారు ఇది 15 శాతం పైన టెండర్‌వస్తే అది టెండర్ కమిటీకి పోవలసిన పరిస్థితి ఏర్పడివుంది. చీఫ్ ఇంజనీరు కాకుండా టెండర్ కమిటీలు పెడుతున్నాము. ఇకపోతే షెడ్యూల్ ఆఫ్‌రేట్సు కూడా తక్కువగా వున్నాయి. అన్న తరువాత ఈ సంవత్సరం రివైజు చేయడం జరిగింది. ఏపరిస్థితిలోకూడా కార్యక్రమాలు త్వరగా పూర్తిచేయాలనే కోరిక,ఆకాంక్ష వుంది. మరి ఈ వర్క్సు త్వరగా జరగాలనే వుద్దేశ్యంతో అప్పుడప్పుడూ రివ్యూ

I

చేయడం జరుగుతూవుంది. నా స్థాయిలోకానీ, సెక్రటరీ స్థాయిలోకానీ, చీఫ్ ఇంజనీర్స్ అందరినీ పెట్టుకుని రివ్యూచేయడం జరుగుతూ వుంది. ఎకనమిక్సు మరియు ఇంటర్‌స్టేట్స్ రోడ్డుకానీ, సెంట్రల్‌రోడ్డు ఫండ్సుకాని, షుగర్‌కేన్ సెస్సుకాని, మినరల్ సెస్సుకానీ, ఫిషరీస్ గ్రాంట్సుకానీ, ఇవన్నీ హెడ్సుక్రింద త్వరగా జరగాలనే వుద్దేశ్యంతోనే అప్పుడప్పుడు మూడునెలలకో, ఆరునెలలకో చీఫ్ఇంజనీర్ల సమావేశం ఏర్పాటుచేసి రివ్యూచేయడం జరుగుతుంది. త్వరగా జరపాలని ఆదేశాలు ఇవ్వడం జరుగుతూంది. బిల్డింగ్సు వర్క్సుకూడ త్వరగా చేయాలనే ఆకాంక్షకూడా వుంది. ఇప్పుడు ప్రస్తుతం సిమెంటు కొరతకూడ అంతగాలేదు. బిల్డింగ్సువర్క్సు త్వరగా జరపాలని చెప్పడంకూడా జరిగింది. గెస్టుహౌసెస్ కన్‌స్ట్రక్షన్సుకాని, క్రొత్తగా నిర్మాణం అనేవి అది అడిషనల్ సూట్సుకాని, క్రొత్తభవనాలుకాని నాన్‌ప్లాన్ క్రిందకు వస్తాయి కాబట్టి కష్టతరంగా వుంది. నాన్‌ప్లాన్‌క్రింద బిల్డింగ్సుమీద ఖర్చు పెట్టాలంటే దీనిమీద ప్రతిఫలంలేని భవనాలమీద ఖర్చుపెట్టడం కష్టంగావుంది కాబట్టి సభ్యులు కోరినట్లు అక్కడక్కడా ఈ గెస్టుహౌస్ నిర్మాణం కానీయండి. ఏమైనా కొంచెము కష్టమని మనవిచేస్తున్నాను. ఇక నేషనల్ హాయివేస్‌కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చేయాలని చెప్పడం జరిగింది. నేషనల్ హాయివేస్ ఎంతలెంగ్తు ఆఫ్ రోడ్లు వున్నాయో అవికూడా మంచి పరిస్థితిలో వుండాలని చెప్పడం జరిగింది. చీఫ్ ఇంజనీరు గారికి కూడా ప్రత్యేకంగా అప్పుడప్పుడు తరచుగా చెప్పడం, వాటన్నిటినికూడా ఎక్కడెక్కడ టెండర్సు పిలవాలో అక్కడ కాల్‌ఫర్‌చేసి చాలావరకు వర్క్ కాంట్రాక్టు చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఇక ఇతర శాఖలకు సంబంధించి భవనాల విషయం చెప్పారు. విద్యాశాఖగానీ, ఆరోగ్యశాఖగానీ, వాళ్ళ భవనాల విషయం వాళ్ళ గ్రాంట్లుయిస్తే ఆర్ అండ్ బి డిపార్టుమెంటుకు ఎగ్జిక్యూటివ్ చేస్తుంది. క్రొత్తభవనాలకు సంబంధించి మెయింటినెన్సు కాకుండా. అందువలన ఏ శాఖవాళ్ళు గ్రాంట్లు యిచ్చిన ఆ శాఖకు సంబంధించిన కార్యక్రమం చేపట్టి త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను.

పంచాయతీరోడ్డుకానీ, ఇతర లోకల్ రోడ్డుకాని 6వ ప్రణాళికలో తీసుకొంటే కష్టమని బ్యాన్‌పెట్టాము. 7వ ప్రణాళికలో పునః పరిశీలన జరుగుతుంది. ఇప్పుడున్న తీసుకొన్న రోడ్డు మెయింటెనెన్సుకాని, ఇంప్రూవ్‌మెంట్సుకాని కష్టముగా వుండుటవల్ల ఆవిధంగా బ్యాన్‌పెట్టడం జరిగింది. అనంతపురం జిల్లాలో రెండవ డివిజన్ కావాలని కోరారు. ఒకసారి రెఫర్ చేయడం జరిగింది. పునఃపరిశీలన

చేయడం జరుగుతుంది. జిల్లాకేంద్రాలలో ఆఫీస్‌కాంప్లెక్సులు నిర్మిస్తే బాగుంటుందనే సూచన చేశారు. కరీంనగర్‌లో తీసుకొంటున్నాం. కర్నూలులో తీసుకొన్నాము. విజయనగరంలో చేపట్టడం జరిగింది. ఒంగోలులో ఇదివరకే కట్టడం జరిగింది. మిగతాచోట్లకూడా ఫండ్సు లభ్యతనుబట్టి కాంప్లెక్సులు కట్టే ప్రయత్నం చేయడానికి అవకాశంవుంది. అనంతపురం జిల్లాలో రెండవ డివిజన్ పెట్టడానికి ప్రయత్నంచేస్తాం అది పెనుగొండలోనా, ధర్మవరంలోనా అనేది కేంద్రముగా ఏదివుంటుంది, అవసరాలు ఏమిటనేదాన్నిబట్టి పరిశీలించవలసి వుంటుంది. ఆగష్టు ప్లడ్సు సంవత్సరములో జిల్లా రోడ్సుగాని, మిగతా రోడ్సుకిగాని 292 లక్షలు యివ్వడం జరిగింది. దానిలో 24 మార్చినాటికి 188.11 లక్షలు ఖర్చుపెట్టడం జరిగింది. అక్టోబరు ఫ్లడ్స్‌లో 898.11 లక్షలు యివ్వడం జరిగింది. ఇప్పటికి 437.58 లక్షలు ఖర్చుపెట్టడం జరిగింది. గౌరవ సభ్యులు స్థానిక విషయాలు చెప్పారు. వారివారి నియోజకవర్గాలకు సంబంధించిన రోడ్సు, భవనాలు, వంతెనలు, కాజ్‌వేస్ విషయం చెప్పారు. వాటిని నోట్‌చేసుకున్నాను. నిర్మాణములోవున్న పనులు, మంజూరీ అయిన పనులు తొందరగా పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తాము. మంజూరు కావలసిన వాటికి ప్రొవిజన్ వుండేది. అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ తీసుకొనడానికి ప్రయత్నంచేస్తాము. సాధ్యమైనంతవరకు అమలుచేయడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తూ గౌరవసభ్యులు తమ కట్‌మోషన్స్‌ని ఉపసంహరించుకొని ఈ పద్దును ఏకగ్రీవముగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ : అధ్యక్షా, ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు గురించి రోడ్‌రవాణాసంస్థ గురించి గౌరవసభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలకు నాకృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు అధికారులలోని అవినీతి గురించి చెప్పారు. కమీషనర్‌గారి గురించి మాట్లాడడం సబబుకాదు. వారు నీతిమంతులుగా పేరువున్నవారు క్రిందిస్థాయిలో కర్బ్‌చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటులో 16, 17 మంది అధికారులు సస్పెన్షన్‌లో వున్నారు. రెయిడ్ చేసి పట్టుకొనడం జరిగింది. పనులు కావలసినవారు, అధికారులు కుమ్మక్కయి చేస్తున్నవాటిని అరికట్టలేకపోతున్నాము. అధికారులు అక్కడున్న ఏజెంట్సు కుమ్మక్కయి చేస్తున్నారు. పనులు కావలసినవారు సహకరిస్తేతప్ప అదుపుఅయ్యే పరిస్థితి కన్పించడంలేదు. ఏదయినా యిబ్బందులు ఎదురయితే అధికారులకు చెప్పండని

ఎక్కడకుపోయినా చెబుతున్నాము. క్రిందిస్థాయిలో డిపార్టుమెంటును పటిష్టము చేయాలని ప్రసాదరావుగారు అన్నారు. దానికి ప్రయత్నం జరుగుతోంది. చెక్ పోస్టులని పటిష్టము చేస్తున్నాము. టోకెన్సు గురించి చెప్పారు. వచ్చేసారి నుంచి ప్రవేశపెడుతున్నాము. ఇదివరకు సభలో హామీ యివ్వడం జరిగింది ట్రాక్టర్స్‌పైన టాక్సేషన్ గురించి చెప్పారు. పరిశీలిస్తాము. బస్‌లు చాలినంతగా లేవనే అభిప్రాయము బాగా కన్పిస్తున్నది. ఇప్పుడిప్పుడే లోటునుంచి బయటపడుతున్నది. పోయిన సంవత్సరం 1200 బస్‌లను పెట్టాలని నిర్ణయం తీసుకొంటే దాదాపు 10బాడీబిల్డర్స్‌కి యిచ్చినా సప్లయి చేయలేకపోయారు. ఆల్విన్ 300 బస్‌లు సప్లయి చేయవలసివుండగా ఇంతవరకు 160 చేశారు. ఆశించినమేరకు బస్‌లు రాకపోవుటవల్ల 1200 బస్‌లను పెట్టలేకపోయాము. 900 వరకు పెట్టాము. 25 బస్సులు కొత్తవి పెట్టారు అన్నారు. కొత్తవి 400 ఎక్కువ చేశాము. 500 బస్సులు రిప్లేస్ చేశాము. ఈసారి 1500 బస్సులకు ప్రోగ్రామ్ వేసుకొన్నాము. ప్రయాణ సదుపాయాలు ఎక్కువ చేయాలనే ప్రయత్నం సాగుతోంది. పొదుపు పాటిస్తున్నందుకు ఆర్.టి.సి. ఆర్థిక పరిస్థితి బాగుపడింది. ఈ సంవత్సరం లోటులేకుండా వుంటుంది. ముందుముందు సమర్థవంతముగా పనిచేస్తుందని నమ్ముతున్నాను. బస్సు స్టేషన్స్, బస్సు డిపోల గురించి అడిగారు అనంతపురంలో బస్సుస్టేషన్ రాలేదన్నారు. చీరాల సభ్యులుకూడ ప్రస్తావించారు. మంథని బస్సుస్టేషన్ గురించి అక్కడి గౌరవసభ్యులు చెప్పారు. అంతకుముందు సంవత్సరం 2 కోట్లు అయితే పోయిన సంవత్సరం 4 కోట్లు, ఈ సంవత్సరం 6 కోట్లు బస్సుడిపోల గురించి పెట్టుకొన్నాం. ఈపని చురుకుగా జరుగుతుంది. సిబ్బందిని పెంచి అనుకొన్నమేరకు నిర్మాణం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. బస్సు షెల్టర్స్ గురించి, బస్సుస్టేషన్సు గురించి సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకొన్నాను. సాధ్యమైనచోట పెడతాము. ప్రైవేటుబస్సు ఆపరేటర్లను అదుపులో పెట్టలేకపోతున్నారనే ఆరోపణ వుంది. ప్రయత్నము లోపములేదు. దాదాపు 1200 కేసులు కోర్టులో పెండింగ్‌గా వున్నాయి. ఒక్కొక్క బస్సుమీద 30, 40 కేసులు వున్నాయి. స్టేజి కాంట్రాక్టు విషయంలో సవరణలు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. ప్రొసీజరల్ డిలేవల్ల ఆలస్యము జరుగుతోంది. తప్పక వారిని అదుపు చేస్తాము నేషనలైజేషన్ సత్వరముగా అమలుచేయాలని కొందరు, డీనేషనలైజేషన్ చేయాలని కొందరు అన్నారు. షెడ్యూల్డు రూట్సు ప్రయివేటు ఆపరేటర్సుకి యివ్వాలని కొందరన్నారు. నేషనలైజేషన్ ప్రభుత్వ పాలసీ. వున్నచోటనే తగినన్ని బస్సులు

పెట్టే పరిస్థితి లేనప్పుడు లేనిచోట నేషనలైజు చేయాలనివున్నా చేయలేని పరిస్థితి వుంది. ముందుకు వెళ్ళలేకపోతున్నాం. ఇంతవరకు అప్రూవ్ చేసిన రూట్సుకి సంబంధించే స్టే వుంది. అందువల్ల ఆగింది కడప, విజయవాడ రూట్సువిషయం పెండింగులో వుంది, అవి అయినతరువాత మిగతాచోట్ల జాతీయకరణ చేస్తాము. షార్టు రూట్సు, విలేజులింగ్ రూట్సు తీసుకోవాలన్నారు. ఇప్పుడు 417 బస్సులు నడుస్తున్నాయి. 20 పర్సంటు లాంగురూట్సు నడుస్తుంటే 80 పర్సంటు గ్రామాలలో నడుస్తున్నాయి. కొన్నిచోట్ల బస్సులను నడపలేకపోతున్నాము. దానికి కారణం ఆర్థిక వనరులు లేకపోవటమే. ఇప్పుడిప్పుడే బాగుపడుతున్నాయి. వచ్చే సంవత్సరానికి ఆ లోటు తగ్గి బస్సులని నడపగలమని ఆశిస్తున్నాను. ఆర్.టి.సి. ప్రయాణసౌకర్యాలు మెరుగుపరచాలనే ధ్యేయంతోనే నడుస్తున్నదని మనవిచేస్తున్నాను. స్టాప్సుదగ్గర ఆపటం లేదని, డ్రైవర్ల్సు, కండక్టర్సు ప్రవర్తన గురించి చెప్పారు. ఈ సంవత్సరం నుండి సరయిన చర్యలు తీసుకుంటున్నాము. వచ్చేసారికి సత్ఫలితాలు వస్తాయని మనవిచేస్తూ కట్ మోషన్సు విత్ డ్రా చేసుకొని ఈ డిమాండును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. మల్లేష్ : జోనల్ పద్దతిపై ప్రభుత్వ వైఖరి ఏమిటి? సింగరేణి కాలరీస్‌లో ప్రయివేటు లారీలు ఎక్కువగా నడుస్తున్నాయి. దానిగురించి ఏమిచర్య తీసుకుంటారు? ఇక శ్రీనివాసులురెడ్డిగారికి సంబంధించి రామగుండం బ్రిడ్జి విషయం చెప్పాలి.

శ్రీ ఎన్. సత్యనారాయణ : జోనలైజేషన్‌కు సంబంధించి ఎక్స్‌పర్ట్సు కమిటి వేశారు. వారు ఇండిపెండెంట్ యూనిట్సుగా 6, 7 భాగాలు చేయాలన్నారు. వాటిపై చర్చలు జరుగుతున్నాయి. ఫైనల్ నిర్ణయం ఏమీతీసుకోలేదు. సింగరేణి కాలరీస్‌లో లారీల విషయం నాకు తెలియదు.

శ్రీ ఎమ్. కిషన్‌రావు : వరంగల్ జిల్లాలోని ఘనాపూర్‌వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగకపోవడంవల్ల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. హనుమకొండ నుండి హైదరాబాదుకు నడిచే ఎక్స్‌ప్రెస్ బస్సులు ఘనాపూర్‌లో ఆపించాలని కోరుతున్నాను

శ్రీ ఎన్ సత్యనారాయణ : వన్‌మ్యాన్ సర్వీసులు వున్నాయి. కండక్టర్లు వుండే బస్సులు ఆపించటానికి ప్రయత్నిస్తాము.

శ్రీ ఎస్ శ్రీనివాసులురెడ్డి : గోదావరిఖని, రామగుండం దగ్గరవున్న రోడ్డు మైన్టెనెన్స్ సింగరేణి కాలరీస్, ఎలక్ట్రిసిటీబోర్డు వారు చేస్తున్నారు కాని ఆర్ అండ్ బి కాదు.

శ్రీ జి మల్లేష్ : మంచిర్యాల. గోదావరిఖని మధ్య బ్రిడ్జికి వెంగళరావు గారి టైమ్‌లో శంఖుస్థాపన జరిగింది. మధ్యలో పని ఆగిపోయింది. దానిగురించి నేను అడిగాను.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి : ఎడ్మినిస్ట్రేటివ్ ఎప్రూవల్ అయి పని కొంత సాగివుంటే పూర్తి చేస్తాము.

Ms. Speaker : The question is :

**To reduce the allotment of Rs. 13,91,90,000/-**
**for Transport by Rs. 100/-**

హైదరాబాద్ నగరంలో, రాంనగర్, జెమినీకాలనీ, ఫ్రండ్సు కాలనీలనుండి కంట్రోలు రూం వరకు సిటీబస్సులను షెటల్‌సర్వీస్‌గా నడిపి శాసనసభా సెక్రటేరియట్ రద్దీని తగ్గించుటలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 13,91,90,000/-
for Transport by Rs. 100/-

నల్లగొండ సూర్యాపేట బస్సు డిపోనుంచి నడిపేబస్సు గంటలకొలదీ లేటు. ఒకే బస్సు ఉన్నకారణంగా బస్సుట్రిప్పులు రద్దుపరచుచున్నదానికి డిపో మేనేజిమెంటు ఏవిధమైన శ్రద్ధ కనపరచకుండా కనీసం ప్రయాణీకులు విచారించడానికి స్టేషనులో కంట్రోలర్లనుగూడా ఉంచనిదానికి నిరసనగా

To reduce the allotment of Rs. 13,91,90,000/-
for Transport by Rs. 100/-

ఆర్. టి. సి. బస్సులు నడుస్తున్న రూట్లలో ప్రయివేటు బస్సులు అరికట్టలేకపోతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 13,91,90,000/-
for Transport by Rs. 100/-

Annual financial Statement
(Budget) for 1984-85
Demands for grant
Public works
Minor port Development
Road Development
Transport Department

కృష్ణాజిల్లా మండవల్లి తాలూకా కేంద్రం మండవల్లిలో బస్సుస్టేషనుకు స్థలంయిచ్చి సుమారు 2 సంవత్సరములు అయినా, యెస్టిమేటు వేసినా పని ప్రారంభించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 13,91,90.000/-
for Transport by Rs. 100/-

For non-plying of route buses upto Konapalli village of Bestavari pet taluk via Pitakayagulla and non-action of R. T. O., Prakasam Dist. though there are complaints on the operator by public as well as Legislator.

To reduce the allotment of Rs. 13,91,90,000/-
for Transport by Rs. 100/-

For illegal plying of passenger vehicles other than the approval routes in Markapur Division of Prakasam District.

To reduce the allotment of Rs. 13,91,90,000/-
for Transport by Rs. 100/-

For not speedingup the Nationalisation of Bus Routes in Prakasam District.

To reduce the allotment of Rs. 13,91,90.000/-
for Transport by Rs. 100/-

For not constructing a Bus depot at Markapur even though foundation was laid by five ministers as long as 5 years back.

To reduce the allotment of Rs. 13,91,90,000/-
for Transport by Rs. 100/-

కడప జిల్లాలో బస్సు రూట్లను జాతీయం చేయడంలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 13,91,90,000/-
for Transport by Rs. 100/-

విజయవాడ సిటీబస్సులను జాతీయం చేయుటలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 13,91,90,000/-
for Transport by Rs. 100/-

వివిధ జిల్లా కేంద్రాలనుంచి హైదరాబాద్ నగరానికి వస్తున్న ప్రవేటు బస్సులను, అరికట్టలేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 13,91,90,000/-
for Transport by Rs. 100/-

కృష్ణాజిల్లా కైకలూరులో బస్సుస్టేషను ప్లాట్‌ఫారాల నిర్మాణం ఇంతవరకు చేపట్టుటలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 13,91,90,000/-
for Transport by Rs 100/-

కృష్ణాజిల్లా అవనిగడ్డలో బస్సుస్టేషన్ నిర్మాణం మొదలుపెట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 13,91,90,000/-
for Transport by Rs 100/-

అవనిగడ్డలో బస్సుస్టేషను, డిపోను నిర్మాణం పూర్తి చేయనందులకు

To reduce the allotment of Rs. 13,91,90,000/-
for Transport by Rs 100/-

రంగారెడ్డిజిల్లా హయత్‌నగర్ తాలూకాలోని అన్ని గ్రామాలకు సక్రమంగా బస్సు సౌకర్యం కలిగించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 13,91,90,000/-
for Transport by Rs 100/-

టాక్సు కట్టిన తర్వాతకూడా మోటార్సుకి టోకన్సు ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 13,91,90,000/-
for Transport by Rs 100/-

చార్మినార్ బస్సుడిపోను యిరుకురోడ్లనుండి తీసి విశాలంగా ఉండేదగ్గర ప్రదేశానికి మార్చడానికి ఆలోచించక పోవడానికి నిరసనగా

To reduce the allotment of Rs. 13,91,90,000/-
for Transport by Rs- 100/-

సరైన బస్సులు సిటీలో నడుపుటకు యింకా ప్రభుత్వము ఆలోచించకపోవడము వలన అనేక ఇబ్బందులకు గురైపోతూ, యాక్సిడెంట్సుకూ దారితీస్తుండడము కొనసాగడానికి నిరసనగా

To reduce the allotment of Rs. 29,78,59,000/-
for Public Works by Rs. 100/-

పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటులో మూకుమ్మడి బదిలీలు, అక్రమప్రమోషన్లు భారీ ఎత్తున జరిగినందుకు నిరసనగా

To reduce the allotment of Rs 29,78,59,000/-
for Public works by Rs. 100/-

కొల్లాపురం నియోజకవర్గంలో రాష్ట్రభవనముల శాఖవారికి కొల్లాపుర జూనియర్ కాలేజి భవనమునకు అదనముగా రెండు రూములు కట్టుటకు పరిపాలనామోదమునిచ్చి విద్యాశాఖా కమీషనర్ పైకము విడుదలచేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నందుకునిరసనగా

To reduce the allotment of Rs. 29,78,59.000/-
for Public works by Rs. 100/-

పులిగడ్డ-పెనుమూడి మధ్య కృష్ణానదిపై వంతెన నిర్మాణం చేపట్టనందులకు

To reduce the allotment of Rs. 2,35,76,000/-
for Minor Port Development by Rs. 100/-

కాకినాడ మచిలీపట్నం రేవులను అభివృద్ధిచేసి స్థాయిని పెంచుటలో విఫలమైనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 2,35,76,000/-
for Minor Port Development by Rs. 100/-

బందరు రేవు పట్టణ అభివృద్ధికి నిధులను సరిపోయినంత కేటాయించనందులకు

To reduce the allotment of Rs. 2,35,76,600/-
for Minor Port Development by Rs. 100/-

చిన్నచిరతహా ఓడరేవుల అభివృద్ధికి తక్కువ డబ్బు కేటాయించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 104,61,48,000/-
for Road Development by Rs. 100/-

తడనుండి ఇచ్చాపురం వరకు సముద్రతీర గ్రామాలను కలుపుకుంటూ జాతీయ రహదారిని ఏర్పాటుకు యత్నించనందుకు

To reduce the allotment of Rs. 104,61,48,000/-
for Road Development by Rs. 100/;

కృష్ణాలో బందరునుండి కమ్మవారిచెర్వు వరకు రోడ్డు త్వరితగతిని పూర్తిచేయించి సముద్ర తీరప్రాంతవాసులకు రహదారి కల్పించుటలో విఫలమైనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 104,61,48,000/-
for Road Developmen by Rs. 100/-

వరంగల్ జిల్లా రంగశాయిపేట నుండి చెంతనెక్కొండ రోడ్డు భవనముల శాఖ డిపార్టుమెంటు రోడ్ అభివృద్ధికి రూ. 33 లక్షలు ప్లానులో శాంక్షన్ చేసి నెం.2587/టి.ఎ.2/83 విడుదలచేయకుండా పెండింగులో పెట్టినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 104,61,48,000/-
for Road Development by Rs. 100/-

సుల్తానాబాద్ గంగారాం పి డబ్ల్యు. డి. రోడ్డు నిర్మాణమునకు డబ్బు కేటాయించినా పని నత్తనడక నడుస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of R.' 104,61,48,000/-
for Road Development by Rs. 100/-

కృష్ణాజిల్లాలో వల్లపన్నాడ-పెదలంకరోడ్డు పూర్తిచేయనందుకు నిరసనగా

Demands for grants
Public works
Minor Port Development
Road Development
Transport Department

To reduce the allotment of Rs. 104,61,48,000/-
for Road Development by Rs. 100/-

బంటుమిల్లి నుండి లక్ష్మీపురం రోడ్డులో కల్వర్టు త్వరితగతిని పూర్తి చేయించి సముద్ర తీరప్రాంత గ్రామాలకు రహదారి సౌకర్యం కలిగించుటలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 104,61,48,000/-
for Road Development by Rs. 100/-

తడనుండి ఇచ్చాపురం వరకు కోస్తా రోడ్డును వేయించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 104,61,48,000/-
for Road Development by Rs. 100/-

విజయవాడ పులిగడ్డ కృష్ణా కట్టమెంట రోడ్డును కేటాయించలేకపోవుట

To reduce the allotment of Rs. 104,61,48,00,000
for Road Development by. Rs. 100/-

For not taking up any new roads in the Bestavaripeta Tarlupadu, odili and Venigandla blocks of Prakasam District by Road and Buildings Department.

To reduce the allotment of Rs 104,61,48,000/-
for Road Development by Rs. 100/-

for not providing a road via Lingapuram Mohinddipuram linking Giddalur - Cumbum Road and Cumbum to Ardhaveedu Road to shorten the distance by about 15 K M.

To reduce the allotment of Rs. 104,61,48,000/-
for road development by Rs. 100/-

సనత్‌నగర్ రైల్వే క్రాసింగ్‌వద్ద ఓవర్ బ్రిడ్జి కట్టనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 104,61,48,000/-
for road development by Rs. 100/-

నేషనల్ హైవే 9 పదవ కిలోమీటరు ఎల్. బి. నగర్‌వద్ద రోడ్డుపై ఆక్రమించుకుంటున్న గుడిసెలను ఆపనందుకు వేసినవాటిని తీయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 104,61,48,000/-
for road development by Rs. 100/-

సీతాఫల్ మండివద్ద రైలుకట్టపై రోడ్డువంతెన నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 104,61,48,000/-
for Road development by Rs. 100/-

నేషనల్ హైవే 9 పై దిల్‌సుఖ్‌నగర్-కొత్తపేట మధ్య బ్రిడ్జిని వెడల్పు చేయనందులకు నిరసనగా

To reduce tho allotment Rs. 104, 1,4?,000/.
for Road Development by Rs 100/-

హాయిదరాబాద్ నగరంలోని సైదాబాద్, సంతోష్‌నగర్ మధ్య రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 104,61,48,000/-
for Road development by Rs 100/-

హాయిదరాబాద్ నగరంలోని ముఖ్యదారులపై ఉన్న రైల్వే లైన్‌వల్ల గంటలతరబడి ట్రాఫిక్ రోడ్డుపై గేట్లుపడడము వలన యిబ్బందికి ప్రజలు గురికావడము సంవత్సరాల తరబడి జరుగుతున్నా, ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి ఆలోచించక పోవడానికి నిరసనగా

**Mr. Speaker:** The cut motions were negatives

**Mr. Speaker:** The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 29,78,59,000 under Demand No. XVI — — Public Works."

"That the Government be granted a sum not exceeding Rs. 2,35,76,000 under Demand No XLVII — — Minor Port Development."

"That the Government be granted a sum not exceeding Rs. 1,04,61,48,000 under Demand No. XLVIII - - Road development."

"That the Government be granted a sum not exceeding Rs. 13,91,90,000 under Demand No. XI - - Transport Department."

The Motions were adopted and the Demands were granted

**Mr. Speaker:** The House now stands adjourned till 8.30 a. m. tomorrow.

1-5 P M

(The House, then adjourned till 8.30 a m. on 29th March, 1984.)